




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 17 ఆదివారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 333

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## తెలంగాణకు భారీ వర్ష సూచన..

### అధికారులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలి
- జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం అధికంగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహా అన్ని సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.

## 1 కోటి ఉద్యోగాలు, కంపెనీలకు ఉచితంగా భూమి



- బీహార్ ఎన్నికల వేళ సీఎం నితీష్ కుమార్ కీలక హామీ
- ఐదేళ్లలో ఒక కోటి ఉద్యోగాలు కల్పించనున్న ప్రభుత్వం
- సాత్ నిశ్చయ్-2 ద్వారా ఇప్పటికే 50 లక్షల ఉద్యోగావకాశాలు
- కొత్త పరిశ్రమలకు రెట్టింపు సబ్సిడీలు, జీఎస్టీ రీఇంబర్స్‌మెంట్
- ప్రతి జిల్లాలో పరిశ్రమల కోసం భూమి కేటాయింపు
- ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ఉచిత భూమి
- పరిశ్రమల భూమి వివాదాలకు శాశ్వత పరిష్కారం
- ఆరు నెలల్లో పరిశ్రమలు స్థాపిస్తేనే ప్రోత్సాహకాలు వర్తింపు

2

బీహార్ -నవభూమిబ్యూరో

ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీహార్ రాజకీయాలు హాట్ హాట్?గా కొనసాగుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేం దుకు ప్రధాన పార్టీల నేతలు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సీఎం నితీష్ కుమార్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర యువత కోసం ఒక కోటి ఉద్యోగ అవకాశాలతోపాటు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్స హించే పథకాలను ప్రకటించారు. 2020లో మొదలైన సాత్ నిశ్చయ్-2 కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని సీఎం నితీష్ ప్రస్తావించారు.

## రాజగోపాల్ రెడ్డిపై వేటు?



- రాజగోపాల్ రెడ్డిపై టీపీసీసీ క్రమశిక్షణ చర్యలకు సిద్ధం?
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను పరిశీలించామన్న టీపీసీసీ నేత
- చర్యలపై అధిష్టానానికి సిఫార్సు చేశామన్న టీపీసీసీ
- క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి వెల్లడి
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు పరిశీలిస్తున్న అధిష్టానం

2

**హైదరాబాద్-నవభూమి:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తెలంగాణ పీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. రాజగోపాల్ వ్యాఖ్యలను పరిశీలించామని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తెలిపారు. ఆయన గురించి క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎందుకు అలా మాట్లాడారు..? ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో తెలుసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

తనకు మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తితో.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై గతంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలకు పాల్పడిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ తన భాష మార్చుకోవాలంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని సూచించారు. మరో మూడున్న రేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి అని, ఆ తర్వాత ఎవరన్నది అప్పుడు చూడొచ్చునన్నారు. అందరం కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే

## నేరాన్ని అంగీకరించిన డాక్టర్ నమ్రత



- దేశవ్యాప్తంగా కలకలం రేపిన సృష్టి ఫెర్టిలిటీ కేసు
- డాక్టర్ నమ్రత కన్ఫెషన్ రిపోర్ట్ వెలుగులోకి
- సరోగసి పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు
- గర్భిణీల పిల్లల కొనుగోలు ఆరోపణలు
- విజయవాడ, సికింద్రాబాద్, వైజాగ్‌లో బ్రాంచులు
- అనేక పోలీస్ స్టేషన్లలో కేసుల నమోదు
- సిబ్బందితో కలిసి నేరాల అమలు

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ సెంటర్‌ను స్థాపించాను. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. నా రెండవ కుమారుడు జయంతి కృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశాము. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేశాము. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపాము.

## కోర్టుకు ఉండదు

### సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టీకరణ

- బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువు విధించలేవని కేంద్రం స్పష్టీకరణ
- ఈ విషయంలో కోర్టులు జోక్యం చేసుకుంటే రాజ్యాంగ గందరగోళం తప్పదన్న కేంద్రం
- గడువు పెట్టడం వల్ల అత్యున్నత పదవుల గౌరవం తగ్గుతుందని ఆందోళన



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

శాసనసభలు ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్లు ఆమోదముద్ర వేయడానికి కాలపరిమితి విధించే అధికారం న్యాయస్థానాలకు లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటే, అది రాజ్యాంగపరమైన గందరగోళానికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లడించింది. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లు నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వవచ్చా? అనే అంశంపై సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులకు కేంద్రం ఈ మేరకు బదులిచ్చింది. బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి గడువు విధించడం ద్వారా రాష్ట్రపతి, గవర్నర్ల వంటి అత్యున్నత పదవుల గౌరవాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రెండు పదవులు ప్రజాస్వామ్య పాలనలో ఉన్నత పదవులని పేర్కొంది. వారి అధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవడం సరైన విధానం కాదని తెలిపింది. ఒకవేళ వారి విధి నిర్వహణలో ఏవైనా లోపాలు తలెత్తితే, వాటిని న్యాయవ్యవస్థ జోక్యంతో కాకుండా రాజ్యాంగబద్ధమైన యంత్రాంగాల ద్వారానే సరిదిద్దాలని కేంద్రం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ రకమైన జోక్యం వల్ల కొన్ని అనవసర సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తన అఫిడవిట్‌లో పేర్కొంది.

2

## తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరు?

## కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్?

- ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక భేటీ
- హరీశ్ రావు, వినోద్ తదితర నేతలతోసమాలోచనలు
- ప్రాజెక్టుపై ప్రచారాన్ని తిప్పికొట్టే అంశంపై చర్చ
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికలో ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు, పలువురు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠా అరెస్ట్

- సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాల సేకరణ
- వివరాలు మార్చేసి ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించిన ముఠా
- 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు ఎస్పీ వెల్లడి
- పలువురు రాజకీయ నేతలు కలిసి ముఠాగా ఏర్పడి మోసం

2



**సూర్యాపేట-నవభూమిబ్యూరో:** కోదాడలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణంను సీసీఎస్ పోలీసులు ఛేధించారు. కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ కె.నరసింహా చెప్పారు.

## క్యా బాత్ హై

## హైటెక్ సిటీని అభివృద్ధి చేసింది చంద్రబాబే





*హైదరాబాద్‌లోని హైటెక్ సిటీని ప్రపంచ ఐటీ కేంద్రంగా మార్చిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. 1990లలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ప్రాజెక్టును ఊహించి, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. "కొందరు గుర్తించబడతారు, మరికొందరు గుర్తించబడరు. కానీ హైటెక్ సిటీ అభివృద్ధికి ఉన్న క్రెడిట్ చంద్రబాబు నాయుడుకే దక్కాలి"*

*- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి*

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీని ప్రపంచ ఐటీ కేంద్రంగా మార్చిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిన్న మాదాపూర్‌లోని హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 1990లలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ప్రాజెక్టును ఊహించి, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. "కొందరు గుర్తించబడతారు, మరికొందరు గుర్తించబడరు. కానీ హైటెక్ సిటీ అభివృద్ధికి ఉన్న క్రెడిట్ చంద్రబాబు నాయుడుకే దక్కాలి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయంగా ప్రత్యర్థులు అయినప్పటికీ రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య




## దిగి రానున్న ధరలు

- దీపావళికి జీఎస్టీ మార్పులతో డబుల్ బొనాంజా
- ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో హామీ
- జీఎస్టీ రెండు శ్లాబుల విధానం: 5%, 18%
- 12% వస్తువులు 5% పన్ను శ్రేణిలోకి మారనున్నాయి
- 28% వస్తువులు 18% జీఎస్టీ కిందకు వస్తాయి
- తగ్గనున్న టూత్‌పేస్ట్, సబ్బులు, హెయిర్ ఆయిల్ ధరలు

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

దీపావళికి డబుల్ బొనంజా ఇవ్వనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో వెల్లడించిన విషయం తెలిసిందే. జీఎస్టీలో మార్పులు చేయడం ద్వారా సామాన్యులకు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు భారీగా ఉపశమనం కల్పించనున్నట్లు మోదీ తెలిపారు. కేంద్రం తాజాగా జీఎస్టీలో రెండు శ్లాబుల విధానాన్ని ప్రతిపాదించింది. ఈ విధానంలో వస్తుసేవలను రెండు శ్లాబులుగా విభజించి 5 శాతం, 18 శాతం పన్నులు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం 12% శ్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు.. 5% పన్ను శ్రేణిలోకి,

## వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ.5 వేల కోట్లు



- కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి
- గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి రూ.5 వేల కోట్ల కేటాయింపు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.4,100 కోట్లు
- వరంగల్ కోటలో జెండా ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి
- మామునూర్ ఎయిర్‌పోర్ట్ కల త్వరలో సాకారం
- విమానాశ్రయ భూసేకరణకు రూ.205 కోట్లు కేటాయింపు
- 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు వేగవంతం

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా రూ. 4,100 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మొత్తం రూ. 5 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

**వరంగల్ జిల్లా అభివృద్ధి పథకాలు..**

వరంగల్ వాసుల చిరకాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం త్వరలో సాకారం కానుందని మంత్రి తెలిపారు. విమానాశ్రయ భూసేకరణ కోసం ఇప్పటికే రూ. 205 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే.. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కొత్త బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, నర్సంపేటలోని మెడికల్ కాలేజీ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. భద్రకాళి ఆలయ మాడవీధులు, రాజగోపురాలు, చెరువు ఆధునీకరణ పనులతో పాటు, మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడానికి వివిధ చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి 16 వేల

## పాక్ కోసం గూఢచర్యం!

- పాక్ గూఢచర్యం కేసులో పట్టుబడ్డ యూట్యూబర్ జ్యోతి
- జ్యోతి కేసులో 2,500 పేజీల ఛార్జ్ షీట్ దాఖలు
- 3 నెలలపాటు విచారణ అనంతరం ఛార్జ్ షీటు సిద్ధం
- గూఢచర్యానికి పాల్పడిందనేందుకు పక్కా ఆధారాలు
- పాక్‌కు ఆమె 2 సార్లు వెళ్లివచ్చినట్టు పోలీసుల వెల్లడి



న్యూదిల్లీ-నవభూమి బ్యూరో

పాక్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డ భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో పోలీసులు తాజాగా 2,500 పేజీల ఛార్జ్ షీటును దాఖలు చేశారు. ఆమె గూఢచర్యానికి పాల్పడిందనేందుకు పక్కా ఆధారాలు లభించాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

దాదాపు మూడు నెలలపాటు విచారణ అనంతరం పోలీసులు ఈ ఛార్జ్ షీటును దాఖలు చేశారు. జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని మే నెలలో హర్యానాలోని హిసార్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆమె పాక్ హైకమిషన్‌లో ఎహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్ అనే వ్యక్తితో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పాక్‌కు ఆమె రెండు సార్లు వెళ్లివచ్చినట్టు కూడా తెలిపారు.

పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రహీమ్‌ను పర్సోనా నాన్ గ్రేటాగా పేర్కొంటూ దేశం విడిచివెళ్లాలని కేంద్రం ఆదేశించింది. గూఢచర్యం, గోప్యమైన విషయాలను లీక్ చేయడం తదితర ఆరోపణలపై అతడిని దేశం వీడాలని తేల్చి చెప్పింది. ఛార్జ్ షీటులోని వివరాల ప్రకారం, మల్హోత్రా చాలా కాలంగా గూఢచర్యానికి పాల్పడుతోంది. రహీమ్‌తోపాటు ఐఎస్ఐ ఏజెంట్లు అయిన షకీర్, హసన్ అలీ, నాసిర్ ధిల్లాన్‌లతో కూడా ఆమె టచ్‌లో ఉన్నట్టు పోలీసు వర్గాలు తెలిపాయి.

ఏప్రిల్ 17వ తేదీన పాకిస్థాన్‌కు వెళ్లిన ఆమె ఆ తరువాత మే 15న తిరిగొచ్చినట్టు పోలీసులు ఛార్జ్ షీటులో పేర్కొన్నారు. ఆ తరువాత జూన్ 10న చైనా వెళ్లిన ఆమె జులై వరకూ అక్కడే ఉన్నారని పేర్కొన్నారు. ఆ తరువాత నేపాల్ సందర్శించినట్టు చార్జ్ షీటులో పేర్కొన్నారు. ఆమె కర్తార్ పూర్ కారిడార్ మీదుగా పాకిస్థాన్‌కు వెళ్లింది.

అక్కడ పంజాబ్ ముఖ్యమంత్రి, పాక్ మాజీ ప్రధాని

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



# నా నియోజకవర్గంలో మీరు టికెట్ కొనడమేంటన్నా..

## పవన్‌తో లోకేశ్ సరదా వ్యాఖ్య

**అమరావతి-నవభూమి ప్రతినిధి**

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఏపీలో మహిళలకు ఉచిత బస్సు పథకం 'స్త్రీ శక్తి' అమల్లోకి వచ్చింది. విజయవాడలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మహిళలతో కలిసి ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సరదా సన్నివేశం చోటుచేసుకుంది. మొదట సీఎం చంద్రబాబు మహిళా కండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారు. ఇది తెలిసి మంత్రి లోకేశ్ ఆ డబ్బులు వెనక్కి ఇప్పించారు.
ఆ తర్వాత పవన్ బస్సులో ఎక్కి టికెట్ కోసం కండక్టర్‌కు డబ్బులు చెల్లిస్తుండగా... ఆగన్నా అని లోకేశ్ అడ్డుకున్నారు. నా నియోజకవర్గం (మంగళగిరి)లో మీరు డబ్బులు చెల్లించడం ఏంటన్నా అని అన్నారు. అనంతరం తన టికెట్ డబ్బులతో పాటు సీఎం, డిప్యూటీ సీఎం, మాధవ్ టికెట్‌ల డబ్బులను కూడా లోకేశ్ చెల్లించారు. ఇప్పుడు ఛార్జీలకు నేను



ఖర్చు చేసినందున.. మా నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తీసుకుంటానని మంత్రి లోకేశ్ సరదాగా చెప్పడంతో బస్సులోని వారందరూ నవ్వుకున్నారు.

## నవ వార్త




# ఆదిలాబాద్‌లో చూస్తుండగానే వరదలో కొట్టుకుపోయిన కారు



**ఆదిలాబాద్-నవభూమి:** జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో ఓ వ్యక్తి వరద ఉధృతిని తక్కువగా అంచనా వేసి కారుతో రోడ్డు దాటే ప్రయత్నం చేయగా, అది నీటిలో కొట్టుకుపోయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. అయితే, అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది.
గత కొన్ని రోజులుగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. రహదారులన్నీ చెరువులను తలపిస్తూ జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో, కోజా కాలనీకి చెందిన ఓ వ్యక్తి తన కారులో బయటకు వచ్చాడు. కాలనీలోని రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికీ, దాన్ని దాటేందుకు ప్రయత్నించాడు.
కొంత దూరం వెళ్లాక వరద ప్రవాహం తీవ్రం కావడంతో కారు ముందుకు కదలలేక నీటిలోనే నిలిచిపోయింది. పరిస్థితి ప్రమాదకరంగా మారుతోందని గమనించిన ఆ వ్యక్తి, వెంటనే అప్రమత్తమై కారు దిగి సురక్షిత ప్రాంతానికి చేరుకున్నాడు. అతను బయటకు వచ్చిన కొద్ది క్షణాల్లోనే, వరద ఉధృతికి కారు కాస్తా కాగితపు పడవలా కొట్టుకుపోయింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# కిన్నెరసానికి భారీగా వరద..



**పాల్వంచ(భద్రాద్రి కొత్తగూడెం)-నవభూమి:** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. శుక్రవారం 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు.డ్యాం సామర్థ్యం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# హైటెక్ సిటీని అభివృద్ధి చేసింది చంద్రబాబే

**(1వపేజీ తరువాయి)**ఒక ప్రత్యేక బంధం ఉంది. పాలన గురించి చాలామంది యువ రాజకీయ నాయకులకు, రేవంత్‌కు కూడా నేర్పించిన ఘనత చంద్రబాబుకే ఉందని చెబుతారు. హైదరాబాద్ ఐటీ పరిశ్రమకు వెన్నెముకను నిర్మించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. రేవంత్ రెడ్డి బహిరంగంగా చేసిన ఈ ప్రశంస, హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు విధానాలు ఎంతగా ప్రభావం చూపాయో చాటి చెప్పింది.

# పాక్ కోసం గూఢచర్యం!

**(1వపేజీ తరువాయి)**షరీఫ్ కూతురు మరియమ్ నవాజ్ షరీఫ్‌ను కలిసింది. ఆమెను ఇంటర్వ్యూ కూడా చేసిందని పోలీసు వర్గాలు తెలిపాయి. అంతకుముందు హర్యానా పోలీసు అధికారి ఈ ఉదంతంపై మాట్లాడారు. జ్యోతి మల్హోత్రా ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాక్ హైకమిషన్ అధికారితో టచ్‌లో ఉన్నట్టు కూడా తెలిపారు. అయితే, మిలిటరీ ఆపరేషన్స్‌కు సంబంధించిన సమాచారం మాత్రం ఆమె వద్ద లేదని పేర్కొన్నారు.

# తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరు...

## బీజేపీ నామినీపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉప రాష్ట్రపతి ఎన్నికకు నెలరోజుల కంటే తక్కువ వ్యవధే ఉండటంతో పార్టీ అభ్యర్థిని ఖరారు చేసేందుకు భారతీయ జనతా పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఉప రాష్ట్రపతిగా ఎంపిక చేసేందుకు అవకాశమున్న అభ్యర్థులతో చర్చలు సాగిస్తోంది. వీరిలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ సక్సేనా వంటి నేతలు సైతం ఉన్నారు. కాగా, సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.
గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, సిక్కిం గవర్నర్ ఓం మాథుర్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితరులు కూడా రేసులో ఉన్నట్టు పార్టీ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త శేషాద్రి చారి పేరు కూడా పరిశీలనలో ఉంది. వీటికితోడు బిహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌ను తమ నామినీగా బీజేపీ ఎంపిక చేసే అవకాశాలు కూడా ఉన్నాయి.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గత నెలరోజులుగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తున్నట్టు ఆ వర్గాలు చెబుతున్నాయి. జులై 21 ఆరోగ్య కారణాలతో జగ్దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. పార్టీకి, ధన్‌ఖఢ్‌కు మధ్య ఏడాదిగా పొరపొచ్చాలున్నాయనే అభిప్రాయాలకు ఈ పరిణామం తావివ్వడంతో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఈసారి ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై బీజేపీ ఆచితూచి వ్యవహరిస్తోంది. ఉపరాష్ట్రపతికి అంతగా అధికారులు ఉండకపోయినా రాజ్యసభ ప్రొసీడింగ్స్‌కు సంబంధించి కీలక నిర్ణయాల విషయంలో ఇన్ ఛార్జిగా ఆయన వ్యవహరిస్తారు. కాగా, అభ్యర్థి ఎంపిక నిర్ణయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు నడ్డాకు అప్పగిస్తూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల నిర్ణయం తీసుకుంది.
**బలప్రదర్శన..**బీజేపీ వర్గాల కథనం ప్రకారం పార్టీ అగ్రనేతలు, సన్నిహిత భాగస్వామ్య నేతలపై వచ్చే వారంలో 'మెగా మీటింగ్'కు బీజేపీ ప్లాన్ చేస్తోంది. తద్వారా బలప్రదర్శనకు సిద్ధమవుతోంది. వర్షాకాల సమావేశాల సెకెండ్ ఫేజ్ మంగళవారం నాడు ప్రారంభం కానుండటంతో పార్టీ పార్లమెంటరీ సమావేశానికి ఎన్డీయే ఎంపీలందరినీ ఆహ్వానించింది. పార్లమెంటు ఆడిటోరియంలో జరిగే ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారు.



# 1 కోటి ఉద్యోగాలు, కంపెనీలకు ఉచితంగా భూమి

**(1వపేజీ తరువాయి)**ఇప్పుడు వచ్చే 5 ఏళ్లలో 1 కోటి ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇవి కేవలం మాటలు మాత్రమే కాదని, పని చేసి చూపించడానికి తీసుకున్న నిర్ణయమని నితీష్ కుమార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా కంపెనీలు పెట్టే వారికి పలు రకాల ప్రోత్సాహక పథకాలను ప్రకటించారు.
ప్రధానంగా ప్రకటించిన అంశాలు ఇవే..
ప్రోత్సాహకాలు రెట్టింపు - రాజధానిలో పెట్టుబడి చేస్తే సబ్సిడీ, వడ్డీపై సబ్సిడీ, జీఎస్టీ రీఇంబర్స్‌మెంట్ మొత్తం రెట్టింపు చేయబోతున్నారు.
ప్రతి జిల్లాలో భూమి ఏర్పాటు - పరిశ్రమల కోసం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో భూమిని కేటాయించనున్నట్టు తెలిపారు.
ఉచిత భూమి - ఎక్కువ ఉద్యోగాలు సృష్టించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు
శాశ్వత పరిష్కారం - పరిశ్రమల కోసం కేటాయించిన భూములపై ఏదైనా వివాదాలు ఉంటే, వాటిని వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు.
6 నెలల గడువు - ఈ ప్రయోజనాలన్నీ వచ్చే 6 నెలల్లో పరిశ్రమలు స్థాపించే వారికి మాత్రమే వర్తించనున్నాయని స్పష్టం చేశారు.
**ఆత్మనిర్భర్ బీహార్ లక్ష్యంగా**
ఈ నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటంటే బీహార్ యువతకు అవకాశాలు కల్పించి, వారిని నైపుణ్యంతో ముందుకు తీసుకెళ్లడం. పరిశ్రమల ద్వారా ఉపాధిని పెంచడం, రాష్ట్రాన్ని ఆత్మనిర్భరంగా తయారు చేయడమేనని సీఎం అన్నారు.
పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అందుకే రాష్ట్రంలో పరిశ్రమల కోసం ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నామని నితీష్ చెప్పారు. త్వరలో దీనిపై పూర్తి నోటిఫికేషన్ వస్తుందన్నారు. యువత, పారిశ్రామిక వర్గాలు ఇద్దరినీ ఆకట్టుకునే విధంగా వ్యవస్థను అభివృద్ధి పరచాలని నితీష్ భావిస్తున్నారు.

# మార్వాడీ గో బ్యాక్ నినాదం 18న బంద్



**హైదరాబాద్-నవభూమి:** ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన తెలంగాణలో తాజాగా మరో కొత్త ఉద్యమం పురుడు పోసుకుంటుంది. ఈక్రమంలో ఆగస్టు 18న బంద్‌కు పిలుపునిచ్చారు. ఇంతకు ఇది ఏం ఉద్యమం.. బంద్‌కు పిలుపునిచ్చింది ఎవరంటే.. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ నినాదం తెగ వైరల్ అవుతోంది. రాష్ట్రంలో మార్వాడీల పెత్తనం ఎక్కువైందని.. వారంతా కుమ్మక్కయి స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ.. మార్వడీ గో బ్యాక్ అంటూ నినదిస్తున్నారు. ఈ ఉద్యమం తెర మీదకు రావడానికి ప్రధాన కారణం.. కొన్ని రోజుల క్రితం గోరేటి రమేష్ అనే వ్యక్తి మార్వాడీల దోపిడీని వివరిస్తూ పాట పాడారు. అందుకు గాను పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో ఇది కాస్త తీవ్ర రూపం దాల్చింది.ఇక తాజాగా మార్వడీలకు వ్యతిరేకంగా మొదలైన మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడీల ఆధిపత్యం పెరిగిందని.. స్థానికులు ఎవరూ కూడా మార్వాడీల దుకాణాల్లో వస్తువులు కొనొద్దని కోరుతున్నారు. అలానే ఉద్యమానికి మద్దతుగా.. ఈ నెల 18న స్థానిక వ్యాపారులు ఆమన్‌గల్ బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు.
స్థానికులు ఎవరైనా.. మన దగ్గర ఏవైనా షాపులు పెట్టుకుంటే.. ఇక్కడి వారికే ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. అదే మార్వాడీలు.. వారి దుకాణాల్లో మాత్రం తమ వాళ్లకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల స్థానికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. అలానే ఇక్కడ వ్యాపారం చేసుకునే హోల్‌సేల్ మార్వాడీ వ్యాపారులు.. మార్వాడీ దుకాణదారులకు తక్కువ రేటుకు అమ్ముతుండగా.. స్థానికులకు మాత్రం అధిక ధరలకు సరుకులు అంటగడుతున్నారని ఆరోపించారు.గతంలో మార్వాడీలు అంటే కేవలం గోల్డ్, స్వీట్ షాపులు, హోల్‌సేల్ కిరాణం షాపులు వంటి వ్యాపారాలు మాత్రమే చేసేవారని.. కానీ ఇప్పుడు వీరు అన్ని వ్యాపారాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. అందుకే వీరి ఆగడాలకు వ్యతిరేకంగా నిరసన తెలపడం కోసం ఆగస్టు 18న ఆమనగల్లు వ్యాపారులు బంద్‌కు పిలుసునిచ్చారు. ప్రజలంతా తమకు సహకరించి.. మద్దతివ్వాలని కోరుతున్నారు.అయితే బండి సంజయ్, రాజాసింగ్ వంటి బీజేపీ నేతలు మాత్రం మార్వాడీలకు మద్దతుగా నిలుస్తున్నారు. దీనిపై బండి సంజయ్ మాట్లాడుతూ.. మార్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. అంతేకాక మార్వాడీ గో బ్యాక్ అంటే.. తాము డ్రైక్లీనింగ్, మటన్ దుకాణాలుపేరుతో ఒక వర్గం వారు నిర్వహించే కుల వృత్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలానే రోహింగ్యాలకు వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. మార్వాడీలు వ్యాపారం చేస్తే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. వారు వారి వ్యాపారల గురించి తప్ప.. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని తెలిపారు. మార్వాడీలు.. తెలంగాణను దోచుకోలేదని.. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారని అన్నారు. రాజాసింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# శంషాబాద్‌కు అతి తక్కువ ఖర్చుతో ప్రయాణం..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లాలంటే ప్రయాణికులకు భారీగా ఖర్చు అవుతోంది. ప్రైవేట్ క్యాబ్‌లో వెళ్తే కనీసం రూ.700 నుంచి రూ.1,900 వరకు, ఆర్టీసీ బస్సులో వెళ్తే రూ.350 వరకు ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. అయితే.. కేవలం రూ.20 టికెట్‌తోనే విమానాశ్రయానికి చేరుకునే అవకాశం ఉన్నా.. ఆ ప్రాజెక్ట్ మాత్రం ఇంకా పట్టాలెక్కలేదు. దీనికి కారణం ఉందానగర్ నుంచి విమానాశ్రయం వరకు కేవలం 6 కిలోమీటర్ల ట్రాక్ నిర్మాణం నిలిచిపోవడమే.సికింద్రాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లడానికి ఒక వ్యక్తికి సాధారణంగా దాదాపు రూ.1000 ఖర్చు అవుతుంది. ఈ ఖర్చు సామాన్య ప్రజలకు చాలా ఎక్కువ. ఉందానగర్ నుంచి ప్రైవేట్ వాహనాల్లో వెళ్లినా.. అధికంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా, దక్షిణ మధ్య రైల్వే ఫలక్‌నుమా నుంచి ఉందానగర్ వరకు ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా ట్రాక్ నిర్మించి, దాన్ని విమానాశ్రయానికి అనుసంధానించాలని ప్రణాళిక వేసింది. ఈ మొత్తం ప్రాజెక్టుకు 2014లో రూ.180 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఉందానగర్ వరకు పనులు పూర్తయినా.. విమానాశ్రయానికి మిగిలిన 6 కిలోమీటర్ల ట్రాక్‌కు జీఎంఆర్ సంస్థ అభ్యంతరం చెప్పడంతో పనులు నిలిచిపోయాయి. జీఎంఆర్ సంస్థ భవిష్యత్తులో భూముల అవసరం ఉంటుందని, రైల్వే స్టేషన్ నిర్మిస్తే సమస్యలు వస్తాయని వాదించడంతో ప్రాజెక్ట్ ఆగిపోయిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. అయితే.. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. ప్రజలు సులభంగా, తక్కువ ఖర్చుతో విమానాశ్రయానికి చేరుకోవచ్చు. ఢిల్లీలో సబర్బన్ రైలు నేరుగా విమానాశ్రయానికి అనుసంధానమై ఉన్నట్లుగానే, ఇక్కడ కూడా అలాంటి సౌకర్యం ఉండాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజల సమస్యల దృష్ట్యా, ఈ ప్రాజెక్ట్‌ను తిరిగి ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం, రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపితే.. అతి తక్కువ ఖర్చుతో ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవచ్చు.దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ మాట్లాడుతూ.. "ఎంఎంటీఎస్ రెండో దశలోనే శంషాబాద్ విమానాశ్రయానికి రైలు మార్గం నిర్మించాలని మా విభాగం ప్రణాళికలు రచించింది. ప్రయాణికులు రైలు దిగి నేరుగా విమానం ఎక్కేలా, ఉందానగర్ నుంచి విమానాశ్రయం వరకు ట్రాక్ నిర్మించాలని మేము ప్రతిపాదించాం. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రజలకు విమానాశ్రయానికి చేరుకోవడం చాలా సులభం అవుతుంది.అయితే.. దురదృష్టవశాత్తు, కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. ముఖ్యంగా.. భూసేకరణ, ఇతర అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పనుల్లో పురోగతి కనిపించలేదు. ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి మేము కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో ఈ మార్గం అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ ప్రజలకు ఒక సురక్షితమైన, చవకైన, సులభమైన ప్రయాణ మార్గం లభిస్తుంది. మా రైల్వే శాఖ ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉంది" అని వివరించారు.

# నా గెలుపే నా ప్రత్యర్థులకు దు:ఖం: సీఎం రేవంత్

**హైదరాబాద్-నవభూమి:** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తద్వారా ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణను మారుస్తానని ఆయన ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ కళ్యాణ్ నగర్‌లోని తెలంగాణ జెన్ కో ఆడిటోరియంలో ప్రముఖ కవి అందేశ్రీ ప్రచురించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.
అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు స్ఫూర్తిని ఇచ్చిన గడ్డ అని అభివర్ణించారు. నిజమైన ఉద్యమకారులు ఎవరూ నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోరన్నారు. అందే శ్రీ ఎప్పుడూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోలేదని సోదాహరణగా వివరించారు. ఉద్యమకారుడిని అని చెప్పుకున్న వాళ్లకు టీవీలు, పేపర్లు, రూ.వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు.
గూడ అంజయ్య, అందే శ్రీ, గద్దర్, గోరేటి వెంకన్న వంటి కవులు.. తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు.

# వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ.5 వేల కోట్లు

**(1వపేజీ తరువాయి)**మంది మత్స్యకారులకు లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.
మహిళా సాధికారతలో భాగంగా.. బ్యాంక్ లింకేజ్ కింద 7,933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రూ. 475 కోట్ల రుణాలు మంజూరు చేయడం వరంగల్ జిల్లాకు గర్వకారణమని మంత్రి అన్నారు. ఈ విషయంలో జిల్లాకు అవార్డులు రావడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. జిల్లాలో 5 వేల ఎకరాల్లో పామ్ ఆయిల్ తోటలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ఏడాది 31 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.
ఇక దీంతో పాటు.. మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. దీని ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని.. ఎప్పుడూ లేని విధంగా తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగిందన్నారు.
వీటితో పాటు.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉప పథకం అయిన మహిళలకు ఆర్థిక భరోసా కింద నెలకు రూ.2,500 అందించనున్నారు. దీనిని కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల స్కామ్‌లో ఆరుగురి ముఠా అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**మొత్తం 44 చెక్కులకు 38 చెక్కులను ముఠా విత్ డ్రా చేసినట్లు పేర్కొన్నారు. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి రూ.9 లక్షల 30 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఆరోగ్య సమస్యలతో సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకున్న బాధితుల వివరాలు మార్చేసిన ముఠా ఆ డబ్బులను వేరే ఖాతాలకు మళ్లించి నొక్కేసిందని ఎస్పీ నరసింహా వివరించారు. గత కొంతకాలంగా సదరు ముఠా పలువురి సీఎంఆర్ఎఫ్ నిధులను కాజేస్తుందని గుర్తించారు. ఈ క్రమంలో కోదాడ నియోజక వర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అయితే సీఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజాప్రతినిధి కార్యాలయానికి చేరుకుంటాయి. అయితే వీటిని ఆయన కింద పనిచేసే సిబ్బంది పంపిణీ చేస్తామని చెప్పి తీసుకుంటుంది. ఆ తర్వాత అప్లై చేసుకున్నవారిని కాదని ఇంటి పేరుకు దగ్గరగా పోలి ఉన్న వ్యక్తుల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్ మార్చి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా తమకు చెందిన ముఠాలోని ఓ వ్యక్తి ఖాతాలోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ముఠా.. గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసుకుని వాటాలు పంచుకుంటున్నట్లు విచారణలో వెలుగుచూసిందని ఎస్పీ నరసింహా వివరించారు.

# కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్?

**(1వపేజీ తరువాయి)**ఉన్నతాధికారులపై కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. వీటిని తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.
ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లో హరీశ్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్ తదితర ముఖ్య నేతలతో నిన్న సమావేశమయ్యారు. ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిలిచిపోయిన ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేలా సుప్రీంకోర్టులో పిటిషన్ వేసే అంశంపై కేసీఆర్ చర్చించినట్టు సమాచారం.
బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై కూడా కేసీఆర్ ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం నివేదిక, అసెంబ్లీ సమావేశాలు, ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం, దానిని అధిగమించేందుకు ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా కేసీఆర్ చర్చించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా సమాలోచనలు జరిపినట్టు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశాన్ని కేటీఆర్ చూసుకుంటారని కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది.

# దిగి రానున్న ధరలు

**(1వపేజీ తరువాయి)**ప్రస్తుతం 28% పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90%.. 18% పన్ను రేటుకు మారనున్నాయి. దీంతో వస్తుసేవల ధరలు తగ్గుతాయి.
**ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయంటే..**
టూత్ పేస్ట్, టూత్ పౌడర్, హెయిర్ ఆయిల్, సబ్బులు, లిక్విడ్ సోప్స్, గొడుగులు, కుట్టు మెషీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్, కండెన్స్‌డ్ మిల్క్, శీతలీకరించిన కూరగాయల వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్, ప్రెజర్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, ప్యూరిఫయర్లు(నాన్ ఎలక్ట్రానిక్) ఎలక్ట్రానిక్ ఐరన్స్, కంప్యూటర్లు, గీజర్లు, వాక్యూమ్ క్లీనర్లు (నాన్ కమర్షియల్), రెడిమేడ్ దుస్తులు, రూ.500-1000లోపు ఉన్న చెప్పులు, షూస్, పలు రకాల వ్యాక్సిన్లు, డయాగ్నోస్టిక్ కిట్లు, కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు, జామెట్రీ బాక్సులు, మ్యాప్‌లు, గ్లోబ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు, అల్యూమినియం, స్టీల్ వంటపాత్రలు, నాన్ కిరోసిన్ స్టవ్‌లు, సైకిళ్లు, ప్రజా రవాణా వాహనాలు, వ్యవసాయ పరికరాలు, వెండింగ్ మెషీన్లు, గ్లేజ్డ్ టైల్స్ (లగ్జరీ కానీ వేరియంట్లు), సిమెంట్, రెడీ మిక్స్ కాంక్రీట్, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, కార్లు, మోటార్ సైకిల్ సీట్లు, సైకిళ్లు, వ్యవసాయ వాహనాలకు వాడే రబ్బర్ టైర్లు, ప్లాస్టర్, ప్రొటీన్ సప్లిమెంట్లు, షుగర్ సిరప్‌లు, అరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు, టాంపర్డ్ గ్లాస్, అల్యూమినియం ఫాయిల్, రేజర్లు, ప్రింటర్లు, మ్యానిక్యూర్/పెడిక్యూర్ కిట్లు, బీమా ప్రీమియం తగ్గనున్నాయి. ఇక, సేవల రంగంపై 18 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది.

# రాజగోపాల్ రెడ్డిపై వేటు?

**(1వపేజీ తరువాయి)**మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని కైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్య లు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రమంత దుమారం రేపడంతో.. కాంగ్రెస్ అధిష్టానం స్పందించింది. ఈ మేరకు ఆయన వ్యాఖ్యలు పీసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# నేరాన్ని అంగీకరించిన డాక్టర్ నమ్రత

**(1వపేజీ తరువాయి)**ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశాము. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించాము. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నా మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చాను. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా.. నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు.
అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేశాను. సరోగసి కేస్ షీట్లు మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచాను. నా కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో భద్రపరిచాను. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని నమ్మించాను' అని అంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్
ఆదివారం
17 । ఆగస్టు । 2025

# ప్రధాని మోదీ అబద్ధాల కోరు.. జైరామ్ రమేశ్ ఫైర్





**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సమాచార విభాగం అధినేత జైరామ్ రమేశ్ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇచ్చిన ప్రసంగంలో.. ఇండియా సెమీ కండక్టర్ చరిత్ర గురించి తప్పుడు ఆరోపణలు చేశారంటూ మండిపడ్డారు. ప్రధాని మోదీ అబద్ధాల కోరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జైరామ్ రమేశ్ తన ఎక్స్ ఖాతాలో నిన్న(శుక్రవారం) ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో..పధాని మోదీ అబద్ధాల కోరు అని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. సెమీ కండక్టర్ కాంప్లెక్స్ లిమిటెడ్ చండీగఢ్‌లో ఏర్పాటైంది. 1983లో ఆపరేషన్స్ మొదలయ్యాయి' అని అన్నారు. ఆ పోస్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగానికి సంబంధించిన వీడియోను కూడా జోడించారు. ఆ వీడియోలో నరేంద్ర మోదీ సెమీ కండక్టర్ల గురించి మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. 'నేను టెక్నాలజీకి సంబంధించిన పలు విషయాల గురించి మాట్లాడినపుడు.. సెమీ కండక్టర్ల గురించిన ఉదాహరణను మీ దృష్టికి తీసుకువస్తాను. నేను ఎర్ర కోట దగ్గర ఏ ప్రభుత్వాన్ని విమర్శించడానికి లేను. విమర్శించాలని అనుకోవటం కూడా లేదు. కానీ, దేశంలోని యువత దీని గురించి తప్పకుండా తెలుసుకోవాలి. 50 నుంచి 60 ఏళ్ల క్రితం సెమీ కండక్టర్లకు సంబంధించిన ఫైల్ వర్క్ మొదలైంది. సెమీ కండక్టర్ ఫ్యాక్టరీ ఆలోచన 60 ఏళ్ల క్రితం తెరపైకి వచ్చింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. సెమీ కండక్టర్ల ఆలోచన అప్పుడే చచ్చిపోయింది. 50-60 ఏళ్లు మనం నష్టపోయాము' అని అన్నారు.

# డీసీఎం ఆసక్తికర కామెంట్స్.. నా కుమారుడిని అడ్వకేట్ చేస్తున్నా..



**బెంగళూరు-నవభూమి:** విద్యార్థి దశలో లా కోర్సు చేయాలని భావించానని కానీ చదువుకునేటప్పుడే పార్టీ టిక్కెట్ ఇచ్చిందని తన ఆశయం నెర వేర్చుకునేందుకు నా కుమారుడిని అడ్వకేట్ చేస్తున్నానని డీసీఎం డీకే శివకుమార్ తెలిపారు. గురువారం కనకపురలో నూతనంగా నిర్మించిన కోర్టు కాంప్లెక్స్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకూ రోజూ నోటీసులు వస్తుంటాయని, కనీసం నువ్వైనా అడ్వకేట్ కావాలని కుమారుడిని కోరానన్నారు.%బెంగళూరు దక్షిణ జిల్లా న్యాయవాదులకు ఎలాంటి సమస్య వచ్చినా సోదరుడిలాగా సహకరిస్తానన్నారు. కనకపురలో 240మంది అడ్వకేట్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా అన్నారు. మా తాలూకాలో మీరు ప్రజాసేవ చేస్తున్నారని భావిస్తున్నా అన్నారు. 30ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా అన్నారు. ఎవరైనా తమ మూలాలను మరవరాదన్నారు.

# దేశానికి భద్రతా కవచం.. 2035 నాటికి రంగంలోకి సుదర్శన చక్ర..



**న్యూఢిల్లీ-నవభూమి:** శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. 2035 నాటికల్లా ఈ భద్రతా కవచం పనిచేయడం ప్రారంభిస్తుందని, దేశాన్ని శత్రుదుర్భేద్యంగా మారుసామని ప్రకటించారు. ఈ సుదర్శన చక్రం అనేది దీర్ఘ-శ్రేణి రాడార్లు, ఉపగ్రహాల నుంచి నిఘా ఇన్‌పుట్‌లు, విమానాలు, యూఏవీలు, దీర్ఘ-శ్రేణి ఇంటర్‌సెప్టర్ క్షిపణుల సంక్లిష్ట కలయిక. మన దేశం వైపు ప్రత్యర్థుల నుంచి వచ్చే వైమానిక ముప్పు దేన్నైనా తటస్థీకరించగలదు ఈ సుదర్శన చక్రం భారతదేశ గగనతలాన్ని శత్రు క్షిపణులు, డ్రోన్‌లు, రాకెట్ల నుంచి రక్షిస్తుంది. అదే సమయంలో ఆ దాడికి ప్రతీకారం కూడా తీర్చుకుంటుంది. శత్రువుపైకి మిసైళ్లను సంధిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, సాయుధ డ్రోన్‌లను సుదర్శన చక్రం భారీగా ధ్వంసం చేసింది. ఇలాంటి భద్రతా కవచాలను దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొన్ని నెలల క్రితం ఇరాన్ ప్రయోగించిన 500 బాలిస్టిక్ క్షిపణులలో 498ని ఇజ్రాయెల్ ఈ తరహా వ్యవస్థ ద్వారానే న్యూట్రలైజ్ చేయగలిగింది.భారతదేశం ఇప్పటికే అధునాతన రాడార్ సామర్థ్యాన్ని నిర్మించుకుంది. అయితే వివిధ శ్రేణులు, విభిన్న ఎత్తుల నుంచి వచ్చే క్షిపణులను ఎదుర్కోవడానికి బహుళ శ్రేణి ఇంటర్‌సెప్టర్‌లను అభివృద్ధి చేసుకోవాలి. మిషన్ సుదర్శన్ చక్ర కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా తిరిగి దాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. అయితే శత్రు దేశ టార్గెట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించే స్వల్ప, మధ్యస్థ, దీర్ఘ శ్రేణి బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. సముద్రం, భూమి నుంచి శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత నావికాదళానికి దీర్ఘ శ్రేణి క్షిపణులు కూడా అవసరం.

# 50 ఏళ్ళుగా ఆదరిస్తున్నారు.. అందరికీ ధన్యవాదాలు



**చెన్నై-నవభూమి:** సినీ పరిశ్రమలో తన 50 ఏళ్ళ ప్రయాణానికి అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ సూపర్‌స్టార్ రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. దీరిపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దీరిపై ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.చెన్నై: సినీ పరిశ్రమలో తన 50 ఏళ్ళ ప్రయాణానికి అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ సూపర్‌స్టార్ రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. దీరిపై ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రతి ఒక్కరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. అలాగే, నా 50 యేళ్ళ సినీ ప్రయాణాన్ని అభినందించిన ముఖ్యమంత్రి స్టాలిన్( ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, బీజేపీ నేతలు అన్నామలై, తమిళిసై, డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత, ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్, సినీ నటులు కమల్ హాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్, గేయరచయిత వైరముత్తు, సంగీత దర్శకుడు ఇళయరాజా సహా తన అభిమానులు, స్నేహితులకు సూపర్‌స్టార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జన్మాష్టమి కోసం గుజరాత్ ద్వారకలో ప్రత్యేక ఏర్పాట్లు

**ద్వారక (గుజరాత్)-నవభూమి:** ఇవాళ అంగరంగ వైభవంగా జరుగుతోన్న జన్మాష్టమి కోసం గుజరాత్‌లోని ద్వారక సర్వసన్నద్ధమైంది. ప్రత్యేక భద్రత, లాజిస్టికల్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీనియర్ సిటిజన్లు, వికలాంగ భక్తులు, తల్లులకు ప్రత్యేక సౌకర్యాలతో పాటు స్వచ్ఛమైన తాగునీరు మెరుగైన పారిశుధ్యం కోసం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. ద్వారక %ాణవీ% లెఫ్టినెంట్ కల్నల్ (రిటైర్డ్) అమోల్ అవతే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 'జన్మాష్టమిని దృష్టిలో ఉంచుకుని, జిల్లా యంత్రాంగం అనేక చర్యలు తీసుకుంది. కీర్తి స్తంభం నుండి, అందరు భక్తులకు ఒకే చోట ప్రవేశం కల్పించారు.' అని అమోల్ వెల్లడించారు. ఇంకా, 'ఇ-రిక్షాలు వృద్ధులను, వికలాంగులను నేరుగా ఆలయ ద్వారం వద్దకు చేర్చగలిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అక్కడి నుండి సిబ్బంది.. దర్శనం కోసం వీరికి వీల్‌చైర్‌లలో సహాయం చేస్తున్నారు. తల్లుల కోసం, ఆలయం లోపల ఐదు శిశువులకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేశారు,' అని అవతే తెలిపారు. బాత్రూమ్‌లు, దేవాలయాలను శుభ్రం చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించినట్లు ఆయన తెలిపారు. 'హాథీ గేట్ నుండి సుదామ సేతు వరకు, అన్ని టాయిలెట్లు, బాత్రూమ్‌లు నిరంతరం పూర్తిగా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారుకృష్ణ జన్మభూమి ఆలయ బోర్డు ఈ సందర్భంగా వినూత్న కార్యక్రమాల్ని చేస్తోంది. భక్తుల్లో దేశభక్తి, భారతీయ సంస్కృతిపై విశ్వాసం పాదుగొలిపేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇది సాయుధ దళాల పట్ల, దేశాన్ని రక్షించడంలో వారి పాత్ర పట్ల మిండైన గౌరవం కలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంది. జన్మాష్టమి సందర్భంగా, కృష్ణ జన్మస్థాన్‌లోని భక్తులు తమ తలలపై 'పోషక్' - శ్రీకృష్ణుని అలంకార వస్త్రాన్ని ధరించేలా ఏర్పాట్లు చేసింది.

# ఫాస్టాగ్ యాన్యువల్ పాస్‌కు తొలిరోజే భారీ గిరాకీ.. ఎంత మంది కొనుగోలు చేశారంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత రహదారులపై ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే లక్ష్యంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ప్రవేశపెట్టిన సరికొత్త ఫాస్టాగ్ వార్షిక పాస్‌కు ఊహించని స్పందన లభించింది. తొలిరోజునే ఏకంగా 1.4 లక్షల మంది వినియోగదారులు ఈ కొత్త పాస్‌ను కొనుగోలు చేసినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా టోల్ గేట్ల వద్ద రద్దీని తగ్గించి, సమయాన్ని ఆదా చేయడానికి ప్రవేశపెట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి లభించిన ఈ ఆదరణ ఒక గొప్ప విజయంగా చెప్పవచ్చు.ఆగస్టు 15వ తేదీన అమల్లోకి వచ్చిన మొదటి రోజు సాయంత్రం 7 గంటల వరకే దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నారు. అలాగే టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదు అయ్యాయి. %చీనా×% వివరాల ప్రకారం.. దాదాపు 20 వేల నుంచి 25 వేల మంది వినియోగదారులు ఏక కాలంలో ఈ వార్షిక్ పాస్ను వినియోగించుకున్నట్లు వివరించారు. ముఖ్యంగా పాస్ వినియోగదారులకు సజావుగా ప్రయాణ అనుభవాన్ని అందించడానికి ప్రతీ టోల్ ప్లాజాలో అధికారులు, నోడల్ అధికారులను నియమించారు. అలాగే పాస్ వినియోగదారుల సందేహాలను వివిధ మార్గాల ద్వారా పరిష్కరిస్తున్నారు. అనుకోకుండా జరిగింది.. సాధారణ ఫాస్టాగ్‌తో పోలిస్తే.. ఈ వార్షిక పాస్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా ఒకే టోల్ ప్లాజా నుంచి తరచూ ప్రయాణించే వారికి ఇది చాలా సౌలభ్యాన్ని చేకూరుస్తుంది. ఈ కొత్త పాస్ ద్వారా సంవత్సరం మొత్తం ఒకే టోల్‌గేట్‌ను ఎన్నిసార్లైనా దాటి వెళ్లవచ్చు. ఈ పాస్‌ను కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఆన్‌లైన్‌లో తమ వాహనాల వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ సౌలభ్యం వల్ల ప్రతిసారీ టోల్ గేట్ వద్ద ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా ఇంధనం ఆదా అవడమే కాకుండా సమయం కూడా మిగులుతుంది. ఇది పట్టణ ప్రాంతాల నుంచి పక్కన ఉన్న హైవేలకు రాకపోకలు సాగించే వారికి, అలాగే టోల్ గేట్‌ల దగ్గర ఉండే స్థానిక నివాసితులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.ఫాస్టాగ్ వార్షిక పాస్‌కు తొలి రోజే భారీ స్పందన లభించడానికి ప్రధాన కారణం దాని ద్వారా లభించే ప్రయోజనాలే. ఇది వినియోగదారులకు డబ్బును ఆదా చేయడమే కాకుండా ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది. డిజిటల్ చెల్లింపుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. నేటి ఆధునిక యుగంలో ప్రజలు సాంకేతికతను ఆశ్రయిస్తూ.. తమ రోజువారీ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చుకోవడానికి ఇష్ట పడుతున్నారు. ఈ వార్షిక పాస్ అందుకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తోంది.

# ఆదివారం భారత్‌కు రాబోతున్న శుభాన్షు శుక్లా..



**న్యూఢిల్లీ-నవభూమి:** అంతరిక్ష పరిశోధనలలో భారత్‌కు నవ శకానికి శ్రీకారం చుట్టిన భారత అంతరిక్ష వీరుడు శుభాన్షు శుక్లా.. తన చారిత్రాత్మక యాక్సియమ్-4 మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని భూమ్మీదకు వచ్చిన తర్వాత తొలిసారి భారత దేశానికి తిరిగి రానున్నారు. ఇండియాకు వచ్చిన మరుసటి రోజే ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలవబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'ఇండియాస్ ట్వంటీఫస్ట్ సెంచరీ స్పేస్ హీరో'గా పేరు గాంచిన శుభాన్షు శుక్లా స్వదేశానికి వస్తున్నాడని తెలియడంతో.. దేశవ్యాప్తంగా ఉత్సాహం నెలకొంది. భారత గగన్‌యాన్ కార్యక్రమానికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రధానితో భేటీలో శుభాన్షు శుక్లా అంతరిక్షంలో తన అనుభవాలను, పరిశోధనల విషయాలను వివరించనున్నట్లు సమాచారం.అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన శుభాన్షు శుక్లా స్వదేశానికి వచ్చి తన అనుభవాలను దేశ ప్రజలతో పంచుకోనున్నారు. ఆగస్టు 18వ తేదీ సోమవారం రోజు ప్రధాని మోదీని కలిసిన తర్వాత.. ఆగస్టు 23వ తేదీన జరగబోయే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలలో కూడా పాల్గొననున్నారు. ఈ వేడుకలలో ఆయన ప్రసంగం దేశంలోని యువతలో అంతరిక్ష రంగంపై మరింత ఆసక్తిని పెంచుతుందని ఆశిస్తున్నారు. శుక్లాతో పాటు మరో వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా ఇదే తరహా శిక్షణ పొందారు. భవిష్యత్తులో గగన్‌యాన్ మిషన్‌లో వీరిద్దరూ కీలక పాత్ర పోషించనున్నారు.

ముఖ్యంగా శుభాన్షు శుక్లా 18 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్నారు. ఈ సమయంలో ఆయన అంతరిక్షంలో వ్యోమగాముల ఆరోగ్యం, సూక్ష్మ గురుత్వాకర్షణకు శరీరం ఎలా అనుగుణంగా మారుతుంది, అలాగే వ్యోమనౌక నిర్వహణ, మిషన్ అనంతర పునరావాసం వంటి అంశాలపై అనేక ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాల నుంచి లభించిన సమాచారం గగన్‌యాన్ మిషన్‌కు చాలా కీలకం కాబోతున్నాయి. ప్రధానమంత్రి మోదీతో జరిగే సమావేశంలో శుక్లా ఈ వివరాలను పంచుకోనున్నారు.అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడు రాకేష్ శర్మ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. మరోవైపు భారత్‌కు చెందిన సొంత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపించడానికి ఇస్రో సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో శుక్లా అనుభవాలు శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగపడతాయి. ఆయన తన శిక్షణ, అంతరిక్ష కేంద్రంలో గడిపిన సమయాన్ని ఒక హ్యాండ్‌బుక్‌గా రూపొందిస్తు న్నారు. ఇది భవిష్యత్తులో గగన్‌యాన్‌లో పాల్గొనే వ్యోమగాములకు ఒక మార్గదర్శిగా నిలుస్తుంది.

# రేషన్ కార్డు దగ్గరి నుంచి బస్ టికెట్ల వరకు.. వాట్సాప్‌లోనే 50 రకాల సేవలు, మెటాతో ఒప్పందం



**న్యూఢిల్లీ-నవభూమి:** పస్తుత డిజిటల్ యుగంలో అన్ని పనులు అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌తోనే చేసుకునే వీలు కలుగుతోంది. మనకు ఏది కావాలన్నా.. ప్రపంచంలో ఏ మూలన ఉన్నా.. ఒక్క క్లిక్‌తో అన్ని సేవలను పొందే అవకాశం ఉంది. ఇక ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ ఆఫీసులకు తిరగాల్సిన పని లేకుండా.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డు దగ్గరి నుంచి మొదలుపెడితే.. ఆర్టీసీ బస్ టికెట్ల వరకు అన్ని సేవలను వాట్సాప్‌లోనే అందించాలని నిర్ణయం తీసుకుంది. తొలి విడతలో భాగంగా మొత్తం 50 రకాల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం వాట్సాప్ మాతృసంస్థ అయిన మెటాతో తమిళనాడులోని డీఎంకే సర్కార్ ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రానున్న 3 నెలల్లో ఈ వాట్సాప్ సేవలు తమిళనాడు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించే సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రేషన్ కార్డు నుంచి బస్ టిక్కెట్ల వరకు తొలి దశలో 50 సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటాతో తమిళనాడు ప్రభుత్వం తాజాగా ఒక కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇంగ్లీష్‌తోపాటు తమిళ భాషల్లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని ఉపయోగించుకుని.. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించనున్నారు. ప్రభుత్వం నుంచి ఏ రకమైన సర్వీసు కావాలో దానికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను వాట్సాప్‌లో అప్‌లోడ్ చేసి.. దానికి సంబంధించిన ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఆ దరఖాస్తును ప్రభుత్వ అధికారులు పరిశీలించి.. నిర్ణీత సమయంలో దానికి పరిష్కారాన్ని అందిస్తారు. దీనివల్ల ప్రజలు.. ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని తప్పనుందని తమిళనాడు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.అయితే తమిళనాడులో ఈ వాట్సాప్ సేవలు వచ్చే 3 నెలల్లో ప్రారంభించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆ రాష్ట్ర మంత్రి పళనివేల్ త్యాగరాజన్ ఈ విషయాన్ని చెప్పారు. ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా మెటా సంస్థతో తమిళనాడు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇక వాట్సాప్ సర్వీసుల నేపథ్యంలో ప్రజల సెక్యూరిటీ పరంగా ఓటీపీతో పాటు మరికొన్ని చర్యలను చేపట్టనున్నారు.ఇక ఈ వాట్సాప్ ద్వారా తమిళనాడు ప్రజలు.. రేషన్ కార్డు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు, వాణిజ్య అనుమతులు పొందడం, బస్ టికెట్ల రిజర్వేషన్, రేషన్ కార్డుల్లో అడ్రస్ మార్పులు, ఆదాయ ధృవపత్రం, ఫస్ట్‌గ్రేడ్ డిగ్రీ సర్టిఫికెట్, మెట్రో వాటర్ బిల్లు చెల్లింపులు, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులు, డ్రైనేజీ పన్ను చెల్లింపులు.. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను తొలగించడం, చేర్చడం వంటి సుమారు 50 సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సేవలు విజయవంతంగా ప్రజలకు అందితే.. ఆ తర్వాత మరిన్ని సేవలను కూడా ప్రవేశపెట్టేలా తమిళనాడు ఆన్‌లైన్ సేవల విభాగం కీలక చర్యలు తీసుకుంటోంది.తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ-సేవా కేంద్రాల ద్వారా లభించే 35,843 సేవలను వాట్సాప్ ద్వారానే ప్రజలకు అందించేలా స్టాలిన్ ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ సరికొత్త ప్రయత్నం వల్ల.. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వాట్సాప్‌లో ఏ సమయంలోనైనా.. ఎలాంటి సేవనైనా సులభంగా పొందవచ్చని చెబుతున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా.. అనేక రకాల సేవలను ప్రజలుక సులభంగా అందిస్తోంది.

# జమ్మూ కాశ్మీర్ క్లౌడ్‌బరస్ట్‌లో 60 దాటిన మృతులు..



**జమ్మూ -నవభూమి:** జమ్మూ కాశ్మీర్ కొండల్లో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ పదుల సంఖ్యలో ప్రాణాలను బలితీసుకున్న సంగతి తెలిసిందే.. కిష్త్వార్ జిల్లాలోని మచైల్ మాతా దేవి మార్గంలో వెళ్తున్న యాత్రికులపై ఆకస్మిక వరదలు విరుచుకుపడ్డాయి. ఈ ఘటనలో క్రమ క్రమంగా మరణాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు ఈ ప్రకృతి ప్రకోపంలో చనిపోయిన వారి సంఖ్య 60 దాటినట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. మరో 100 మందికిపైగా గాయాలపాలై నట్లు తెలిపారు. ఇక ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో దాదాపు 1200 మంది ఉన్నారని స్థానికులు ఇచ్చిన సమాచారంతో అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో వందల మంది ఆ వరదల్లో కొట్టుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆకస్మిక వరదల్లో గల్లంతైన వారిని గుర్తించేందుకు.. రెండోరోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేసి.. క్లౌడ్ బరస్ట్ పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు వెల్లడించారు. ఇక మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని.. పేర్కొంటున్నారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ మరింత వేగంగా చేసేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకున్నాయి. అయితే అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితుల కారణంగా హెలికాప్టర్లను రంగంలోకి దించడం వీలు పడటం లేదని అధికారులు వెల్లడించారు.జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు లభ్యమైన 60కి పైగా మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు స్పష్టం చేశారు. గురువారం జమ్మూ కాశ్మీర్ కిష్త్వార్ జిల్లాలోని మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు.. నది దాటుతుండగా.. ఒక్కసారిగా క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకుంది.దీంతో ఆకస్మిక వరదలకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. నదికి ఇరువైపులా ఉన్న బిల్డింగ్‌లు, దుకాణాలు కుప్పకూలిపోయాయి. ఇక క్లౌడ్ బరస్ట్ కారణంగా మచైల్ మాతా దేవి యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# పనిచేయని మరో 7 గేట్లు.. తుంగభద్ర డ్యామ్‌కు పొంచిఉన్న ముప్పు..



**బెంగళూరు-నవభూమి:** కర్ణాటక హొస్పేటలోని తుంగభద్ర జలాశయం మరోసారి ప్రమాదపు టంచున నిలిచింది. గతేడాది ఇదే నెలలో వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకోపోయిన విషయం తెలిసిందే. దీంతో దానిని స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తాజాగా జలాశయంలోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు పనిచేయడం లేదని తేలింది. దీంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్యామ్ భద్రతపై సర్వత్రా ఆందోళన నెలకొన్నది.

గతేడాది ఆగస్టు 10న వచ్చిన వరదలకు డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో కన్నయ్యనాయుడు సలహాతో స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్తగేటు తయారు చేసినప్పటికీ ఈ ఏడాది ముందస్తు వరదలతో ఆ గేటును అమర్చలేకపోయారు. కాగా, జలాశయానికి ఉన్న మొత్తం గేట్ల కాలపరిమితి దాటిపోయిందని, అన్నిటినీ మార్చాల్సిందేనని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశయం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే మరో ఏడు గేట్లు (4, 11, 18, 20, 24, 27, 28) ప్రమాదంలో ఉన్నాయని అధికారులు గుర్తించారు. దీంతో ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజినీర్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 4వ గేటునూ ఓ అడుగుదాకా ఎత్తవచ్చు, తరువాత అదీ మొరాయించే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు.

# హెల్త్‌కేర్ కోర్సులు ఆన్‌లైన్‌లో వద్దు.. వర్సిటీలకు యూజీసీ ఆదేశం




**న్యూఢిల్లీ-నవభూమి:** అలైడ్, హెల్త్‌కేర్ ప్రోగ్రామ్స్‌ను ఆన్‌లైన్ పద్ధతిలో ఆఫర్ చేయరాదని ఉన్నత విద్యా సంస్థలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాలిచ్చింది. %నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ చట్టం, 2021 పరిధిలోకి వచ్చే కోర్సులను 2025 జూలై-ఆగస్టు అకడమిక్ సెషన్ నుంచి ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ లేదా ఆన్‌లైన్ మోడ్‌లో ఆఫర్ చేయవద్దని తెలిపింది. స్పెషలైజేషన్‌గా సైకాలజీని కూడా ఆఫర్ చేయరాదని స్పష్టం చేసింది. గర్భిణులు పారాసిటమాల్ వాడితే పిల్లలకు ఆటిజం ముప్పు! గర్భిణులు పారాసిటమాల్ వాడితే వారి పిల్లలకు ఆటిజం, అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ వంటి నాడీ సంబంధ వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని తాజా అధ్యయనం హెచ్చరించింది.

# గర్భిణులు పారాసిటమాల్ వాడితే పిల్లలకు ఆటిజం ముప్పు!



**న్యూఢిల్లీ-నవభూమి:** గర్భిణులు పారాసిటమాల్ వాడితే వారి పిల్లలకు ఆటిజం, అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ వంటి నాడీ సంబంధ వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని తాజా అధ్యయనం హెచ్చరించింది. అసెటమినోఫిన్‌గా పిలిచే ఈ మందులను గర్భంతో ఉన్నప్పుడు తలనొప్పి, జ్వరం, నొప్పులను తగ్గించుకోవడానికి సురక్షితమని భావిస్తారు. అమెరికాలో గల మౌంట్ సినాయ్‌లోని ఇకాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు వివిధ దేశాలకు చెందిన లక్ష మందికి పైగా ప్రజలు పాల్గొన్న 46 అధ్యయనాలను విశ్లేషించి తాజా విషయాన్ని వెల్లడించారు. పారాసిటమాల్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నందున.. ప్రమాదంలో స్వల్ప పెరుగుదల కూడా ప్రజారోగ్యానికి పెద్ద చిక్కులను కలిగించవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.మావి అవరోధాన్ని దాటే సామర్థ్యం గలదిగా పేరున్న పారాసిటమాల్ ఆక్సీకరణ ఒత్తిడిని ప్రేరేపిస్తుందని, హార్మోన్లకు అంతరాయం కలిగిస్తుందని, ఎపిజెనిటిక్(జన్యు పరివర్తన ఫలితంగా గమనించదగ్గ లక్షణాలు) మార్పులకు కారణమవుతుందని.. ఇది పిండం మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగించవచ్చని పరిశోధకులు తెలిపారు. పారాసిటమాల్ వాడకం నాడీ అభివృద్ధి లోపాలకు కారణమని తమ అధ్యయనం చూపించలేకపోయినా.. అందుకు సంబంధించిన అంశాలను బలపరుస్తున్నదని వారు చెప్పారు.

## కస్టడీ విధించడంతో.. కోర్టు బిల్డింగ్ పైనుంచి దూకిన బాలిక



న్యూఢిల్లీ-నవభూమి:ఒక బాలికను కేర్ హోమ్ కస్టడీకి అప్పగించాలని కోర్టు ఆదేశించింది. కలత చెందిన ఆ బాలిక కోర్టు బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. గాయపడిన ఆమెను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఈ సంఘటన జరిగింది. భార్య మరో పెళ్లి చేసుకోవడంతో 15 ఏళ్ల కుమార్తెను తనకు అప్పగించాలని కోరుతూ ఒక వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశాడు.కాగా, బుధవారం ఈ కేసు విచారణ సందర్భంగా 15 ఏళ్ల బాలికను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. అయితే తల్లిదండ్రులిద్దరితో కాకుండా అమ్మమ్మతో కలిసి జీవించాలన్న కోరికను ఆ బాలిక వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆ బాలిక మానసిక పరిస్థితిని తెలుసుకునేందుకు కేర్ హోమ్‌లో ఉంచాలని హైకోర్టు ఆదేశించింది.మరోవైపు కేర్ హోమ్ కస్టడీకి అప్పగించాలన్న కోర్టు ఆదేశంపై ఆ బాలిక కలత చెందింది. మద్రాసు హైకోర్టు మొదటి అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. అయితే పోలీసులు, కోర్టు సిబ్బంది ఆమెను రక్షించారు. గాయపడిన ఆ బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైకోర్టు ఆవరణలో కలకలం రేపిన ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదివాసీలు ముమ్మాటికీ హిందువులే

భారతదేశం అనేక సంస్కృతీ సంప్రదాయాలకు, అనేక మత విశ్వాసాలకు నిలయంగా నిలిచింది. ఈ దేశం ప్రత్యేకత ఏమిటంటే భిన్నత్వంలోనూ ఒక ఏకత్వం కొనసాగుతూనే ఉండటం. వందలాది జాతులు, భాషలు, ఆచారాలు ఉన్నా ఈ దేశం ఒకే జీవన విధానంలో నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివాసీల మతపరమైన గుర్తింపు ప్రశ్న ఎప్పటికప్పుడు చర్చనీయాంశమవుతూ వస్తోంది. ఆదివాసీలు హిందువులా? లేదా ప్రత్యేక మతానికి చెందినవారా? అనే ప్రశ్నకు చరిత్ర, సంస్కృతి, ధర్మం, సామాజిక శాస్త్రం అన్న దానినీ ఆధారంగా చేసుకుని పరిశీలించినప్పుడు ఒకే సమాధానం స్పష్టమవుతుంది ఆదివాసీలు ముమ్మాటికీ హిందువులే.ఆదివాసీలు ప్రాచీన కాలం నుంచి భారత సమాజంలో విడదీయరాని భాగం. వేదకాలం నాటి సాహిత్యంలోనే అరణ్య జీవనం, ప్రకృతి ఆరాధన, వనదేవతల పూజల గురించి విస్తృతమైన ప్రస్తావనలు ఉన్నాయి. వేదాలలో "అరణ్యాని" అనే దేవతను అటవీ ప్రాంతాల ప్రతిరూపంగా పూజించారు. ఇది అటవీ నివాసులు, వనవాసులు సమాజంలో ఒక సాంస్కృతిక వర్గంగా ఉన్నారని సూచిస్తోంది. వేద మంత్రాలలో పంచభూతాల ఆరాధన కనిపిస్తుంది భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం అన్నీ దేవతలుగా పూజింపబడ్డాయి. ఆదివాసీలు నేటికీ ఇలాగే ప్రకృతిని దేవతగా పూజిస్తారు. వారి దేవాలయాలు అనేవి పెద్ద పెద్ద గోపురాలుగా ఉండవు, కానీ చెట్లు, రాళ్లు, నదులు, కొండలు వారికే దేవతలు. ఇది హిందూ ధర్మానికి ఉన్న అసలు సారం.భారతీయ ఇతిహాసాల్లో ఆదివాసీల పాత్ర ఎంత ముఖ్యమో చూస్తే హిందూ సమాజంలో వారి స్థానం తేటతెల్లమవుతుంది. రామాయణంలో శబరి అనే గిరిజన భక్తురాలు రాముడిని తన అరణ్యంలో ఆతిథ్యం ఇచ్చి ఆప్యాయంగా తన పండ్లను సమర్పించింది. రాముడు ఆ పండ్లు తిన్న ఘట్టం భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచింది. నిషాదరాజు గుహుడు రాముడి అత్యంత మిత్రుడిగా ఉండి అతని అరణ్యవాసంలో తోడుగా నిలిచాడు. మహాభారతంలో హిడింబి, గటోత్కచుడు, ఎకలవ్యుడు వంటి ఆదివాసీ పాత్రలు కీలకంగా ఉన్నాయి. వీటన్నింటి ద్వారా గిరిజనులు హిందూ మతానికి వెలుపల కాదని, హిందూ సమాజంలో అంతర్భాగమని స్పష్టమవుతుంది.మధ్యయుగ కాలంలో ఆదివాసీల రాజ్యాలు హిందూ ధార్మిక నిర్మాణంతో ముడిపడి ఉన్నాయనే సాక్ష్యాలు లభిస్తున్నాయి. గోండు రాజులు, భిల్ నాయకులు, కోల తెగ నాయకులు తమ రాజ్యాల్లో ఆలయాలు నిర్మించి హిందూ దేవతల ఆరాధనకు ప్రాధాన్యం ఇచ్చారు. 17వ శతాబ్దంలో గోండు రాజు హృదయా షా నిర్మించిన దేవాలయాలు నేటికీ కనిపిస్తాయి. ఈ రాజులు హిందూ రాజులతో సంబంధాలు ఏర్పరచుకోవడమే కాక, వారి ఆచారాలను ప్రోత్సహించారు. ఇది ఆదివాసీలు హిందూ మతానికి వెలుపల కాకుండా, దానిలో భాగమని చూపుతుంది.ఆదివాసీల పండుగలు, ఆచారాలు చూస్తే అవి పూర్తిగా హిందూ సంప్రదాయాలతో కలిసిపోయి ఉన్నాయని అర్థమవుతుంది. మహారాష్ట్రలోని వార్లీ తెగ గణేశ్ చతుర్థిని తమ సాంప్రదాయ నృత్యాలు, పాటలతో జరుపుకుంటుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ దసరా ప్రపంచప్రసిద్ధి పొందిన పండుగ. ఇది 15వ శతాబ్దం నుండే కొనసాగుతోంది. ఒడిశా, జార?ండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని అనేక ఆదివాసీ తెగలు దుర్గాపూజలు, శివారాధనలో పాలుపంచుకుంటాయి. పితృదేవతల పూజ, నాగ దేవతల ఆరాధన, భూమి పూజ, సూర్య నమస్కారాలు వంటి ఆచారాలు హిందూ మతంలోనూ ఆదివాసీ సంప్రదాయాల్లోనూ ఒకే విధంగా ఉన్నాయి. ప్రకృతి పూజ అనేది హిందూ మతానికి మూలంబీ అదే ఆదివాసీల విశ్వాసానికి కూడా మూలం.అయితే ఆదివాసీలను హిందూ మతం నుండి వేరు చేయాలనే ప్రయత్నం మొదలైంది బ్రిటిష్ వలస పాలనలో. బ్రిటిష్ పాలకులు "డివైడ్ అండ్ రూల్" విధానాన్ని అనుసరించి, ఆదివాసీలను ప్రత్యేక మతంగా వర్గీకరించడం మొదలుపెట్టారు. 19వ శతాబ్దపు జనాభా గణనల్లో వారిని "అనిమిస్టులు" లేదా "ట్రైబల్ రిలీజియన్" అని పేర్కొన్నారు. దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటంటే ఆదివాసీలను హిందూ సమాజం నుండి వేరు చేసి, మిషనరీ కార్యకలాపాలకు మార్గం సుగమం చేయడం. ఆ కాలంలోనే అనేక ఆదివాసీ ప్రాంతాల్లో క్రైస్తవ మత మార్పిడులు జరిగాయి. ఈ కుట్రలో భాగంగానే ఆదివాసీలకు ప్రత్యేక మత గుర్తింపు కల్పించాలని వలస పాలకులు ప్రయత్నించారు.ఆధునిక కాలంలో ఈ కుట్రకు సాంస్కృతిక మార్క్సిజం కొత్త రూపాన్ని ఇచ్చింది. మార్క్సిస్టు ఆలోచనల్లో సంస్కృతి, మతం, కుటుంబం అన్నీ ఆధిపత్య వర్గాల అణచివేత సాధనాలుగా చూపబడతాయి. భారతదేశంలో ఈ దృక్పథం హిందూ మతాన్ని కులవ్యవస్థకు, పితృస్వామ్యానికి, వివక్షకు మూలం అని దూషించింది. ఈ క్రమంలో ఆదివాసీలను హిందూ సమాజం నుండి వేరు చేయాలనే భావన బలంగా ప్రచారం చేయబడింది. కొన్ని విదేశీ నిధులతో నడిచే ప్రభుత్వేతర సంస్థలు కూడా ఈ ప్రయత్నంలో భాగమయ్యాయి. వీరి లక్ష్యం ఆదివాసీలను హిందూ సమాజం నుండి వేరు చేసి, వారిని బలహీన వర్గాలుగా మార్చి మత మార్పిడులకు దారితీయడం.అయితే ఆదివాసీలు హిందువులే అన్న వాదనకు చట్టపరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం సిక్కులు, బౌద్ధులు, జైనులు హిందూ మత పరిధిలోకి వస్తారు అని స్పష్టంగా పేర్కొనబడింది. సుప్రీంకోర్టు తీర్పులలో కూడా హిందూ మతం ఒకే సిద్ధాంతం కాకుండా, అనేక ఆచారాలను, సంప్రదాయాలను కలిపి ఉన్న జీవన విధానం అని చెప్పబడింది. ఈ నేపథ్యంలో ఆదివాసీల ఆచారాలు, సంప్రదాయాలు హిందూ మత పరిధిలోకి రావడం సహజం.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) వంటి సంస్థలు ఆదివాసీలను హిందూ సమాజంలో అంతర్భాగంగా గుర్తించి, వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి కృషి చేశాయి. 1952లో స్థాపించబడిన వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆదివాసీల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తూనే వారిని హిందూ ధార్మిక వ్యవస్థలో ఏకీకృతం చేయడానికి పాటుపడింది. హిందూ మతం ఒకే ఒక దృఢమైన సిద్ధాంతం కాకుండా, విభిన్న సంప్రదాయాలను, ఆచారాలను, విశ్వాసాలను కలుపుకుంటూ వచ్చిన జీవన విధానం. అందువల్ల ఆదివాసీల ప్రత్యేకతను గౌరవిస్తూనే వారిని హిందూ సమాజం నుండి వేరుచూడటం చారిత్రకంగా, సాంస్కృతికంగా, సామాజికంగా సరైంది కాదు.ఆదివాసీలు తమ స్వంత ప్రత్యేకతను కలిగి ఉన్నారు. వారి జానపద గీతాలు, నృత్యాలు, జీవన శైలి ప్రత్యేకమైనవి. కానీ ఈ ప్రత్యేకత వారిని హిందూ మతం నుండి వేరు చేయదు. హిందూ మతం అనేది సహజసిద్ధమైన విస్తారమైన ఆవరణ, ఇందులో వేర్వేరు సంప్రదాయాలు, స్థానిక ఆచారాలు అంతర్భాగం అవుతాయి. ద్రావిడులు, ఆర్యులు, గిరిజనులు, నాగరికులు అందరూ కలిసే ఈ సంస్కృతిని నిర్మించారు. అందుకే ఆదివాసీలు హిందువులే అని చెప్పడం కేవలం వాదన కాదు, అది చారిత్రక సత్యం.

## అమెరికా సుంకాల ప్రభావం - ఆర్థిక సంక్షోభమా? అవకాశమా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సుంకాల పెంపు నిర్ణయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా, భారతదేశం సహా పలు దేశాల ఎగుమతులను గణనీయంగా ప్రభావితం చేస్తోంది. మన దేశం నుంచి అమెరికాకు జరుగుతున్న ఎగుమతులపై విధించిన 25 శాతం సుంకాలు, త్వరలో అమల్లోకి రానున్న మరో 25 శాతం పెంపు ఆర్థిక రంగాల్లో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా వస్త్ర, ఆభరణాల రంగాలు, ఔషధాలు, ఐటీ రంగం వంటి ప్రధాన ఎగుమతి ఆధారిత రంగాలపై ఈ ప్రభావం ఎలా ఉంటుందో అన్నది పరిశీలనీయమైన అంశం. మొత్తం మీద మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే 8,500 కోట్ల డాలర్ల (రూ.7.1 లక్షల కోట్లు) ఎగుమతులు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. తెలంగాణలాంటి రాష్ట్రాలు ఈ పరిణామాల దెబ్బను తట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.భారతీయ వస్త్ర, ఆభరణాల రంగాలు సుంకాల ప్రభావానికి అత్యంత సులభంగా గురయ్యే విభాగాలుగా నిలిచాయి. అధిక సుంకాలు విధించబడితే అమెరికాలో వీటి ధరలు పెరిగి, సహజంగానే డిమాండ్ తగ్గుతుంది. డిమాండ్ తగ్గుదలతో ఉత్పత్తి తగ్గిపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం సహజం. వస్త్ర పరిశ్రమలో కోట్లాది మంది కార్మికులు ఆధారపడి ఉండగా, అమెరికా మార్కెట్‌లో మన వస్త్రాలకు లభించే డిమాండ్ తగ్గితే ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తడం ఖాయం. అదే సమయంలో ఆభరణాల రంగం కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమెరికాపై ఆధారపడినంత మేరకు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

ఔషధ రంగం విషయానికి వస్తే, భారత్ ప్రపంచ జనరిక్ మార్కెట్‌లో అగ్రగామి. 2023లోనే మన దేశం నుంచి 2,700 కోట్ల డాలర్ల (రూ. 2.2 లక్షల కోట్ల) విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. ఇందులో అమెరికా వాటా గణనీయమైనదే. అయితే ఔషధ రంగానికి ప్రత్యేకత ఏమిటంటే, మన ఉత్పత్తులను ఇతర మార్కెట్లకు మళ్లించే అవకాశం ఉండటం. యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియా పసిఫిక్ దేశాల్లో ఔషధాల డిమాండ్ పెరుగుతుండటంతో అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతవరకు తట్టుకోవచ్చు. ముఖ్యంగా హైదరాబాద్, తెలంగాణ ఆధారిత ఫార్మా పరిశ్రమలు దీనికి ఉదాహరణ. రాష్ట్రం నుంచి 2024లోనే దాదాపు రూ. 3.9 లక్షల కోట్ల విలువైన ఔషధ ఎగుమతులు జరిగాయి. ఇందులో అమెరికా వాటా సుమారు రూ. 85,000 కోట్లు. కాబట్టి సుంకాల పెంపు మొదటి దెబ్బ ఈ రంగానికే తగలవచ్చు. అయితే, భారత ఔషధాలను అమెరికా స్థానికంగా ఉత్పత్తి చేయాలంటే ఆరు రెట్లు అధిక ఖర్చు అవుతుంది. అంతేకాదు, ఉత్పత్తి ప్రారంభించడానికి కనీసం మూడు నుంచి ఐదు సంవత్సరాలు పడుతుంది. ఈ లోటు సమయంలో భారతీయ జనరిక్ ఔషధాలు పోటీదారులకన్నా చవకగా లభిస్తాయి. కాబట్టి అమెరికా వినియోగదారులే బాదుడుకు గురయ్యే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రం ఈ పరిస్థితుల్లో ఒక ముఖ్య కేంద్రంగా నిలుస్తుంది. ఫార్మా రంగం మాత్రమే కాకుండా ఐటీ రంగంలో కూడా రాష్ట్రం ముందుంది. 2024%-%25లో రాష్ట్రం నుంచి ఐటీ ఎగుమతులు రూ. 3 లక్షల కోట్లు దాటాయి. ఇది క్రితంతో పోలిస్తే 12 శాతం పెరుగుదల. ఈ రంగంలో 9.5 లక్షల మంది వృత్తి నిపుణులు పనిచేస్తున్నారు. సర్వీస్ రంగానికి ఇప్పటివరకు అమెరికా సుంకాల బెడద తగలకపోవడం ఒక అదృష్టం. దాదాపు రూ. 4.5 లక్షల కోట్ల ఎగుమతుల్లో ఐటీ సేవల వాటా రూ. 3 లక్షల కోట్లు కావడం వల్ల, ఈ రంగం మొత్తం ఆర్థిక ప్రభావాన్ని కొంతమేర సమతుల్యం చేసే అవకాశం ఉంది.అయితే, ఎగుమతుల మళ్లింపు ఒక దీర్ఘకాల వ్యూహం కావాలి. ఒకే మార్కెట్‌పై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో ప్రస్తుత పరిణామాలు తెలియజేశాయి. వాణిజ్యం నిలకడగా ఉండాలంటే సానుకూల వాణిజ్య ఒప్పందాలున్న ప్రాంతాలవైపు దృష్టి పెట్టాలి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కొత్త అవకాశాలను అందిస్తున్నాయి. ఈ మార్కెట్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎగుమతి రంగం అమెరికా ఆధారాన్ని తగ్గించుకోవచ్చు.

మరో ముఖ్య అంశం అమెరికా సుంకాల పెంపు దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. భారతదేశం నుంచి దిగుమతి అయ్యే ఔషధాలు, ఐటీ సేవలు, వస్త్రాలు, ఆభరణాలు అమెరికా వినియోగదారుల అవసరాలకు తగ్గట్లుగా చవకగా అందుబాటులో ఉంటాయి. వీటిపై అధిక సుంకాలు విధిస్తే, అక్కడి వినియోగదారులపై ధరల భారం పడుతుంది. ఇది అంతర్గత ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. అమెరికా పరిశ్రమలు తక్షణ లాభం పొందవచ్చేమో కానీ, ప్రజల వినియోగ వ్యయం పెరగడం వలన మొత్తం ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి ఏర్పడుతుంది.సిప్లా, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ వంటి భారతీయ ఫార్మా దిగ్గజాలు అమెరికాలోనే వందలాది జనరిక్ ఔషధాలను సరఫరా చేస్తున్నాయి. వీటి పేటెంట్ గడువు ముగియడంతో అమెరికా రోగులకు తక్కువ ధరలలో చికిత్స అందుతోంది. ఇలాంటి ఔషధాలను అమెరికా స్వదేశీగా తయారు చేస్తే ఖర్చులు పెరిగి, ప్రజల ఆరోగ్య ఖర్చులు భారమవుతాయి. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలు స్వల్పకాలంలో భారతీయ ఎగుమతులకు ఇబ్బందులు కలిగించినప్పటికీ, దీర్ఘకాలంలో మనకే అనుకూల పరిస్థితులు రావచ్చు.భారతదేశం ఈ సవాళ్లను అధిగమించాలంటే, వ్యూహాత్మకంగా కొత్త మార్కెట్లను వెతకడం, దేశీయ డిమాండ్‌ను పెంపొందించడం, పరిశోధన-ఆవిష్కరణలపై దృష్టి పెట్టడం అవసరం. ఫార్మా, ఐటీ రంగాలు మనకు బలమైన ఆధారం. వస్త్ర, ఆభరణాల రంగాలు కొత్త మార్కెట్లలో అవకాశాలను అన్వేషించాలి. సేవారంగం వృద్ధి చెందుతున్నందున ఇది మొత్తం ఎగుమతి రంగానికి రక్షణ కవచంలా మారవచ్చు.మొత్తం మీద అమెరికా సుంకాల ప్రభావం మన ఎగుమతులపై అనిశ్చితి మబ్బులు కమ్మినప్పటికీ, దీర్ఘకాలంలో ఇది మనకు కొత్త అవకాశాలను తెరుస్తుంది. ఒక్క అమెరికాపైనే ఆధారపడకుండా వాణిజ్యాన్ని విస్తరించుకునే అవకాశం ఇది. తక్షణ నష్టాలను తట్టుకోవాల్సి వచ్చినా, దీని ద్వారా భారత్ ఆర్థిక వ్యవస్థ మరింత బలంగా, విభిన్న మార్కెట్లపై నిలబడే స్థితికి చేరుకోవచ్చు.ట్రంప్ సుంకాలు మన ఎగుమతులపై ఒత్తిడి తెచ్చినా, అది శాశ్వత సంక్షోభం కాదు. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు, మార్కెట్ విస్తరణ, దేశీయ ఉత్పత్తి పెంపు ద్వారా భారత్ దీన్ని అధిగమించగలదు. అమెరికా వినియోగదారులే అధిక ధరల భారాన్ని భరించాల్సి వస్తుందనే వాస్తవం, చివరికి ఈ నిర్ణయాలు తిరిగి అమెరికాకే భారం కావచ్చు. కాబట్టి ఇది నష్టం మాత్రమే కాదు, మనకు ఆర్థిక అవకాశాలను గుర్తించి సద్వినియోగం చేసుకోవాల్సిన సమయం కూడా.

# ఉనికి కోల్పోతున్న తెలంగాణ ప్రజలు



(నిన్నటి సంచిక తరువాయి) గ్రామాలలో వారికున్న చిన్న చిన్న వ్యవసాయలు చేసుకోవ దానికి కూడా సరైన సౌకర్యాలు లేక రైతులు వలసలు పోతున్నారు . యువతరంకు సరైన ఉపాధి లేక ప్రభుత్వాలు ప్రకటించే ఉచితలా చుట్టూ తిరిగి మద్యానికి బానిస అవుతున్నారు .కాని ప్రతి వ్యాపార రంగంలో ప్రతి గ్రామాల వరకు తెలంగాణ ఎతరులది వ్యాపారం అయిపోయింది .

**బంగారం నుండి మొదలుకొని కిరాణా షాపులన్నీ కూడా మార్వాడీలవే**

హైదరాబాదు నగరం గ్రామాలు పట్టణాల్లో గ్రామ గ్రామాన గల్లీ గల్లీలో కిరాణా షాపులన్నీ కూడా మార్వాడీలవే . ప్రతి కాలనీలో మిఠాయి షాపులు వారివే స్థానికుల కంటే ఎక్కువ బయటి వారివే కిరాణా వ్యాపారం హైదరాబాద్ నగరం బేగంబజార్ నుండి తీసుకొని గల్లీ గల్లీ వరకు కిరాణా మొత్తం కూడా వారి చేతుల్లోనే ఉంది. హైదరాబాద్ నగరంలో గల్లి గల్లి లో జిలేబి మిఠాయి దుకాణాలు, పానీ పూరి , మొబైల్ రిపేర్ షాప్ లు , పాన్ బ్రోకర్లు , వడ్డీ వ్యాపారస్తులుగా చలామణి అవుతున్నారు, బట్టల షాపులు , రెడీమేడ్ గార్మెంట్స్, గ్రాసరీ ఉప్పులో పప్పులు హోల్సేల్ నుండి కిరాణా వరకు అన్ని మార్వాడి గుజరాతి చేతుల్లోనే నడుస్తున్నాయి .

**సిమెంటు హార్డ్వేర్ భవన నిర్మాణ పనిముట్లు మార్వాడీలవే**

శరవేగంగా పెరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భవన నిర్మాణాల్లో ఉపయోగపడే ప్రతి వ్యాపారం మార్వాడీలదే ప్రధానంగా సిమెంట్ , సానిటరీ, ఎలక్ట్రికల్, హార్డ్వేర్ వ్యాపారం మొత్తం తెలంగాణలకు సంబంధం లేని బయటి వారిదే . భవన నిర్మాణ కార్మికులు కూడా బయటి వారే . పాన్ బ్రోకర్లు వడ్డీ వ్యాపారస్తులు అందరూ మార్వాడీలే

సికింద్రాబాద్ లో ఎక్కడైతే దళిత యువకుని మార్వాడీలు కులం పేరుతో దూషించి కొట్టారో పాట్ మార్కెట్లో మార్వాడీలదే పెత్తనం . పాట్ మార్కెట్ అంటే సికింద్రాబాద్ మొండా మార్కెట్ వెనుక భాగంలో మట్టి పాత్రలు కుండలు అమ్ముకునే బస్తీలుగా ఉండేవి అందుకే దాని పేరు పాట్ మార్కెట్ గా నేటికీ పిలవబడుతుంది అక్కడ గుజరాతి మార్వాడి లదే మెజారిటీ పెద్దతనం అది అందరూ ఒప్పుకోవలసిన సత్యం . అందుకే దాడి చేశారు.

**నిర్వీర్యమైపోతున్న తెలంగాణ యువత**

తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో వనరులు ఎన్ని ఉన్నా స్థానికులకు అందుబాటులో రావటం లేదు . దీనికి ప్రధాన కారణం తెలంగాణలోని రాజకీయ నాయకులు ఉద్యోగాలు మేధావులు పట్టించుకోకపోవడమే. ఎక్కడి ప్రాంతం వారు అక్కడి వారి కోసం కొట్లాడి పనిచేస్తున్న సంఘటన మనకు తెలుసు కానీ తెలంగాణ నాయకులు మాత్రం యువత పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారనే చెప్పవచ్చు . ఒకవైపు చదువు లేవు , చదువుకున్న గా వారికి ఉద్యోగాలు, ఉపాధి లేదు వారిని సరియైన మార్గంలో పెట్టడానికి ప్రభుత్వాలు నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు . ఉన్న ఊరు వదలలేక అవకాశాలు లేక తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో యువతరం నిర్వీర్యమైపోతుంది.

**తెలంగాణ రైతులు ఆందోళన**

తెలంగాణ ప్రాంతం దక్కన్ పీఠభూమి కావడంతో సరైన నీటి సౌకర్యం లేదు తెలంగాణ మీదుగానే కుడిపక్క కృష్ణ ఎడమ పక్క గోదావరి నదులు ప్రవహిస్తున్న భూములన్ని ఎడారులు గా మారిపోయినాయి. అందుకే తెలంగాణ ఒక కవి నాగేటి సాలల్లో నా తెలంగాణ నా తెలంగాణ అనే పాట కూడా రాశారు .




తెలంగాణలో వరి ధాన్యం ఎక్కువ పడుతుందని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ ఎంతమంది రైతులు పండిస్తున్నారు . ఒక్కొక్క కుటుంబానికి ఎంత భూమి ఉంది పంటలు పండించడానికి సరియైన వసతులు ఉన్నాయా లేవా అని ఎవరు కూడా పట్టించుకోవటం లేదు. హైదరాబాదు నగరానికి ప్రతిరోజు మహారాష్ట్ర , ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు దిగుబడి అవుతున్నాయి . వాటిని మనం పండించు కోలేకపోతు న్నాం ఒక్క వరి ధాన్యం పండగానే గొప్పలు చెప్పుకుంటు న్నాం. పండ్లు ఫలాలు కూడా ప్రతిరోజు మనకు బయట నుండి దిగుమతి అవుతున్నవే ఆ రంగాన్ని ప్రోత్సహించడానికి ఎవరు ముందుకు రావట్లేదు . ఖమ్మం, వరంగల్ జిల్లాలో రైతులు పత్తి, మిర్చి పండిస్తే సరైన ధర లేదని ఆందోళన చెందుతున్నారు . ఆకుకూరలు కూడా బయట నుండి దిగు మతి చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.

దీనితో తెలంగాణలో స్థానికులు అన్ని రంగాల్లో ఉనికి కూలిపోతున్నారు. ఈ అంశం పైన రాజకీయ నాయకులు , అధికారులు దృష్టి పెట్టకపోవడం సరియైన ప్రణాళికలు లేకపోవడంతో తెలంగాణ యువత భవిష్యత్తు అంధకారంగా మారి ప్రమాదం ఏర్పడుతుంది . ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ యువతను దృష్టిలో పెట్టుకొని ఎక్కడికక్కడ వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత అవసరం ఉంది. ఇప్పటికే ప్రతి గ్రామాల్లో స్థానికులతో సమానంగా బయట నుంచి వరుస వచ్చినవారే ఎక్కువగా నమోదు అవుతున్నారు . వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని స్థానికుల వద్ద భూములు కొనుక్కుని వాళ్లు స్థానికులుగా మారిపోతున్నారు . దీంతో స్థానికులు ప్రమాదంలో పడుతున్నారు .

**ఆస శ్రీరాములు**

## మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?

మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.

విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది.

## శ్రీకృష్ణుడి జననమే ఓ అద్భుతం! రాజు కొడుకైనా గోవుల కాపరిలానే..

భక్తి



శ్రీకృష్ణుని జననం, జీవితం అన్నీ కూడా ఓ అద్భుతమే. యుగ యుగాలుగా, తరతరాలుగా శ్రీకృష్ణుడి జీవితం సమస్త మానవాళిని ఎంతో ప్రభావితం చేస్తోంది. అయితే.. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి. వివరాల్లోకెళ్తే.. మధురలో ఉగ్రసేనుడు అనే యాదవ మహారాజు ఉండేవాడట. ఈ మహారాజుకి కంసుడు అనే కొడుకు, దేవకి అనే కూతురు ఉండేవారు. అయితే ఉగ్రసేనుడు వృద్ధుడు కావడం వల్ల అత్యాశపరుడు, పరమ రాక్షసుడు అయిన అతని కొడుకు కంసుడు తండ్రి అయిన ఉగ్రసేనుడిని కారాగారంలో పెట్టి అధికారాన్ని సొంతం చేసుకుంటాడు.

**దేవకి - వసుదేవుని వివాహం**

మరోవైపు కంసుడి చెల్లెలు అయిన దేవకి మరొక యాదవరాజైన వసుదేవుడిని వివాహం చేసుకుంటుంది. అయితే పెళ్లయిన తర్వాత కొత్త దంపతులను కంసుడు తన రథంలో తీసుకెళుతున్న సమయంలో ఆకాశవాణి భవిష్యత్తు పలుకుతుంది. అదేమిటంటే.. ఓ కంసా! నీ చెల్లెలి వివాహం తర్వాత నీవు ఎంతో ఆనందంగా ఆమెను తీసుకువెళ్తున్నావు. కానీ నీ చెల్లెలికి పుట్టే 8వ సంతానం నిన్ను వధిస్తాడు. ఇదే నీ అంతం అని ఆకాశవాణి భవిష్యత్తు చెబుతుంది. ఇది విన్న కంసుడు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చుతాడు. ఆహా.. ఆమె 8వ సంతానం వచ్చి నన్ను చంపుతుందా? నేను ఇప్పుడే ఆమెను చంపేస్తాను. ఆమె 8వ బిడ్డకు ఎలా జన్మనిస్తుందో చూస్తాను అంటూ హూంకరిస్తాడు.

**గృహనిర్బంధంలో దేవకి వసుదేవులు**

అంతటితో ఆగకుండా అక్కడే ఉన్న కత్తి తీసి తన చెల్లెలు అయిన దేవకి తల నరకబోతాడు. అప్పుడు దేవకి భర్త, కొత్త పెళ్లి కొడుకు అయిన వసుదేవుడు దయచేసి ఆమె ప్రాణం తీయకు.. మా 8వ సంతానమే కదా నిన్ను చంపుతుంది అనుకునేది. కాబట్టి నేను మాకు పుట్టిన పిల్లలు అందరికనీ నీకిస్తాను. నువ్వు వాళ్లిని చంపవచ్చు.. కానీ నా భార్య అయిన దేవకిని వదిలిపెట్టు అని కంసుడిని వేడుకుంటాడు. అయితే కంసుడు తన చెల్లెల్ని, బావ అయిన వసుదేవుడిని చంపకుండా తన ప్రాణం మీద ఉన్న తీపితో వాళ్లను గృహనిర్బంధంలో ఉంచుతాడు. అంతే కాకుండా వాళ్లను అనుక్షణం గమనించడానికి కాపలా కూడా ఉంచుతాడు.కనికరించని కంసుడు

కొన్ని రోజుల తర్వాత మొదటి బిడ్డ పుట్టగానే కాపలా ఉండేవాళ్లు ఈ విషయాన్ని కంసుడికి చేరవేస్తారు. వెంటనే కంసుడు వస్తాడు. ఆయన రాగానే దేవకీ వసుదేవులు ఈ బిడ్డను వదిలేయ్.. 8వ బిడ్డ కదా నిన్ను చంపేది అని ప్రాధేయపడతారు. కానీ కంసుడు కనికరించకుండా బిడ్డను చంపుతాడు. ఇలా ప్రతీ సారీ పుట్టిన బిడ్డలను చంపేస్తాడు. దేవకీ వసుదేవులు ఎంత ప్రాధేయపడిని వినడు.

**అష్టమి రోజు 8వ సంతానం**

ఈ క్రమంలో దేవకి వసుదేవులకు బహుళ పక్షం అష్టమి రోజు భారీ ఉరుములతో కూడిన వర్షం పడుతున్న సమయంలో 8వ బిడ్డ పుడతాడు. ఆ రాత్రి సమయంలో ఒక అద్భుతం జరుగుతుంది. దేవకీ వసుదేవులు బంధీలుగా ఉన్న కారాగారం తలుపులు వాటంతటవే తెరుచుకుంటాయి. కాపలా ఉండే వాళ్లు అందరూ నిద్రలోకి జారుకుని ఉంటారు. వసుదేవుడి సంకెళ్లు సైతం తెగిపోతాయి. ఆ క్షణంలో దేవకి వసుదేవుడు ఇదంతా దైవలీలగా భావిస్తారు. వెంటనే వసుదేవుడు బిడ్డను ఎత్తుకుని యమునా నదివైపు నడుస్తాడు. ఆ ప్రాంతమంతా వరద నీటితో మునిగి ఉన్నా ఆశ్చర్యకరంగా వసుదేవుడు నదిని దాటే మార్గం మాత్రం స్పష్టంగా తెరుచుకునే ఉంటుంది.

**శ్రీకృష్ణుడు అలా తప్పించుకుంటాడు**

అలా నదిని దాటిన వసుదేవుడు నంద, యశోదల ఇంటికి వెళ్తాడు. యశోద కూడా ఆ సమయంలోనే ఒక ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది కష్టమైన ప్రసవం కావడంతో యశోద స్పృహలో ఉండదు. అప్పుడు వసుదేవుడు ఆ ఆడపిల్ల స్థానంలో తనకు జన్మించిన 8వ బిడ్డ (శ్రీకృష్ణుడు)ను ఉంచి, ఆ ఆడబిడ్డను తీసుకుని తిరిగి కారాగారానికి చేరుకుంటాడు. అప్పుడు ఆ ఆడబిడ్డ ఏడుస్తుంది. నిద్రపోతున్న కాపలావాళ్లు లేచి కంసుడికి ఈ వార్త చేరవేస్తారు. అప్పుడు కంసుడు అనుమానంతో కాపలావాళ్లను గట్టిగా ప్రశ్నించగా వాళ్లు భయపడి పుట్టింది ఆడబిడ్డేనని.. అబద్ధం చెబుతారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ ఆదివారం 17। ఆగస్టు। 2025

# వైఫల్యాలను ఎదుర్కొని విజయం వైపు సాగండి: కమల్‌హాసన్



చెన్నై- నవభూమి: జీవితంలో వైఫల్యాలను ధైర్యంగా ఎదుర్కొని విజయం వైపు యువత ముందుకు సాగాలని ప్రముఖ సినీ నటుడు, 'మక్కల్‌నీదిమయ్యం' అధినేత, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ పిలుపునిచ్చారు. 'వీఐటీ-చెన్నై' 15వ వార్షికోత్సవం సందర్భంగా 'క్రిస్టల్ కనెక్షన్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశం' శుక్రవారం స్థానిక కేలంబాక్కంలో ఘనంగా జరిగింది. వీఐటీ వ్యవస్థాపక కులపతి జి.విశ్వనాథన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి వీఐటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం స్వాగతం పలకగా, కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమల్ మాట్లాడుతూ.. ఏ ఆవిష్కరణ కూడా ఫెయిల్యూర్ లేకుండా సాధ్యం కాదని, వైఫల్యాలకు భయపడే దేశం దాని నిజమైన సామర్థ్యాన్ని ఎప్పటికీ ఆవిష్కరించలేదన్నారు. 'దేవుడంటే గౌరవం లేదు కానీ, తమిళాన్ని మాత్రం గౌరవిస్తారు' అని కొంతమంది తనను ప్రశ్నిస్తుంటారని అంటూ.. 'నిజమే, తమిళం నా మాతృభాష. భాష మాత్రమే గౌరవించదగినది' అని వ్యాఖ్యానించారు. తాను నాస్తికుణ్ని కాదని, హేతువాదిని మాత్రమేనన్నారు. వీఐటీ ఛాన్స్‌లర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ.. ఉన్నత విద్య మాత్రమే భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చగలదని తాను బలీయంగా విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీఐటీ ఉపాధ్యక్షులు డాక్టర్ జీవీ సెల్వం మాట్లాడుతూ.. విద్యార్థులు ఉద్యోగాల కోసం అన్వేషించడం కంటే వ్యవస్థాపకులుగా మారి ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులు అక్కడ నేర్చుకుని, బాగా సంపాదించి, తిరిగొచ్చి మాతృదేశానికి సేవ చేయాలని సూచించారు.

## జెలెన్‌స్కీకి ట్రంప్ ఫోన్.. సోమవారం వాషింగ్టన్‌లో భేటీ..!



వాషింగ్టన్-నవభూమి: ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలకడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం అలాస్కాలో భేటీ అయ్యారు. ఆ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో, యూరోపియన్ యూనియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం జెలెన్‌స్కీ, ట్రంప్ ఇద్దరూ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు సమాచారం. %వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం తిరుగు ప్రయాణంలో ట్రంప్ జెలెన్‌స్కీతో ఫోన్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ ఎక్స్ వేదికగా ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని ట్రంప్‌కు తెలిపినట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించిన ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు వెల్లడించారు. త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నానని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అదొక మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా అన్నారు. సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించే అన్ని విషయాలపై అక్కడ చర్చిస్తానన్నారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్ కార్పెట్, బీస్ట్‌లో ప్రయాణం.. అమెరికా గడ్డపై పుతిన్‌కు హీరో లెవెల్లో స్వాగతం



వాషింగ్టన్-నవభూమి: ప్రపంచం దృష్టిని ఆకర్షించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ భేటీ ముగిసింది. అలస్కా వేదికగా జరిగిన ఈ సమావేశం ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే దిశగా ఉంటుందని అంతా భావించారు. అయితే, ఎలాంటి ఒప్పందం లేకుండానే ఇద్దరి మధ్య చర్చలు ముగిశాయి. ఇక ఈ భేటీ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. దాదాపు సంవత్సరాల తర్వాత అమెరికా గడ్డపై అడుగుపెట్టిన రష్యా అధినేతకు 'హీరో' లెవెల్లో స్వాగతం లభించింది. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని పుతిన్ (%ఎశ్రీఖుఎఱఎఱతీ రాబఱఅ%) ఆపకపోతే అత్యంత తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ ఇటీవలే తీవ్ర హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. అయితే, తాజా భేటీలో ట్రంప్ వైఖరి పూర్తిగా మారిపోయింది. భేటీకి రెండు రోజులు తీవ్రస్వరంతో బెదిరించిన అమెరికా అధ్యక్షుడు.. పుతిన్‌ను చూడగానే ఆప్యాయంగా పలకరించారు. రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు. ఈ పర్యటన వేళ పుతిన్‌కు దాదాపు నాలుగు యూఎస్ ఫైటర్ జెట్‌లతో స్వాగతం లభించింది. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఇద్దరూ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఇక ట్రంప్‌తో కలిసి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ మాత్రం చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. సైనిక సత్తా ప్రదర్శించిన ట్రంప్ మరోవైపు పుతిన్‌తో భేటీ వేళ ట్రంప్ తన సైనిక సత్తా ప్రదర్శించారు. ఈ భేటీకి ముందు అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. ఆ తర్వాత కాసేపటి పుతిన్ అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పుతిన్‌కు ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. అయితే, పుతిన్‌ను చిరునవ్వుతో పలకరించిన ట్రంప్.. అదే సందర్భంలో తన 'పవర్ ప్లే' చూపించారు. ట్రంప్, పుతిన్ పోడియం వద్దకు నడుచుకుంటూ వెళ్తుండగా.. వారిపైనుంచి బీ-2 బాంబర్లు దూసుకెళ్లాయి. అంతేకాదు, వీరు వెళ్తున్న మార్గంలో యుద్ధ విమానాలను వరుసగా పార్క్ చేసి ఉంచారు. ఇది చూసి పుతిన్ ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలను చూసిన నెటిజన్లు, పలువురు ప్రముఖులు పుతిన్‌కు ట్రంప్ అమెరికా సైనిక సత్తాను పరోక్షంగా చూపించారు అంటూ మాట్లాడుకుంటున్నారు. కాగా, ఇటీవలే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను ఉపయోగించిన విషయం సంగతి తెలిసిందే.

## పుతిన్‌పై నుంచి దూసుకెళ్లిన బీ-2 బాంబర్లు.. భేటీ వేళ సైనిక సత్తా ప్రదర్శించిన ట్రంప్



వాషింగ్టన్-నవభూమి: ప్రపంచం దృష్టిని ఆకర్షించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ భేటీ ముగిసింది. అలస్కా వేదికగా జరిగిన ఈ సమావేశం ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే దిశగా ఉంటుందని అంతా భావించారు. అయితే, ఎలాంటి ఒప్పందం లేకుండానే ఇద్దరి మధ్య చర్చలు ముగిశాయి. ఇక పుతిన్‌తో భేటీ వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సైనిక సత్తాను ప్రదర్శించారు. ఈ భేటీకి ముందు అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. ఆ తర్వాత కాసేపటి పుతిన్ అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పుతిన్‌కు ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. అయితే, పుతిన్‌ను చిరునవ్వుతో పలకరించిన ట్రంప్.. అదే సందర్భంలో తన 'పవర్ ప్లే' చూపించారు. ట్రంప్, పుతిన్ పోడియం వద్దకు నడుచుకుంటూ వెళు తుండగా.. వారిపైనుంచి బీ-2 బాంబర్లు దూసుకెళ్లాయి. అంతేకాదు, వీరు వెళ్తున్న మార్గంలో యుద్ధ విమానాలను వరుసగా పార్క్ చేసి ఉంచారు. ఇది చూసి పుతిన్ ఒక్కసారిగా అవాక్కయ్యారు.

# చేతబడి అనుమానంతో న్యాయమూర్తి ఆగ్రహం: కోర్టులో బియ్యం విసిరిన వ్యక్తికి జైలుశిక్ష



న్యూఢిల్లీ-నవభూమి: సాధారణంగా కోర్టు గదిలో ఏదైనా అలజడి సృష్టిస్తే కఠినమైన శిక్షలు ఉంటాయి. కానీ ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒక సంఘటన దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఒక వ్యక్తి కోర్టు గదిలో న్యాయమూర్తి ఎదుటే బియ్యం గింజలు విసిరినందుకు గాను జైలు శిక్షకు గురయ్యాడు. ఈ కేసుపై పలురకాల వ్యాఖ్యానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది కేవలం కోర్టు ధిక్కారమా లేక దీని వెనుక మరేదైనా కారణం ఉందా అన్న సందేహాలకు తావిస్తోంది. ఆగస్టు 11వ తేదీన ఢిల్లీలోని ఒక న్యాయస్థానంలో ఈ సంఘటన జరిగింది. అడిషనల్ సెషన్స్ జడ్జి షెఫాలీ బర్నాల టండన్ ఎదుట ఒక కేసు విచారణ జరుగుతుండగా ఈ అసాధారణ సంఘటన చోటు చేసుకుంది. నిందితుడిని డాక్టర్ చందర్ విభస్‌గా గుర్తించారు. అతను వృత్తిరీత్యా ఒక సర్జన్. కేసు విచారణ జరుగుతున్న సమయంలో.. డాక్టర్ చందర్ విభస్ ఒక్కసారిగా తన జేబులోంచి కొన్ని బియ్యం గింజలను తీసి న్యాయమూర్తి కూర్చునే వేదిక (డయాస్) వైపు విసిరాడు. ఈ చర్యతో కోర్టు గదిలో ఉన్నవారందరూ తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సంఘటన వలన కోర్టు విచారణ 15 నుంచి 20 నిమిషాల పాటు నిలిచిపోయింది. కోర్టులో బియ్యం విసరడం వల్ల అక్కడ ఉన్న న్యాయవాదులు, సిబ్బంది వెంటనే అప్రమత్తం అయ్యారు. చాలా మంది ఈ చర్య వెనుక "చేతబడి" లేదా అసాధారణ శక్తుల ప్రమేయం ఉండవచ్చని అనుమానించారు. న్యాయవాదులు న్యాయమూర్తి వేదిక వైపు వెళ్లడానికి కూడా సంకోచించారు. ఈ అసాధారణ వాతావరణం, ఉద్దేశపూర్వకంగా కోర్టు కార్యకలాపాలను అడ్డుకోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడి చర్య కోర్టు పవిత్రతను, గౌరవాన్ని దెబ్బతీసేదిగా భావించారు. ఈ ఘటనతో న్యాయమూర్తి షెఫాలీ బర్నాల టండన్.. నిందితుడు డాక్టర్ చందర్ విభస్ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారించారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 267 ప్రకారం.. కోర్టు విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నందుకు అతనిపై కేసు నమోదు చేశారు. నిందితుడు తన చర్యకు వెంటనే పశ్చాత్తాపం చెంది.. కోర్టును క్షమించమని కోరాడు. తాను చేసిన పనికి వివరణ ఇవ్వడానికి ప్రయత్నించాడు. కానీ న్యాయమూర్తి అతని వాదనను అంగీకరించకుండా, ఈ చర్య కోర్టు పవిత్రతకు భంగం కలిగించేదిగా భావించి కఠినమైన శిక్ష విధించారు. తీర్పులో భాగంగా.. డాక్టర్ చందర్ విభస్‌కు 2,000 రూపాయల జరిమానాతో పాటు "జైలు శిక్ష"ను విధించారు. జైలు శిక్ష అనగానే ఎన్ని నెలలో, ఏళ్ల అనుకునేరు.. కోర్టు కార్యకలాపాలు ముగిసేంత వరకు మాత్రమే జైల్లో ఉంచాలని చెప్పారు. ఈ కఠినమైన తీర్పు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించే ఉద్దేశంతో ఇచ్చినట్లు స్పష్టం అవుతోంది. న్యాయస్థానంలో ప్రవర్తించే విధానం.. దాని గౌరవాన్ని కాపాడడం ఎంత ముఖ్యమో ఈ కేసు మరోసారి గుర్తు చేసింది. ఇలాంటి అసాధారణ కేసులో న్యాయస్థానం తీసుకున్న కఠినమైన నిర్ణయం సమాజానికి ఒక హెచ్చరికగా నిలిచిందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తన పిల్లల బాధ చూడలేక.. ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిన డీకే శివకుమార్



బెంగుళూరు - నవభూమి: కర్ణాటక రాజధాని బెంగుళూరు నగరం ఎదుర్కొంటున్న తీవ్రమైన ట్రాఫిక్ సమస్య గురించి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. విధానసభలో ఈ అంశంపై మాట్లాడుతూ.. బెంగుళూరులో ట్రాఫిక్ పరిస్థితి ఎంతగా దిగజారిందంటే, తన సొంత పిల్లలు కూడా ప్రతిరోజూ తమ ప్రయాణ సమయం గురించి ఫిర్యాదు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాటలు బెంగుళూరులోని ప్రతి పౌరుడి సమస్యను ప్రతిబింబించాయన్నారు. అందుకే ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బెంగుళూరులో ట్రాఫిక్ విపరీతంగా పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని శివకుమార్ వివరించారు. ప్రస్తుతం ఈ నగరంలో దాదాపు 1.2 కోట్ల వాహనాలు ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి ప్రతిరోజూ మరో 40 లక్షల వరకూ వాహనాలు బెంగుళూరులోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. ఈ సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉందన్నారు. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగినప్పటికీ.. నగరంలోని రోడ్ల మౌలిక సదుపాయాలు మాత్రం ఆ వేగానికి అనుగుణంగా విస్తరించలేకపోయాయని పేర్కొన్నారు. నగరంలో రోడ్లను విస్తరించడం కూడా చాలా కష్టమైన పనిగా మారిందని శివకుమార్ వెల్లడించారు. అధిక భూమి ధరలు, ఖరీదైన ఆస్తులు కారణంగా రోడ్ల వెడల్పు పెంచడం దాదాపు అసాధ్యంగా మారిందన్నారు. ముఖ్యంగా బెంగుళూరు మెట్రో, సిటీ బస్సులు వంటి ప్రజారవాణా వ్యవస్థ విస్తరిస్తున్నప్పటికీ.. అది పెరుగుతున్న వాహనాల సంఖ్యకు తగ్గ పరిష్కారాన్ని అందించలేక పోతోందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సమస్యను సమూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం కొత్త ఆలోచనలతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. అందుకే తానొక పరిష్కారం తీసుకు వచ్చినట్లు చెప్పారు. ముఖ్యంగా బెంగుళూరు ట్రాఫిక్ సమస్యకు ఒక వినూత్న పరిష్కారాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. నగరంలోని ప్రధాన మార్గాల్లో పెద్ద ఎత్తున డబుల్-డెక్కర్ ఫ్లైఓవర్లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ ప్రతిపాదన కేవలం ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. ఈ ప్రణాళికను తాను గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించినట్లు శివకుమార్ వెల్లడించారు. ఈ ఆలోచనను ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని.. అంతేకాకుండా దీనిని మరింత విస్తరించాలని, ఫ్లైఓవర్‌ల పైకప్పులపై సౌర ఫలకాలను అమర్చాలని సూచించారని తెలిపారు. ఈ ఆలోచన విద్యుత్ ఉత్పత్తికి కూడా ఉపయోగపడుతుందని, తద్వారా పర్యావరణానికి మరింత మేలు జరుగుతుందని ప్రధాని మోదీ అభిప్రాయ పడ్డారని శివకుమార్ పేర్కొన్నారు. ఈ డబుల్-డెక్కర్ ఫ్లైఓవర్ల కింద ఉన్న ఖాళీ ప్రదేశాన్ని పార్కింగ్ లేదా ఇతర ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చని వివరించారు. డి.కె. శివకుమార్ చేసిన ఈ ప్రకటన బెంగుళూరు ప్రజల్లో ఆశను రేకెత్తిస్తోంది. ఈ ప్రణాళిక కార్యరూపం దాలిస్తే.. నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందని, బెంగుళూరు జీవన నాణ్యత కూడా మెరుగుపడుతుందని అంతా భావిస్తున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని.. త్వరలోనే ప్రజలకు ఒక శాశ్వత పరిష్కారం లభిస్తుందని శివకుమార్ హామీ ఇచ్చారు.

## కాకి ఎంత పని చేసింది.. రూ.3.5 లక్షల గోల్డ్ చైన్ ఎత్తుకెళ్లింది



కేరళ- నవభూమి:- నవభూమి:కొన్ని కొన్ని దొంగతనాల గురించి విన్నపుడు.. బాధ కంటే ఆశ్చర్యమే కలుగుతుంది. ఎందుకంటే కొన్నిసార్లు దొంగతనం కంటే.. దాన్ని చేసిన విధానమే బాగా ఆసక్తికరంగా ఉంటుంది. సాధారణంగా రోడ్లపై, ఇళ్లల్లో బంగారం దొంగిలించాలంటే.. చేయి తిరిగిన దొంగలు అయితేనే దొరకకుండా చోరీ చేసి పారిపోతారు. అలా కాదని ఎవరు పడితే వాళ్లు దొంగతనానికి ట్రై చేస్తే.. అడ్డంగా బుక్ అయి.. కటకటాల్లోకి వెళ్తారు. ఇవి మనం సాధారణంగా చూసే దొంగతనాలే. కానీ ఈ ఘటనలో మాత్రం.. ఓ కాకి భారీగా బంగారాన్ని ఎత్తుకెళ్లడం ఇప్పుడు అందర్నీ విస్తుపోయేలా చేస్తోంది. రూ.3.5 లక్షల విలువైన బంగారాన్ని కాకి ఎత్తుకుపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేరళలోని త్రిస్సూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు వైరల్ అవుతోంది. త్రిస్సూర్ జిల్లాలోని మథిలకం ప్రాంతంలో నివసిస్తున్న షిర్లీ అనే మహిళ.. స్థానికంగా అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ నెల 13వ తేదీన.. షిర్లీ అంగన్‌వాడీ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తుండగా.. ఆమె మెడలో ఉన్న రూ.3.5 లక్షల విలువైన మూడున్నర తులాల బంగారు గొలుసు తీసి.. మెట్లపై పెట్టింది. ఆ గోల్డ్ చైన్ పక్కనే ఒక ఆహార ప్యాకెట్ కూడా ఉంది. అదే సమయంలో అక్కడికి వచ్చిన కాకి.. ఒక్కసారిగా ఆ ఆహార ప్యాకెట్‌ను వదిలేసి.. గోల్డ్ చైన్‌ను తీసుకొని అక్కడి నుంచి పారిపో యింది. అయితే తన బంగారు గొలుసును ఎత్తుకెళ్తున్న కాకిని గుర్తించిన షిర్లీ.. అరుపులు, కేకలతో ఆ కాకి వెంట పరుగులు తీసింది. అది చూసిన స్థానికులు కూడా కాకి వెంట పడ్డారు. మొదట ఒక చెట్టుపై నిలబడిన కాకి.. ఆ బంగారు గొలుసును అక్కడే విడిచిపెట్టి.. పక్కనే ఉన్న అడవుల్లోకి ఎగిరిపోయింది. ఈ క్రమంలోనే ఆ చెట్టు పరిసర ప్రాంతాల్లో వెతకగా.. చివరికి ఆ బంగారు గొలుసు దొరికింది. దీంతో షిర్లీతోపాటు స్థానికులు అం తా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన కాస్తా ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ఢిల్లీలో కుప్పకూలిన మొఘల్ చక్రవర్తి హుమాయూన్ సమాధి గోపురం.. ఆరుగురి మృతి



న్యూఢిల్లీ-నవభూమి: భారీ వర్షాలతో ఉత్తర భారతదేశ రాష్ట్రాలు కకావికలం అవుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన రాష్ట్రాల్లోనూ భారీగా వానలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలోనూ గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో మొఘల్ చక్రవర్తి హుమాయూన్ సమాధి గోపురంలో కొంత భాగం కుప్పకూలిపోయింది. హజ్రత్ నిజాముద్దీన్ ప్రాంతంలోని చారిత్రక హుమాయూన్ సమాధి కూలిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం రోజున మధ్యాహ్నం 4.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు వెల్లడించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు చనిపోయినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మరో 11 మందిని శిథిలాల నుంచి కాపాడి సమీప ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది.. ఆ ప్రాంతానికి చేరుకుని.. సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు అధికారులు వివరించారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

సామాన్యులకు రోజుకు రూ. 1.50 తో 10 లక్షల బెనిఫిట్.. 2 రూపాయలతో 15 లక్షలు! స్ట్రక్చరల్ ఇంజనీర్లు, ఇన్వెస్టిగేటర్లు.. ప్రమాదం జరిగిన తర్వాత ఆ ప్రాంతంలో పరిశీలించేందుకు వీలుగా ఆ దర్గా చుట్టుపక్కల మొత్తం ఢిల్లీ పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హుమాయూన్ సమాధి గోపురం కూలిపోవడానికి కారణాలపై విచారణ చేపట్టారు. ఇక మొఘల్ చక్రవర్తి హుమాయూన్ చనిపోయిన తర్వాత.. ఆయన భార్య హమీదా భాను బేగం ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. 1562లో ఈ సమాధి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. 8 ఏళ్ల పాటు నిర్మించిన ఈ హుమాయిన్ సమాధి నిర్మాణాన్ని.. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా కూడా ప్రకటించడం గమనార్హం.

## ముంబైలో భారీ వర్షం.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి

ముంబై- నవభూమి: భారీ వర్షానికి ముంబైలోని విఖ్రోలి లో వర్ష నగర్ ప్రాంతంలోని జన్కల్యాన్ సొసైటీలో శనివారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి భారీగా మట్టి, రాళ్లు ఓ గుడిసెపై పడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. తెల్లవారుజామున 2:39 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ముంబై అగ్నిమాపక దళం , స్థానిక పోలీసులు, రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఇక భారీ వర్షానికి సియోన్, కుర్లా, చెంబూర్, అంధేరి సహా నగరం మొత్తం జలమయమైంది. సియోన్‌లోని కొన్ని ప్రాంతాల్లో మోకాలి లోతులో నీరు నిలిచిపోయింది. వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవేపై వాహనాలు నిలిచిపోయాయి. భారీగా వర్షపు నీరు చేరడంతో అంధేరి సబ్‌వేని అధికారులు మూసివేశారు. విఖ్రోలిలో 21 గంటల్లో 248.5 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలకు ముంబై ఎయిర్‌పోర్ట్‌లో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. పలు విమానాలు ఆలస్యం కాగా, మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నారు. మరోవైపు భారత వాతావణ శాఖ ముంబై నగరానికి అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ముంబై, రాయ్‌గఢ్‌లకు రెడ్ అలర్ట్ ఇచ్చింది.

## సినిమా రేంజ్ చోరీ.. పట్టపగలే 2 నిమిషాల్లో రూ.17 కోట్ల నగలు దొంగతనం



వాషింగ్టన్-నవభూమి: అమెరికాలో సినిమా రేంజ్‌లో భారీ దోపిడీ చోటు చేసుకుంది. సియాటెల్ నగరంలోని ఓ నగల దుకాణంలో ఈ దొంగతనం జరిగింది. నలుగురు దుండగులు.. ముఖాలకు మాస్కులు వేసుకుని ప్రవేశించి.. భారీ చోరీకి పాల్పడ్డారు. ఈ బంగారు దుకాణంలోని గ్లాస్ డోర్లను బద్దలు కొట్టుకుని లోపలికి చొరబడిన ఆ దుండగులు.. సిబ్బందిని బెదిరించి.. కోట్ల విలువైన సొత్తును ఎత్తుకెళ్లిపోయారు. ఇదంతా క్షణాల్లోనే జరిగిపోవడంతో.. అక్కడ ఉన్నవారికి అసలు ఏం జరిగిందో తేరుకునేలోపే.. చోరీ జరిగిపోయింది. అయితే ఈ చోరీకి సంబంధించిన దృశ్యాలు.. ఆ షాప్‌లో ఉన్న సీసీటీవీల్లో రికార్డ్ కావడంతో.. ఆ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. వెస్ట్ సియాటెల్ నగరంలో ఉన్న మినాషే అండ్ సన్స్ జ్యువెలరీ షాప్‌లో ఈ చోరీ జరిగింది. కస్టమర్లు, సిబ్బంది, సెక్యూరిటీ అంతా చూస్తుండగానే.. మాస్కులు ధరించిన నలుగురు దుండగులు.. గ్లాస్ డోర్‌ను పగులగొట్టుకుని.. లోపలికి చొరబడ్డారు. ఆ షాప్‌లో ఉన్న సిబ్బందిని బెదిరించి.. అక్కడ ఉన్న బంగారం, ఇతర ఆభరణాలు, లగ్జరీ వాచ్‌లను దొంగతనం చేశారు. మొత్తంగా అక్కడ ఉన్న 6 డిస్‌ప్లేలలో ఉన్న వజ్రాలు, ఆభరణాలు, వాచ్‌లను ఆ దుండగులు ఎత్తుకుపోయినట్లు జ్యువెలరీ షాప్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ భారీ చోరీ అంతా 90 సెకన్లలోనే పూర్తయినట్లు ఆ సీసీటీవీ ఫుటేజీ చూస్తే అర్థం అవుతోంది. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు ఆ షాప్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేవలం 2 నిమిషాల లోపే 2 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో దాదాపు రూ.17.53 కోట్లు విలువైన నగలను చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## విమానం నడపడం చూపిస్తూ చిక్కుల్లో పడ్డ పైలట్!




లండన్-నవభూమి: విమానం నడుపుతున్న తనను చూసి కుటుంబ సభ్యులు మురిసిపోవాలనుకున్నాడో ఏమో గానీ, ఓ పైలట్ చేసిన పని అతడి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. లండన్‌లోని హీత్రూ నుంచి న్యూయార్క్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచే ఉంచి, ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉల్లంఘించిన ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇటీవల హీత్రూ-న్యూయార్క్ విమానంలో ఓ పైలట్ కాక్‌పిట్ డోర్‌ను మూయకుండానే విమానాన్ని నడిపాడు. అదే విమానంలో ప్రయాణిస్తున్న తన కుటుంబ సభ్యులకు, తాను విమానాన్ని ఎలా ఆపరేట్ చేస్తానో చూపించాలనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక భయపడిపోయారు. ఈ ఘటనపై తోటి సిబ్బంది తీవ్రంగా స్పందించారు. విమానం న్యూయార్క్‌లో ల్యాండ్ అయిన వెంటనే, అక్కడి అధికారులకు ఆ పైలట్‌పై ఫిర్యాదు చేశారు. 9/11 ఉగ్రదాడుల తర్వాత విమానయాన భద్రతా నిబంధనలను అత్యంత కఠినంగా అమలు చేస్తున్నారు. ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను లాక్ చేసి ఉంచడం తప్పనిసరి. ఈ నిబంధనను పైలట్ ఉల్లంఘించడం తీవ్రమైన నేరంగా పరిగణించిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ యాజమాన్యం, అతడిని తక్షణమే సస్పెండ్ చేసింది. "కాక్‌పిట్ డోర్ చాలా సేపు తెరిచే ఉంది. ఇది ప్రయాణికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. తోటి సిబ్బంది కూడా కలవరపడి అమెరికాలో రిపోర్ట్ చేయడంతో, యాజమాన్యం అతడిని సస్పెండ్ చేయాల్సి వచ్చింది" అని సంబంధిత వర్గాలు అంతర్జాతీయ మీడియాకు వెల్లడించాయి. పైలట్ సస్పెన్షన్ కారణంగా, ఈ నెల 8న న్యూయార్క్ నుంచి లండన్‌కు రావాల్సిన తిరుగు ప్రయాణ విమానాన్ని రద్దు చేశారు. ఆ విమానంలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు సంస్థ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది.

## భారత్‌లో ఉన్న ప్రియుడి కోసం సాహసం చేసిన శ్రీలంక అమ్మాయి

పళని-నవభూమి: ప్రేమ కోసం దేశ సరిహద్దులు దాటి వచ్చిన ఓ యువతి వైనం ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. శ్రీలంకకు చెందిన 25 ఏళ్ల యువతి తన ప్రియుడిని కలిసేందుకు నకిలీ పడవలో, పరిమిత సౌకర్యాలతో భారత్‌కు రహస్యంగా చేరిన ఘటన ఇటీవల రామేశ్వరం సమీపంలోని ధనుష్కోటిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మన్నార్‌కు చెందిన విదుర్షియ అనే యువతి గతంలో తన తల్లిదండ్రులతో కలిసి తమిళనాడులోని దిండుక్కల్ జిల్లా పళనిలో ఉన్న శరణార్థి శిబిరంలో ఉండేది. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ యువకుడితో ఆమె ప్రేమలో పడింది. అయితే, ఇటీవల ఆమె శ్రీలంకకు తిరిగి వెళ్ళిన తర్వాత, తిరిగి భారత్‌కు రావడానికి వీసా లభించకపోవడంతో ఆమె మరో మార్గాన్ని ఎంచుకుంది.





# తలనొప్పి తగ్గేదెలా

ఒత్తిడి, ఆందోళన, అనవసరమైన ఆలోచనలు, వాతావరణ కాలుష్యం లాంటి కారణాల వల్ల తలనొప్పి రావడం సర్వ సాధారణం. తల నొప్పి అనిపించగానే మందుబిళ్ల మింగకుండా కొన్ని ఇంటి చిట్కాలతో ఉపశమనం పొందవచ్చు ని నిపుణులు సూచిస్తు న్నారు. ఒక్కోసారి తీవ్రమైన భావోద్వేగాలు తలనొప్పికి కారణమవుతుంటాయి. అలాంటప్పుడు ధారాళంగా గాలి వీచే ప్రదేశంలో కూర్చుని కళ్లు మూసుకుని శ్వాస మీద ధ్యాస నిలపాలి. ఇలా పావుగంటసేపు చేస్తే ప్రయోజనం కనిపిస్తుం ది.కొంతమంది పని ధ్యాసలో పడి మంచి నీళ్లు తాగడం మార్చిపోతుం టారు. దీనివల్ల శరీరంలో నీటిశాతం తగ్గి నిర్జలీకరణ తలెత్తు తుంది. ఫలితంగా కళ్లు తిరగడం, తలనొప్పి ప్రారంభమవుతాయి. వెంటనే ఒక గ్లాసు చల్లటి మంచినీరు తాగితే కొంతవరకు ఉపశమనం కలుగుతుంది. దాహం అనిపించ పోయినా గంటకు ఒకసారి నీరు తాగడం మంచి ది.పలుచని చేతి రుమాలులో కొన్ని ఐస్ ముక్కలు చుట్టి తల మీద, నుదుటి మీద పెట్టుకుంటే తల నొప్పి చాలావరకు తగ్గుతుంది. వేసవికాలంలో ఈ చిట్కా బాగా పనిచేస్తుంది. అదే చలికాలమైతే గోరువెచ్చని నీటితో ముఖం కడు క్కుంటే ఫలితం కనిపి స్తుంది. మాడు మీద, కణతల మీద చేతి వేళ్లతో గుండ్రంగా రుద్దుతూ మెల్ల గా మర్దన చేస్తే తలనొప్పి తగ్గిపో తుంది. మంచి నిద్ర కూడా వస్తుం ది!చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని కొద్దికొద్దిగా నములుతూ రసం మింగుతుంటే క్రమంగా తలనొప్పి మాయమవుతుంది.

# ఉపాధికి వారధిగా



**“తమ అవసరాలకు తగిన నైపుణ్యం ఉన్నవారు దొరకడం లేదనేది పరిశ్రమల నుంచి నిరంతరం ఎదురవుతున్న ఫిర్యాదు. డిమాండ్ ఉన్నా నిపుణులు దొరకని పనులు అనేకం ఉన్నాయి. టెకీలు, ఇంజనీర్లు, అకౌంటెంట్ల లాంటి వృత్తి నిపుణులనే కాదు..**

“తమ అవసరాలకు తగిన నైపుణ్యం ఉన్నవారు దొరకడం లేదనేది పరిశ్రమల నుంచి నిరంతరం ఎదురవుతున్న ఫిర్యాదు. డిమాండ్ ఉన్నా నిపుణులు దొరకని పనులు అనేకం ఉన్నాయి. టెకీలు, ఇంజనీర్లు, అకౌంటెంట్ల లాంటి వృత్తి నిపుణులనే కాదు... ఇంకా ఎన్నో బాధ్యతలను చక్కగా నెరవేర్చేవారి కోసం సంస్థలు వెతుకుతూ ఉంటాయి. అలాంటి వాటికి అవసరమైన నైపుణ్యాన్ని... అట్టడుగువర్గాల వారికి అందించాలన్న ఆలోచన పదిహేడేళ్ళ క్రితం కలిగింది. దీనికి నేపథ్యం ఏమిటంటే... నాకు పదేళ్ళ వయసున్నప్పుడే మా నాన్న చనిపోయారు. అయిదేళ్ళ తరువాత మా అమ్మ, సోదరుడు కూడా మరణించారు. నేను, నా సంరక్షణలో నా తమ్ముడు మిగిలేం. పదిహేనేళ్ళ వయసులో... నా జీవితానికి అర్థం ఏమిటనే ప్రశ్న తలెత్తింది. తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్ళిపోయాను. కానీ కొద్ది రోజులలోనే దాని నుంచి బయటపడ్డాను. నాకన్నా దుర్భరమైన స్థితిలో బతుకున్నవారెందరో నా చుట్టూ కనిపించారు. ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకోసం, పిల్లలకోసం ఏదైనా చేయాలని అప్పుడే నిశ్చయించుకున్నాను. ఎన్ని ఆటంకాలు ఎదురైనా తట్టుకొని, కష్టపడి చదివాను. ఐఎంఎం-కోల్‌కతాలో సీటు సంపాదించాను. చదువు పూర్తయ్యాక... ఇంజనీరింగ్ లెక్చరర్‌గా చేరాను. ఆ వృత్తిలో నేను పరిశీలించిన ఎన్నో అంశాలు... నేను కొత్త దారిని ఎంచుకొనేలా చేశాయి. విద్యార్థులు డిగ్రీలు సంపాదిస్తున్నా... వారు చేయాల్సిన, చేయాలనుకొనే ఉద్యోగాలకు సరిపడే నైపుణ్యాలు కొరవడుతున్నాయి. ఇది ఏదో ఒక విద్యా సంస్థకే పరిమితమైన సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. తరువాతి తరానికి మంచి ఉద్యోగావకాశాలు రావాలన్నా, తమతమ వృత్తుల్లో వారు రాణించాలన్నా... దానికి నైపుణ్యాలు తప్పనిసరి. వాటిని పెంపొందించడమే మనముందున్న అత్యవసర సమస్య అని అర్థమయింది. 2008లో ఉద్యోగం వదిలేసి... మా ఇంటి బేస్‌మెంట్‌లో... నలభై మంది విద్యార్థులతో ప్రాథమిక నైపుణ్య శిక్షణ సంస్థను ప్రారంభించాను.

ఆ డిమాండ్ తీర్చాలని...ఎవరికి శిక్షణ ఇవ్వాలో, వేటిలో ఇవ్వాలో ఒక ప్రణాళిక నేను ముందే తయారు చేసుకున్నాను. వెనుకబడిన, అణగారిన వర్గాలకు చెందిన పిల్లలు, వీధులు ఊడ్చేవారు, చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెళ్ళి వచ్చాక ఉపాధి లేనివారు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, సెక్యూరిటీ సర్వీసెస్ తదితర వృత్తుల్లో ప్రాథమిక శిక్షణ ఇవ్వడం ప్రారంభించాను. వీటిలో చాలా సేవలు దాదాపు అన్ని సంస్థలకూ అవసరమే. కానీ ఇలాంటి శిక్షణ కల్పించడానికి ఏ సంస్థా చొరవ తీసుకోదు. కానీ ఈ సేవలకు భారీ డిమాండ్ ఉంది. ఆ డిమాండ్ తీర్చడం, తద్వారా పేదలకు ఆసరాగా నిలవడం నా ఆశయం. అలా ఇప్పటివరకూ లక్ష మందికి పైగా నా సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చాను. వారికి నైపుణ్య శిక్షణ కౌన్సిలింగ్, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సాయం చెయ్యడం... ఇలా వివిధ అంశాల్లో మా సంస్థ సాయపడుతోంది. కొన్ని వందలమంది మా సంస్థ తరఫున పని చేస్తున్నారు. ఇప్పుడు ‘కెపాసిటా కనెక్ట్’ పేరిట మా కార్యకలాపాలన్నిటినీ ఒకే గొడుగు కిందికి తేవడంతో పాటు... ఇతర అంశాల్లోకి కూడా విస్తరించాం. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్-కార్పొరేట్ సంస్థలకు కూడా సేవలు అందించడం ప్రారంభించాం. రాజస్థాన్ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు డిజిటల్ సాంకేతికతల్లో శిక్షణ ఇవ్వడం కోసం... కిందటి ఏడాది‘ రైజింగ్ రాజస్థాన్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్’లో రూ. 45 కోట్ల ఒప్పందాన్ని ‘కెపాసిటా కనెక్ట్’ చేసుకుంది. ఇది మా సంస్థ పురోగతిలో ఒక మైలురాయి.

నైపుణ్యం పెంచడమే మార్గం...ప్రస్తుతం పేద వర్గాలవారికి శిక్షణతో పాటు ఉద్యోగులకు, విద్యార్థులకు, కార్పొరేట్ సంస్థలకు విద్యా సంస్థలకు సర్టిఫికేషన్ కోర్సులను అందిస్తున్నాం. కృత్రిమ మేధ, డేటా అనాసిలిస్, సైబర్ సెక్యూరిటీ లాంటి సరికొత్త సాంకేతికతలను కూడా బోధిస్తూ... యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం. మా సంస్థకు ‘సిఐఐ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డ్’ లాంటి పలు పురస్కారాలు లభించాయి. ప్రతిష్టాత్మకమైన ‘ఫోర్బ్స్ ఇండియా-గ్లోబల్ ఇండియన్ బ్రాండ్స్ అండ్ లీడర్స్ ఎడిషన్’లో... టాటా, మహీంద్రా, బజాజ్, హెచ్‌సిఎల్, బిర్లా లాంటి సంస్థల సరసన చోటు దక్కింది. వ్యక్తిగతంగా ‘రాజస్థాన్ ఇండస్ట్రీ ఐకాన్’ అవార్డు అందుకున్నాను. 2019లో ‘ఫోర్బ్స్ ఇండియా- లీడింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ జాబితా’లో స్థానం లభించింది. ఇప్పుడు నా దృష్టంతా భారతీయ యువతను డిజిటల్ ఎకానమీ దిశగా సంసిద్ధం చేయడం మీద ఉంది. ఏ దేశ భవిష్యత్తునైనా నిర్దేశించేవి తరగతి గదులేనని నేను నమ్ముతాను. ఎక్కువ మార్కులు సంపాదించడం ఎలాగో మనం పిల్లలకు నేర్పుతున్నాం కానీ ఒక వైఫల్యాన్ని, విషాదాన్ని ఎదుర్కోవడం ఎలాగనేది చెప్పడం లేదు. ఈ ధోరణిలో మార్పు రావాలనేది నా కోరిక. అలాగే ఆర్థిక, సామాజిక స్థితులతో సంబంధం లేకుండా అందరికీ సమానమైన అవకాశాలు లభించాలి. వారిలో నైపుణ్యం పెంచడమే అందుకు మార్గం. దానికోసమే ఇన్నేళ్ళుగా కృషి చేస్తున్నాను. భవిష్యత్తులో ఆ కృషిని మరింత దీక్షగా కొనసాగిస్తాను.”నైపుణ్యం ఉన్నవారికోసం వెతుకులాటలో పరిశ్రమలు... వాటికి తగిన నైపుణ్యాన్ని అందుకోలేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్న యువత.. ఈ అంతరాన్ని తగ్గించడానికి పదిహేడేళ్ళుగా కృషి చేస్తున్నారు శిప్రా శర్మ భుటాని. లక్షమందికి పైగా అట్టడుగువర్గాలవారికి శిక్షణ ఇచ్చి,ఉపాధికి దోహదం చేసిన ఈ జైపూర్ మహిళ... విద్యార్థులకు, పరిశ్రమలకు మధ్యవారధిగా నిలుస్తున్నారు.

# జిమ్‌లో గుండెపోట్లు



జిమ్‌లో వ్యాయామం చేస్తూ గుండెపోటుతో కుప్ప కూలిపోతున్న వారి సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఇలాంటప్పుడు ఆరోగ్యాన్ని అందించవలసిన వ్యాయామాలు ప్రాణాలనే హరిం చేస్తున్నాయనే అనుమానాలు, అయోమయాలు తలెత్తడం సహజం. కానీ గుండెపోటుకు గురవడానికి అసలు కారణాలు మన అంతర్గత ఆరోగ్య పరిస్థితులే!అందరి శరీరాలూ ఒకేలా ఉండవు. శరీరం శక్తిని ఖర్చు చేసుకోగలిగే సామర్థ్యం ప్రతి వ్యక్తికీ వేర్వేరుగా ఉంటుంది. ఆ సామర్థ్యం జిమ్ వ్యాయామాలను భరించే స్థాయిలో ఉండవచ్చు, ఉండకపోవచ్చు. అలాగే ఇన్సులిన్ రెసిస్టెన్స్, రక్తంలో చక్కెరలు, హార్మోన్ల హెచ్చుతగ్గులు, తీవ్రమైన ఇన్‌ఫ్లమేషన్... ఈ కారణాలన్నీ భౌతిక శ్రమకు లోనైనప్పుడు మరింత తీవ్రమైన సమస్యలకు దారి తీస్తూ ఉంటాయి. 20 ఏళ్ల వయసులో ఎంచుకున్న జీవనశైలి మార్పుల ముప్పు 30, 40 ఏళ్లకు ముంచుకొస్తుంది. కదలకుండా గంటల తరబడి కూర్చోవడం, అనారోగ్యకరమైన ఆహారపుటలవాట్లు, తీవ్ర ఒత్తిడి, అస్తవ్యస్థ నిద్రవేళలు శరీరాన్ని కుంగదీస్తాయి. పైకి చూడడానికి ఆరోగ్యంగా, చలాకీగా కనిపిస్తున్నప్పటికీ, అంతర్గత వ్యవస్థలైన గుండె, అంతఃస్రావ వ్యవస్థలు ఒత్తిడికి లోనై ఉంటాయంటున్నారు బెంగుళూరు, మణిపాల్ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ కతేరియా.వీళ్లు మరింత అప్రమత్తంరక్తంలో ఏ కాస్త చక్కెర మోతాదు పెరిగినా, రక్తనాళాలు, నాడులు దెబ్బతిని, గుండె జబ్బుకు దారి తీస్తాయి. ఈ కోవకు చెందినవాళ్లు వ్యాయామ సమయంలో శ్రమకు లోనైనప్పుడు, గుండె మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులతో పోలిస్తే, తేలికపాటి వ్యాయామాలు చేసే సమయంలో ఊబకాయుల్లో రక్తపోటు త్వరితంగా పెరిగిపోతూ ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో గుండెకు రక్తప్రవాహం పెరిగి, గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెడుతుంది. నిజానికి వ్యాయామ సమయంలో గుండె కొట్టుకునే వేగాన్ని పర్యవేక్షించడం ఎంతో ముఖ్యం. మరీ ముఖ్యంగా ఊబకాయులు, మధుమేహం, అధిక రక్తపోటు లాంటి ఆరోగ్య సమస్యలున్నవాళ్లు ఆరోగ్యానికి చేటు చేయని, సురక్షితమైన వ్యాయామ పద్ధతులను అనుసరించడం కోసం వ్యాయామ సమయంలో గుండె కొట్టుకునే వేగాన్ని పర్యవేక్షించుకోవాలి.

**మధుమేహం ముప్పు**

మధుమేహం వంశపారంపర్యం. అయినప్పటికీ ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామాలతో మధుమేహాన్ని కొంత మేరకు వాయిదా వేయవచ్చు. కానీ తల్లితండ్రుల నుంచి సంక్రమించకుండా అడ్డుకోలేం! సాధారణంగా కొందరు ఆరోగ్యకరమైన ఆహార, జీవనశైలులను అనుసరించినంత కాలం మధుమేహం దరి చేరదు అనే అపోహలో ఉంటూ ఉంటారు. మధుమేహం చాప కింద నీరులా నిశ్శబ్దంగా శరీరాన్ని ఆక్రమిస్తుంది. లక్షణాలు స్పష్టంగా కనిపించవు కాబట్టి స్వల్ప స్థాయి మధుమేహం నిర్లక్ష్యానికి గురవుతూ, దీర్ఘకాలంలో గుండెకు చేటు చేసి, గుండెపోటు రూపంలో కుప్పకూల్చేస్తూ ఉంటుంది. ఈ పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే వంశపారంగా మధుమేహం సంక్రమించే వీలున్న వారు, క్రమం తప్పక రక్తంలోని చక్కెర మోతాదులను పరీక్షించుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలి. మధుమేహం ఎంత స్వల్పంగా ఉన్నప్పటికీ, వైద్యులు సూచించే మందులు వాడుకోవాలి. అంతే తప్ప వ్యాయామంతో మధుమేహాన్ని తగ్గించుకోగలమని అనుకోకూడదు. అలాగే కొందరు ఆరోగ్యాన్ని అంచనా వేయడం కోసం ఎండ్యురెన్స్ పరీక్ష లేదా స్ట్రెస్ పరీక్షల మీద ఆధారపడుతూ ఉంటారు. ఇలాంటి సందర్భాల్లో గుండె రక్తనాళాల్లోని స్వల్ప అవరోధాలు పరీక్షల్లో బయల్పడకపోవచ్చు. ఈ పరీక్షలు పెద్ద పెద్ద అవరోధాలను మాత్రమే కనిపెట్టగలుగుతాయనే విషయం అందరూ గుర్తు పెట్టుకోవాలంటున్నారు డాక్టర్ కతేరియా. మధుమేహులు వ్యాయామంలో భాగంగా శరీరాన్ని శ్రమకు లోను చేసినప్పుడు రక్తనాళాల్లోని ఈ మెత్తని అవరోధాలు ఒక్కసా రిగా ఊడి, కుప్పగా మారి, రక్త ప్రవాహానికి అడ్డుపడతాయని హెచ్చరిస్తున్నారాయన.

# యువతరానికి స్ఫూర్తి బాలలక్ష్మీగౌడ్



రంగు బాలలక్ష్మీగౌడ్... కష్టాలు, కన్నీళ్లు, అవమానాలు, ఛీత్కారాలు... సినిమా కథకు ఏమాత్రం తీసిపోదు ఆమె జీవితం. అన్నిటినీ భరించి... ఉద్యమ బాటలో నడిచి... యువతరానికి స్ఫూర్తిమంత్రమయ్యారు. మగరాయుడని వెక్కిరించారురంగు బాలలక్ష్మీగౌడ్... కష్టాలు, కన్నీళ్లు, అవమానాలు, ఛీత్కారాలు... సినిమా కథకు ఏమాత్రం తీసిపోదు ఆమె జీవితం. అన్నిటినీ భరించి... ఉద్యమ బాటలో నడిచి... యువతరానికి స్ఫూర్తిమంత్రమయ్యారు. ‘తెలంగాణ బీసీ కమిషన్’లో మొట్టమొదటి మహిళా సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తన పోరాట నేపథ్యాన్ని బాలలక్ష్మి ‘నవ్య’తో ఇలా చెప్పుకొచ్చారు.

“తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన క్షణం నా హృదయం ఆనందంతో ఉప్పొంగింది. ఏ తెలంగాణ కోసమైతే ప్రాణాలకు తెగించి పోరాడానో, ఆ తెలంగాణ రాష్ట్ర చిహ్నం చెంతన ఉన్నత హోదాలో కొలువుదీరడం ఎంతో ఉద్వేగానికి గురి చేసింది. ఆ మధుర క్షణంలో నా గతం కళ్లముందు కదలాడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ‘మర్రి ముచ్చాల’ అనే మారుమూల పల్లెటూరులో ఓ నిరుపేద కల్లుగీత కార్మికుడి కూతురినైన నేను... ఇవాళ ఇక్కడి వరకు రాగలిగానంటే అదంతా తెలంగాణ పోరాట ఫలితమే.

మా అమ్మానాన్న ఐలయ్యగౌడ్, సువర్ణ. ఐదుగురు కూతుళ్లలో పెద్దమ్మాయిని. అప్పుడు నాకు ఆరేళ్లు ఉంటాయి. ఒకరోజు తెల్లవారుజామున పోలీసులు మా ఇంటికొచ్చి, తాటి చెట్లు ఎక్కడం, కరెంటు పని తప్ప మరో లోకం తెలియని మా నాన్నను ‘నక్సలైట్ల ఇన్ఫార్మర్’ అంటూ చిత్రహింసలు పెట్టారు. తనకేమీ తెలియదని నాన్న మొత్తుకున్నా వినకుండా అరెస్టు చేశారు. ఐలయ్య పేరుగల మరొకరి కోసం గాలిస్తూ, అదే పేరుగల మా నాన్నను పొరపాటున తీసుకెళ్లామని తెలుసుకొని, తర్వాత విడుదల చేశారు. ఖాకీ డ్రెస్‌కు అంత పవర్ ఉంటుందని చూసి, నిర్ఘాంతపోయాను. పెద్దయ్యాక నేనూ పోలీసు అవ్వాలని బలంగా నిశ్చయించుకున్నా. అయితే మనం ఒకటి తలిస్తే, విధి మరొకటి తలుస్తుంది అన్నట్టు తొమ్మిదో తరగతిలో ఉండగానే నాకు పెళ్లి చేశారు. అది నా జీవితంలో పెద్ద కుదుపు.

**అక్కడే తొలి అడుగు...**

పెళ్లి అయ్యి నెలలు గడుస్తున్నా... అత్తింటివాళ్లు నన్ను తీసుకెళ్లలేదు. ‘బాధపడుతూ కూర్చోవద్దు. మళ్లీ చదువు కొనసాగించ’మని నాయనమ్మ చెప్పింది. మా ఊరి హైస్కూల్లో చేరదామని వెళితే... ‘విద్యా సంవత్సరం మధ్యలో చేరి, మళ్లీ ఫెయిల్ అయితే స్కూలుకు చెడ్డ పేరు’ అని హెడ్‌మాస్టర్ కుదరదన్నారు. ‘ఈ అమ్మాయి మంచి మార్కులు తెచ్చుకుంటుంది చూడండి’ అని సుధాకర్ మాస్టారు నచ్చజెప్పడంతో నన్ను తరగతి గదిలోకి వెళ్లనిచ్చారు. ఆయన అన్నట్టుగానే పదో తరగతిలో ఫస్ట్‌క్లాసులో ఉత్తీర్ణత సాధించాను. చేర్యాలలో ఇంటర్ పూర్తయ్యాక, సిద్ధిపేటలో డిగ్రీలో చేరాను. అక్కడ నాకు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి అవసరమైన సామాజిక అంశాలు పరిచయమయ్యాయి. మా తెలుగు అధ్యాపకుడు నందిని సిధారెడ్డి సారు కవిత్వం చదవడం ద్వారా తెలంగాణ అస్తిత్వ సోయి మాలో కలిగింది. గద్దరన్న పాటలు, ప్రొఫెసర్ జయశంకర్ సారు రాతలు, కాళోజీ కవితలు నాకు చైతన్య ప్రబోధాలయ్యాయి. వాటన్నింటి ప్రభావంతో ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష నాలో బలంగా నాటుకుంది.

**నా లక్ష్యం ముఖ్యం కాదనుకున్నా...**

నా జీవితాన్ని మలుపు తిప్పింది ఉస్మానియా విశ్వవిద్యాలయం. ఎకనామిక్స్ పోస్టు గ్రాడ్యుయేషన్‌కు ఆర్ట్స్ కళాశాలలో అడుగుపెట్టాను. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి సన్నద్ధమయ్యాను. అయితే ప్రిలిమ్స్‌లో విజయం సాధించినా, పరుగు పోటీలో కొద్ది తేడాతో అవకాశం చేజారింది. పీజీ పూర్తయ్యాక, ఉస్మానియా లా కాలేజీలో ఎల్‌ఎల్‌బీలో చేరాను. అది 2009... నవంబర్ 30. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మలుపు తీసుకొంటున్న సందర్భం... క్యాంపస్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో మొదటి సంవత్సరం లా పరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్స్ ద్వారా డీఎస్పీ కావచ్చన్న ఉద్దేశంతో ఓయూ హాస్టల్‌లోనే ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాను. ఆ సమయంలో నా పీజీ క్లాస్‌మేట్ శ్రీను ఫోన్ చేసి, ‘ఆర్ట్స్ కాలేజీ దగ్గర విద్యార్థుల తలకాయలు పగులుతుంటే, మీరు హాస్టల్‌లో కూర్చొని చదువుకుంటున్నారా’ అన్నాడు. అసలు ఏమైందా అని టీవీ పెడితే కానీ మాకు తెలియలేదు అంత పెద్దఎత్తున నిరసన జ్వాలలు ఎగసిపడుతున్నాయని. ఇక ఆలోచించలేదు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థినులను వెంటబెట్టుకుని ర్యాలీకి వెళ్లాను. ఆ రోజు నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. పోలీసు అవ్వాలన్న నా లక్ష్యంకన్నా తెలంగాణ సాధనే అత్యంత ముఖ్యం అనిపించింది.

**మొదటి అమ్మాయిని...**

మలి దశ తెలంగాణ పోరాటంలో భాగంగా ఓయూలో సాగిన రిలే నిరాహార దీక్షలో కూర్చున్న మొట్టమొదటి అమ్మాయిగా నన్ను గూడ అంజయ్య లాంటి ప్రముఖ కవి గుర్తించి, పూల మాలతో సత్కరించారు. నా జీవితంలో మరిచిపోలేని మధురానుభూతి అది. ఓయూ విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ అధికార ప్రతినిధిగా... విద్యార్థి మహాగర్జన, మహాపాదయాత్ర, ఛలో అసెంబ్లీ, మిలియన్ మార్చ్, పొలికేక ఇలా... తెలంగాణ కోసం సాగిన ప్రతి కార్యక్రమంలో ముందున్నాను. హైకోర్టులో తెలంగాణ న్యాయవాదుల దీక్షకు మద్దతుగా 30మంది విద్యార్థులను వెంట తీసుకెళ్లిన నన్ను ఒక లేడీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దారుణంగా కొట్టింది. నా కుడి చెయ్యి వెనక్కి విరిచిమరీ పిడిగుద్దులు గుద్దింది. ఇప్పటికీ ఆ చెయ్యి వెనక్కి వంచలేను. మరొక సందర్భంలో పోలీసులు ఉరికించి కొట్టడంతో స్పృహతప్పి పడిపోయాను. రబ్బరు బుల్లెట్లు, పెల్లెట్లు... ఒక్కటి కాదు, ఎన్నో దెబ్బలు తిన్నాను. అయినా, భయపడలేదు. ఒకరోజు మా నాన్న ఫోన్ చేసి ‘అమ్మా... నీకేమైనా అయితే భరించలేం. ఉద్యమాలు మనకు వద్దు’ అన్నాడు. ఆ వెంటనే అమ్మ కల్పించుకొని, ‘అది పోతే, మనకు ఇంకా నలుగురున్నారు.

అమ్మాయిని ఆపకు’ అన్న మాటలు... ఇప్పటికీ నా చెవుల్లో మార్మోగుతున్నాయి. ఒకటా రెండా... 500కు పైగా సభల్లో తెలంగాణ గళాన్ని వినిపించాను. నా మీద అటెంప్ట్ టు మర్డర్‌తో పాటు 30 కేసులు బనాయించారు. ఆ సమయంలో నా నలుగురు చెల్లెళ్లు ఆర్థిక సాయం అందించారు. మరెంతో మంది అండగా నిలిచారు. తెలంగాణ మలిదశ పోరాట చరిత్రలో ఆర్ట్స్ కాలేజీది ప్రముఖ అధ్యాయమైతే, అందులో నేనూ ఒక పేజీ అయినందుకు గర్వంగా ఉంది.

**కారు... కరెన్సీ లేకున్నా...**

అదే ఓయూ నుంచి ఎల్‌ఎల్‌ఎమ్ పట్టా పొందాను. ప్రస్తుతం అక్కడే ‘రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం’ అంశం మీద పీహెచ్‌డీ చేస్తున్నాను. 2016లో నన్ను రేవంత్ అన్న కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ కోఆర్డినేటర్‌గా, తుంగతుర్తి నియోజకవర్గం పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా... ఇలా నాకు అప్పగించిన ప్రతి బాధ్యతనూ శక్తివంచన లేకుండా నిర్వర్తించాను. నా నిజాయితీకి దక్కిన గుర్తింపు, గౌరవమే బీసీ కమిషన్ సభ్యురాలి పదవి. అన్ని పార్టీల్లో నన్ను అభిమానించేవాళ్ళు ఉన్నట్టే, అవమానించేవాళ్ళూ ఉంటారు. “సొంతిల్లు, కారులేని ఆమె ఎమ్మెల్యే ఎలా అవుతుంది. ఆటోల్లో బస్సుల్లో తిరిగే తనకు ఈ రాజకీయాలు అవసరమా’ అని నా ముందే హేళన చేసినవారున్నారు. ‘మగరాయుడు లెక్క కుర్తాపైజమా వేసుకుంటుంద’ని నా వస్త్రధారణను వెక్కిరించిన వారున్నారు. అవేవీ పట్టించుకోలేదు. నా అంతిమలక్ష్యం చట్టసభల్లో అడుగుపెట్టడమే. కారు, కరెన్సీ, ఖద్దరు లేకున్నా బహుజన ఆడబిడ్డలు రాజకీయాల్లో రాణించగలరన్న నమ్మకాన్ని కలిగించడానికి నా వంతు ప్రయత్నిస్తాను.”

నన్ను తెలంగాణ మలిదశ పోరాటంవైపు నడిపించిన నా క్లాస్‌మేట్ కందకట్ల శ్రీనివాసతో 2011లో నా వివాహమైంది. ఆయనది జనగాం దగ్గర నర్మేట గ్రామం. చేనేత కుటుంబ నేపథ్యం. నా మీద వాత్సల్యం కొద్దీ మా పెళ్లి పెద్దగా వ్యవహరించిన కొండా లక్ష్మణ్ బాపూజీ “నేత- గీత బంధం ఈనాటిది కాదు” అని మమ్మల్ని దీవించారు. మాకు ఒక అమ్మాయి. చే గువేరా మీద అభిమానంతో పాపకు ‘చేశ్రీ’ అని పేరు పెట్టాం.

**అలా కించపరచడం తగదు...**

తెలంగాణ మలిదశ పోరు సమయంలో మద్దతు ప్రకటించడానికి ఓ రోజు మా దీక్షా శిబిరానికి వచ్చిన ఒక నాయకుడు ప్రసంగిస్తూ, ‘మనమేమీ చేతులకు గాజులు తొడుక్కోలేదు’ అని ప్రస్తావించాడు. ఆయన మాటలకు నేను అడ్డుపడి, “అన్నా! ఆడవాళ్ళను కించపరిచేలా మాట్లాడద్దు” అని హెచ్చరించాను. ఆ నాయకుడు సభాముఖంగానే తన తప్పు ఒప్పుకొని క్షమాపణలు తెలిపాడు. ఈ రోజుకూ చాలామంది రాజకీయ నాయకులు ‘చీర, గాజులు’ అంటూ స్త్రీలను కించపరిచేలా మాట్లాడుతున్నారు. అలాంటి వాటిని ఒక మహిళగా ఉపేక్షించను.

# తల్లులకు.. హగ్ ఇవ్వొద్దు



వారం రోజులు ఊరెళితే అమ్మను చూడకుండా ఉండలేం. మాట్లాడకుండా అస్సలు ఉండలేం. ఇంటికి వచ్చిన వెంటనే ఆమెను హత్తుకుంటాం. ఆనందంతో తల్లీబిడ్డలిద్దరూ మురిసి పోతారు. ఇక, మదర్స్‌డే వచ్చిందంటే.. పాశ్చాత్య దేశాల్లో హగ్‌లు ఇచ్చుకోవడం సహజం. కరోనా వల్ల సామాజిక దూరం పాటించక తప్పడం లేదు. ‘మదర్స్‌డే శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే పిల్లలు.. తల్లికి హగ్ ఇవ్వకూడదు. అలాచేస్తే ఆమె ప్రాణాలకే ముప్పు తెచ్చినవాళ్లు అవుతారు’ అంటూ ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మదర్స్‌డే వేడుకను కూడా పదిమందికి మించి చేసుకోవద్దంటూ హెచ్చరించింది.

తల్లులకు ఎలాంటి కానుకలు ఇవ్వకూడదు. పూలబొకేలు కూడా దూరం నుంచే అందివ్వాలి. ఇంట్లో అందరూ ఒకటిన్నర మీటరు దూరం నుంచే అమ్మకు శుభాకాంక్షలు చెప్పాలి. ఎందుకంటే వయసు మీదపడిన మాతృమూర్తులకు కరోనా సులభంగా సోకే ప్రమాదం ఉంది.. పిల్లలూ జాగ్రత్త అంటూ ఆ ప్రభుత్వం సూచించింది. మదర్స్‌డే రోజున అమ్మను హగ్ చేసుకోవద్దంటూ ఒక దేశ ప్రభుత్వం.. ఇలా అధికారికంగా ఆదేశాలు జారీచేయడం బహుశా ఇదే తొలిసారి అనుకుంటా.

# ముఖం మెరిపిద్దామిలా



అందం కనిపించాలని అందరూ కోరుకుంటారు. అయితే రసాయనాలు ఉండే సౌందర్యసాధనాలు వాడకుండా, ఇంట్లో ఉండే వాటితోనే సహజంగా ఫేస్ ప్యాక్ తయారు చేసుకుని ముఖం అందంగా మార్చుకోవచ్చు.

ఒక గిన్నెలో నాలుగు చెంచాల శనగపిండి, కొంచెం పసుపు, రోజ్ వాటర్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ అంతా ప్యాక్‌లా వేయాలి. అరగంట తరువాత నీళ్లతో కడిగేయాలి. ఈ ప్యాక్ చర్మం తేమను కోల్పోకుండా చేస్తుంది.పావు కప్పు బొప్పాయి గుజ్జులో ఒక చెంచా తేనే వేసి కలిపి ముఖంపై రాయాలి. 20 నిమిషాల తరువాత నీటితో కడగాలి. దీని వల్ల ముఖంపై మొటిమలు తగ్గుతాయి.అరకప్పు దోస ముక్కలను పేస్టులా చేసి అందులో చెంచా పెరుగు కలిపి ముఖం, మెడకు పట్టించి ఆరిపోయాక కడిగేసుకోవాలి. ఈ ప్యాక్‌తో చర్మం తేమను కోల్పోకుండా ఉంటుంది.ఒక పండిన అరటిపండును గుజ్జుల చేసి, అందులో ఒక చెంచా పాలు, చెంచా తేనె వేసి కలపాలి. దీనిని ముఖంపై రాస్తూ సున్నితంగా మర్దన చేయాలి. ఇరవై నిమిషాల తరువాత చల్లని నీళ్లతో కడిగేయాలి. దీని వల్ల చర్మంపై మురికి పోయి మెరుస్తుంది.రెండు టేబుల్ స్పూన్ల బార్లీ గింజల పొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో కొంచెం వేడి నీళ్లు పోసి ముద్దలా చేయాలి. దీనిని ముఖంపై రాసి పావు గంట తరువాత కడిగేయాలి. ఈ ప్యాక్ వల్ల చర్మంపై మృతకణాలు తొలగి ముఖం అందంగా మారుతుంది.




## కొత్త తరం ఎస్‌యూవీల కోసం 'న్యూఐక్యూ' ప్లాట్‌ఫామ్



**ముంబై-నవభూమి:**దేశీయ మార్కెట్ సహా అంతర్జాతీయ మార్కెట్‌కు కొత్త తరం స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల (ఎస్‌యూవీ)ను అందించడం లక్ష్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం) 'న్యూఐక్యూ' పేరిట ఒక కొత్త ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా నాలుగు ఎస్‌యూవీ కాన్సెప్ట కార్లు.. విజన్.ఎస, విజన్.టీ, విజన్.ఎసఎక్స్‌టీ, విజన్.ఎక్స్‌లను కూడా ఆవిష్కరించింది. ఈ సరికొత్త మాడ్యులర్ వేదికపై తొలి ఉత్పత్తిని 2027 లో మార్కెట్లోకి తేవాలన్నది తమ లక్ష్యమని ఈ కొత్త వేదిక, కాన్సెప్టలను విడుదల చేసిన సందర్భంగా గ్రూప్ సీఈఓ అనిష్ షా చెప్పారు. ప్రపంచ మార్కెట్లో ఇంతవరకు ఎవరూ ప్రవేశించని విభాగంలోకి అడుగు పెట్టేందుకు ఈ కొత్త వేదిక రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానంగా ఈ కాన్సెప్ట్ ఎస్‌యూవీలు 4 మీటర్ల లోపు నిడివి గల మిడ్‌సైజ్ ఉత్పత్తులని షా తెలిపారు.

## యూపీఐ యూజర్లకు అలర్ట్.. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ తెరమరుగు



**న్యూఢిల్లీ-నవభూమి:**యూపీఐ యాప్స్‌లో కనిపించే 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ త్వరలో కనుమరుగుకానుంది. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ యూపీఐలో అందుబాటులో ఉండదు. ఈ ఫీచర్ ద్వారా ఎలాంటి లావాదేవీలను ప్రోసెస్ చేయొద్దని ఆర్బీఐ బ్యాంకులను ఇప్పటికే ఆదేశించింది. ఈ ఫీచర్ కారణంగా పలువురు సైబర్ మోసాల బారిన పడ్డ ఘటనలు వెలుగు చూడటంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏమిటీ ఫీచర్..వాస్తవానికి సదుద్దేశంతోనే ఈ ఫీచర్‌ను ప్రారంభించారు. ఫ్రెండ్స్, లేదా సహోద్యోగులను డబ్బులు అడగాల్సిన సందర్భాల్లో మర్యాదగా ఓ చిన్న రిక్వెస్ట్‌ను ఈ ఫీచర్ ద్వారా పంపించొచ్చు. నేరుగా డబ్బులు ఇవ్వాలని అడగడం మొహమాటం అనుకుంటే ఈ ఫిచర్‌తో అవతలి వారికి సున్నితంగా డబ్బుల విషయాన్ని గుర్తు చేయొచ్చు. యూపీఐ సేవలు మరింతగా విస్తృతమయ్యేందుకు ఉద్దేశించిన ఈ ఫీచర్‌ను మోసగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని డబ్బులు దండుకోవడం ప్రారంభించారు. అమాయకులను టార్గెట్ చేస్తూ మనీ రిక్వెస్టులను పంపించేవారు. ఈ ఫీచర్‌పై అంతగా అవగాహన లేని వారందరూ తెలియక స్క్రీన్‌పై స్వైప్ చేసే సరికి డబ్బులు బదిలీ అయిపోయేవి. మోసం జరిగినట్లు తెలిశాక లబోదిబోమనడం మినహా మరో మార్గం ఉండేది కాదు. ఈ నేపథ్యంలో యూపీఐకి మనీ రిక్వెస్ట్ ఫీచర్ భద్రతాపరంగా ఓ బలహీనమైన ఆప్షన్‌గా మారింది. దీన్ని సరిదిద్దకపోతే మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో రంగంలోకి దిగిన ఆర్బీఐ ఈ ఫీచర్‌కు ఫుల్ స్టాప్ పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, యూపీఐ యాప్స్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వ్యక్తుల మధ్య నేరుగా బదిలీలకు (పీ2పీ) ఉద్దేశించిన మనీ రిక్వెస్ట్ ద్వారా ఎటువంటి లావాదేవీలను అక్టోబర్ 1 నుంచి అనుమతించొద్దని పేర్కొంది. ఈ ఫీచర్ తెరమరుగైనా యూజర్లపై పెద్దగా ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఇకపై డబ్బు ట్రాన్స్‌ఫర్స్ అన్నీ యూపీఐ ఐడీ లేదా ఫోన్ నెంబర్ ద్వారానే చేయాల్సి ఉంటుంది. అంటే.. యూపీఐలోని ఇతర ఫీచర్‌లు అన్నీ యథాతథంగా కొనసాగుతాయి. క్యూఆర్ కోడ్స్, డెలివరీ యాప్స్, యూపీఐ ఐడీ ద్వారా ఎప్పటిలాగే చెల్లింపులు చేసుకోవచ్చు.

## స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు..ఫెస్టివల్ సీజన్‌లో వినియోగదారులపై ప్రభావం



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తే బిల్ కొంచెం ఎక్కువగా అనిపించిందా? దీనికి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇండియాలో అగ్రగామిగా ఉన్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ, పలు ప్రాంతాల్లో తన ఫీజును రూ. 14కి పెంచింది . ఇది దాదాపు 17% పెంపు.

కానీ ఇది తాత్కాలిక చర్య అని కంపెనీ చెబుతోంది. ఫెస్టివల్ సీజన్ సమయంలో కొన్ని హై డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ఆర్డర్లను హ్యాండిల్ చేయడం కోసం ఈ ఫీజు పెంపు చేసినట్టు తెలుస్తోంది. ఇది లాంటి సర్జ్ ప్రైసింగ్ విధంగా అనిపించవచ్చు.స్విగ్గీ చెబుతోందే ఇది స్థిరమైన మార్పు కాదు. పండుగల సమయంలో మాత్రమే అమలవుతోంది. దీని తర్వాత అదే విధంగా కొనసాగుతుందా లేదా అనేది ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్లాట్‌ఫారమ్ ఫీజు 2023లో మొదట ప్రవేశపెట్టినప్పుడు కేవలం రూ. 2 మాత్రమే. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో అది రూ. 14కి చేరింది, అంటే 600% పెరిగింది. ఇది చిన్నదిగా అనిపించిన ఫీజు ఇప్పుడు బాగా పెరిగింది. ప్రత్యర్థి జొమాటో మాత్రం తన ఫీజును ఇప్పటికీ రూ. 10 వద్ద కొనసాగిస్తోంది.

ఇది ఒక్క స్విగ్గీ విషయంలోనే కాదు. ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ రంగంలో మొత్తం చూస్తే %వజ్మ్‌శీ, దీఅస్త్రఝ్ఱంఎవ్, ×అర్ఝ్ఝ్ఱతీ, దీశ్రీఱఅఎ్‌% లాంటి సంస్థలు కూడా ప్లాట్‌ఫామ్ లేదా హ్యాండ్లింగ్ ఫీజులను మెల్లిగా పెంచుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫీజులు రూ. 9 నుంచి రూ. 15 వరకు ఉన్నాయి. ఇది సగటు ఆర్డర్ విలువలో ఇది 1% నుంచి 3% వరకూ ఉంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఈ ఫీజులు పెరిగినా కూడా వినియోగదారుల ఆర్డర్లు తగ్గడం లేదు.

ఒక్కో యాప్ ఒక్కో పేరుతో ఫీజులను చూపిస్తుంటుంది. హ్యాండ్లింగ్ ఫీజు, కన్వీనియెన్స్ ఛార్జ్ లేదా స్మాల్ ఆర్డర్ ఫీజు. వీటి ఉద్దేశం మాత్రం ఒక్కటే, రెవెన్యూ పెంచుకోవడం. స్విగ్గీ, జొమాటో లాంటి కంపెనీలు ఒక్కో ఆర్డర్ పై రూ. 5 ఫీజు పెంచినా, లక్షల ఆర్డర్ల స్థాయిలో చూస్తే ఇది కోట్ల ఆదాయంగా మారుతుంది. గతంలో ఈ కంపెనీలు డిస్కౌంట్లు, ఫ్రీ డెలివరీలతో కస్టమర్లను ఆకర్షించేవి. ఇప్పుడు వారు ప్రాఫిట్ చేయాలనే దిశగా మారుతున్నట్లుగా అనిపిస్తుంది.

## జీఎస్‌టీలో మలివిడత సంస్కరణలు




**న్యూఢిల్లీ-నవభూమి:** జీఎస్‌టీ వ్యవస్థను సమూలంగా సంస్కరించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ప్రతిపాదనలు చేసింది. వచ్చే నెలలో జరిగే జీఎసటీ మండలి సమావేశంలో దీనిపై చర్చజరగనుంది. పన్ను ఎగవేతలు, బోగస్ ఇన్వాయిసలతో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) స్వాహాకు చెక్ చెప్పేలా ఈ సంస్కరణలు ఉంటాయని అధికార వర్గాలు చెప్పాయి. వేగంగా జీఎసటీ రిజిస్ట్రేషన్, రిటర్న్‌ల ప్రాసిసెంగ్, రిఫండ్‌ల క్లియరెన్స్ ఉండేలా ఈ సంస్కరణలు ఉంటాయని సమాచారం. ఈ సంస్కరణలను అధికార వర్గాలు 'మలివిడత జీఎసటీ సంస్కరణలు'గా అభివర్ణించాయి. ఈ సంస్కరణలతో జీఎసటీ పన్ను చెల్లింపుదారులపై కంప్లయెన్స్ (అమలు) భారం తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ సంస్కరణల్లో భాగంగా కొత్త వ్యాపార సంస్థలు, స్టార్టప్ కంపెనీల జీఎసటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మూడు రోజుల్లో పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే ఎగుమతిదారులు, ఇన్వర్టెడ్ డ్యూటీ చెల్లింపు విధానంలో ఉన్న జీఎసటీ చెల్లింపుదారులతో సహా 80 శాతం రిటర్న్‌ల రిఫండ్స్‌ను, రిటర్న్ ఫైల్ చేసిన వెంటనే వేగంగా క్లియర్ చేయాలని ప్రతిపాదించారు. ముందుగానే పూర్తి చేసిన రిటర్న్‌ల ద్వారా రిటర్న్‌ల ఫైలింగ్ ప్రక్రియ మరింత సులభమవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

## సామాన్యులకు రోజుకు రూ. 1.50తో 10 లక్షల బెనిఫిట్.. రూ.2లతో 15 లక్షలు!



**విజయవాడ-నవభూమి:**విజయవాడలో ఒక వ్యక్తి అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లారు. ఊపిరితిత్తుల్లో సమస్య అని.. ఆపరేషన్ చేయాలని చెప్పారు వైద్యులు. దానికి రూ. లక్ష వరకు ఖర్చవుతుందని అన్నారు. ఆయన దగ్గర మాత్రం అంత డబ్బులేదు. ఆపరేషన్ వాయిదా వేసుకుంటే కొంత కాలం తర్వాత ఈ మొత్తం ఇంకా పెరిగింది. ఏం చేయాలో తోచలేదు.

ఇలాంటి ఘటనలు ఒకటో రెండో కాదు.. నిత్యం వందల్లో.. వేలల్లో కనిపిస్తూనే ఉంటాయి. అనుకోని పరిస్థితుల్లో ఇలా ప్రమాదాల బారిన పడటంతో గాయాలైనా.. లేదా అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరాల్సి వచ్చినా చాలా ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. కొన్ని సార్లు తాత్కాలిక వైకల్యం బారిన కూడా పడుతుంటారు. అయితే ఇలాంటి సమయాల్లో ఆర్థిక రక్షణ అందించేందుకు.. కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు ప్రైవేట్ బీమా పాలసీలు చాలానే ఉన్నాయి. అయితే ఇక్కడ ప్రీమియం చాలా ఎక్కువగా ఉందని వెనుకడుగు వేస్తుంటారు. జనాలు ఆసక్తి కనబర్చట్లేదు. మధ్యతరగతికి ఇది భారంగా మారింది. ఈ క్రమంలోనే సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే విధంగా.. భారత తపాలా శాఖ ప్రమాద బీమా పాలసీల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక్కడ ఆదిత్య బిర్లా క్యాపిటల్ సంస్థతో సంయుక్తంగా ప్లాన్స్ లాంచ్ చేసింది.౧౧ ఈ బీమా పాలసీలను 18-65 మధ్య వయస్కులు ఎవరైనా తీసుకోవచ్చు. దగ్గర్లోని తపాలా కార్యాలయానికి వెళ్తే సరిపోతుంది. ఇక్కడ ఆధార్ కార్డు, దానికి లింక్ అయిన ఫోన్ నంబర్ ఉండాలి. వైద్య పరీక్షలు తప్పనిసరి. ఇది సాయుధ బలగాలకు వర్తించదు.

ఇక్కడ రెండు రకాల ప్రీమియంలు అందుబాటులో ఉన్నాయి. ఏడాదికి రూ. 549 ప్రీమియంతో అకాల మరణాలకు రూ. 10 లక్షలు, రూ. 749 ప్రీమియంతో చూస్తే 15 లక్షల బెనిఫిట్ అందించే పాలసీలు ఉన్నాయి. అంటే వీటిల్లో రోజు లెక్కన చూసుకుంటే వరుసగా రూ . 1.50బీ రూ. 2 చొప్పున పక్కనబెడితే చాలు. ఈ ప్రీమియం చెల్లిస్తే.. ప్రమాదం జరిగి శాశ్వత వైకల్యం బారిన పడితే పూర్తి బీమా వస్తుంది. ఇంకా పక్షవాతానికి గురైనా, అంగ వైకల్యం వచ్చినా కూడా పూర్తిగా చెల్లిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో వైద్య ఖర్చులు రూ. 30 వేలు, ప్రమాదమై ఆస్పత్రిలో ఉండాల్సిన అవసరం లేనప్పుడు 10 సార్లు.. రూ. 1500 విలువైన కన్సల్టేషన్స్ లభిస్తాయి. ఆస్పత్రిలో ఉండాల్సి వస్తే రూ. 60 వేల వరకు చెల్లిస్తారు. ఇంకా ఇక్కడ గరిష్టంగా ఇద్దరు పిల్లలకు విద్యా ప్రయోజనం కింద రూ. 1 లక్ష వరకు వస్తుంది. ప్రమాదం జరిగిన వ్యక్తి కోమాలోకి వెళ్తే రూ. లక్ష వరకు కవరేజీ అందిస్తారు. తలకు గట్టి దెబ్బ తగిలి మానసికంగా ఇబ్బంది పడితే 4 కన్సల్టెంట్స్ ఫ్రీ. ఎముకలు విరిగినా ఖర్చుల కోసం రూ. లక్ష వరకు వస్తుంది. ప్రమాదం వేరే దగ్గర జరిగి అతడు మరణిస్తే.. కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి వచ్చేలా రూ. 25 లక్షల వరకు అందిస్తారు. మృతి చెందిన వ్యక్తి అంత్యక్రియల కోసం అతడి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు అందిస్తారు.

## రూ. 10 వేల పొదుపుతో 25 ఏళ్లకు ఎంతొస్తుంది..



**ముంబై-నవభూమి:**మనం సంపాదించే వయసులోనే డబ్బును కూడబెడుతూ ఉండాలి. అనవసర ఖర్చులు చేయకుండా.. పొదుపు చేస్తూ.. దీనిని మంచి పెట్టుబడి పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తుండాలి. ఇలా లాంగ్ రన్‌లో పెద్ద మొత్తంలో సంపద సృష్టించాలి. ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నంత కాలం బాగానే ఉంటుంది. ఒక్కసారి ఉద్యోగం పోయినప్పుడో.. లేదా రిటైర్మెంట్ తర్వాతనో బతికేందుకు.. ఇప్పుడు ఖర్చులు బాగా చేసుకుంటూ పోతే బతకలేం. అందుకే.. రిటైర్మెంట్ ఫండ్ గురించి చిన్న వయసులోనే ఆలోచించాలి. అందుకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళిక ఉండాలి. ఇదే సమయంలో.. మీరు ఎన్నేళ్ల పాటు ఇన్వెస్ట్ చేస్తారు. నెలకు ఎంత ఆదా చేస్తారు.. ఇలా మీ లక్ష్యాలు ఉండాలి. ఇంకా రిటైర్మెంట్ సమయానికి మీకు ఆ మొత్తం సరిపోతుందా అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇన్వెస్ట్ చేస్తుంటారు. ఇక్కడ దీర్ఘకాలంలో సగటు రాబడి బాగానే ఉంటుంది. ఇప్పుడు మనం రూ. 5 లక్షలు ఒకేసారి ఇన్వెస్ట్ చేసినట్లయితే సగటున 8 శాతం వార్షిక రాబడితో ఇది 30 ఏళ్లకు రూ. 50.32 లక్షలు వస్తుంది. అంటే సంపద 10 రెట్లు పెరిగిందని చెప్పొచ్చు.

ఇది బాగానే ఉంది కదా అనుకునేందుకు వీల్లేదు. ఎందుకంటే మనం ఇక్కడ ద్రవ్యోల్బణం ప్రభావం గురించి కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. ద్రవ్యోల్బణం అనేది రోజురోజుకూ పెరుగుతూ వెళ్తుంటుంది. అంటే ద్రవ్యోల్బణం పెరుగుతున్న కొద్దీ.. కొనుగోలు శక్తి తగ్గుతుందని చెప్పొచ్చు. అంటే.. ఇప్పుడు రూ. లక్ష పెడితే వచ్చే వస్తువులు.. భవిష్యత్తులో రావు. ఇంకా ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. అన్నింటి ధరలు పెరుగుతూ వెళ్తుంటాయి కాబట్టి.. ఇక్కడ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందన్నమాట. కాబట్టి.. ఇది సరిపోతుందనుకుంటే మనల్ని మనం మోసం చేసుకుంటున్నట్లే.

౧౧ ఇంకా నెలకు రూ. 10 వేల సిప్‌ను 20 ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేసినట్లయితే.. ఇక్కడ కూడా 8 శాతం సగటు రాబడితో 20 ఏళ్లకు రూ. 56.89 లక్షలు వచ్చాయి. అయితే ఇదే మొత్తంతో ఇప్పుడు కొనుగోలు చేసినంత.. 20 ఏళ్లకు చేయొచ్చా అంటే కాదనే చెప్పొచ్చు. మింగేస్తున్న ద్రవ్యోల్బణం..

ఇప్పుడు మనం ద్రవ్యోల్బణం ప్రభావం లేకుంటే.. ప్రభావం ఉంటే.. ఎంత రిటర్న్ వస్తాయో లెక్కలేసుకుందాం. రూ. 10 వేల సిప్‌ను సగటున 8 శాతం వార్షిక రిటర్న్ లెక్కన చూస్తే 25 ఏళ్లకు మీ పెట్టుబడి రూ. 60 లక్షలు కాగా.. మొత్తం చేతికి రూ. 91 లక్షలపైనే వస్తుంది. ఇదే 5 శాతం ద్రవ్యోల్బణం లెక్కన చూస్తే గనుక ఈ మొత్తం దాదాపు రూ. 43 లక్షలుగానే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. అంటే ఇప్పుడు రూ. 91 లక్షలతో కొనుగోలు అప్పటికి దీంతో దాదాపు సగమే కొనుగోలు చేయొచ్చు. అందుకే ఇక్కడ మీరు పెట్టే పెట్టుబడుల్లో చాలా వరకు ద్రవ్యోల్బణమే మింగేస్తుంది. అయితే ఇక్కడ దీనిని అధిగమించేందుకు.. ఈక్విటీ, డెట్ రెండింటినీ పోర్ట్‌ఫోలియోల్లో చేర్చుకోవాలని.. ఇంకా ఆదాయం పెరుగుతున్న కొద్దీ పెట్టుబడి మొత్తాన్ని పెంచుకుంటూ పోవాలని సూచిస్తున్నారు.

## రూ.1508కే ఫ్లైట్ టికెట్..




**ముంబై-నవభూమి:** మీరు ఏదైనా టూర్ ప్లాన్ చేస్తున్నారా? మీ ఊరికి విమానంలో వెళ్లాలనుకుంటున్నారా? మీరు ఒక్కసారైనా విమానం ఎక్కాలని కలలుగంటున్నారా? అయితే మీలాంటి వారి కోసమే దేశీయ దిగ్గజ విమానయాన సంస్థల్లో ఒకటైన ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. కేవలం బస్ టికెట్ ధరకే విమాన ప్రయాణం కల్పిస్తోంది. దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీని సూచిస్తూ కేవలం రూ.1508కే ఫ్లైట్ జర్నీ కల్పిస్తోంది. ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో ఈ టికెట్ రేట్లు వర్తిస్తాయి. మరి ఈ ఆఫర్ వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం. ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (%×అంఅ+శీ%) తమ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో వన్-వే ఫేర్స్ ఆఫర్ అందిస్తోంది. ఇండిగో వెబ్‌సైట్, ఇండిగో మొబైల్ యాప్ లేదా ఇండిగో లేదా ఇండిగో వాట్సాప్ నంబర్ 7065145858 ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు. ఆగస్టు 15, 2025 నుంచి ఆగస్టు 18, 2025 అర్ధరాత్రి వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. అయితే, టికెట్ బుకింగ్‌కి ప్రయాణానికి కనీసం ఏడురోజుల వ్యవధి ఉండాలి. అంటే మీరు ఆగస్టు 22, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు ఎప్పుడైనా ప్రయాణం చేయవచ్చు. ఈ ఆఫర్ సమయంలో వన్-వే టికెట్ ధరలు రూ. 1508 నుంచి ప్రారంభమవుతున్నాయి. అంతర్జాతీయ మార్గాల్లో రూ. 4608 నుంచి టికెట్ ధరలు మొదలవుతున్నాయి. బిజినెస్ క్లాస్ టికెట్ ధరలు రూ. 10,008 నుంచి మొదలవుతున్నాయి. దేశీయ మార్గాల్లో ముంబై-ఛత్రపతి శంభాజీ నగర్, అమృత్ సర్ - శ్రీనగర్, పుణె- సూరత్, అహ్మదాబాద్- డియూ, కడపా- హైదరాబాద్, డియూ- అహ్మదాబాద్, డియూ- సూరత్, సూరత్- డియూ, ఛండీగఢ్- ధర్మశాల, గొండియా- హైదరాబాద్, మైసూర్- చెన్నై, కడపా- చెన్నై, కడపా- విజయవాడ మధ్య రూ. 1508కే టికెట్లు కల్పిస్తున్నారు. ఇక ఢిల్లీ- ఢాకా, ఢిల్లీ- కాఠ్మాండు, హైదరాబాద్- ఢాకా మధ్య టికెట్ ధరలు రూ. 4608 నుంచి మొదలవుతున్నాయి.

ప్రీ పెయిడ్ అదనపు బ్యాగేజ్‌పైన 15 శాతం తగ్గింపు ఆఫర్ ఇస్తోంది. అలాగే ఇంటర్నేషనల్ సెక్టార్‌లో 15 కిలోలు, 20 కిలోలు, 30 కిలోలపై తగ్గింపు లభిస్తుంది. ఇక ప్రీ బుక్ మీల్స్‌పై 15 శాతం ఆఫర్ ఇస్తోంది. స్టాండర్డ్ సీట్ ఎంపికపై 15 శాతం తగ్గింపు ఇస్తోంది. ఇంటర్నేషనల్ మార్గాల్లో రూ.999తో జీరో క్యాన్సలేషన్ ప్లాన్ అందిస్తోంది. పూర్తి వివరాలకు ఇండిగో అధికారిక వెబ్‌సైట్ చూడవచ్చు.

## పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్



**ముంబై-నవభూమి:**భారత్ సహా ప్రపంచ దేశాల్లో బంగారానికి ఊహించని రీతిలో డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. అత్యంత ఖరీదైన లోహాల్లో ఇదొకటి. వినియోగంలోనూ ముందువరుసలో ఉంటుంది. ఇక భారత్ విషయానికి వస్తే.. పెద్ద మొత్తంలో బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. కేంద్ర బ్యాంకు కూడా విపరీతంగా కొనుగోలు చేసి బంగారు నిల్వల్ని పెంచుకుంటుంది. బంగారాన్ని వినియోగించే దేశాల్లో కూడా భారత్.. చైనా తర్వాత రెండో స్థానంలో ఉంటుంది. ఇక పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుక అనగానే ముందుగా మనకు గుర్తొచ్చేది బంగారమే. ఇది అంతలా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఇంకా బంగారం కేవలం ఆభరణమే కాదు.. పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మంచి సాధనం. పసిడితో పాటు వెండికి కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. అనిశ్చితి, సంక్షోభం సమయంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా ఇది పనిచేస్తుందన్న కారణంతోనే దీనిని తమ దగ్గర ఉంచుకుంటుంటారు జనం. ఇటీవల రష్యా- ఉక్రెయిన్, ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధాలు చూశాం. మరోవైపు అమెరికా.. ప్రపంచ దేశాలపై దిగుమతి సుంకాల భారం మోపుతోంది. దీంతో అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలోనే సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ మరింత పెరిగింది.

అయితే ఇటీవల ఈ ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, బంగారంపై దిగుమతి సుంకాలు విధించట్లేదని యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో రేట్లు దిగొస్తున్నాయి. గత వారం రోజులుగా రేట్లు పతనం అవుతున్నాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో మరింత పడిపోగా.. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 3335 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సిల్వర్ రేటు 38 డాలర్ల మార్కు వద్ద ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 87.53 వద్ద స్థిరంగా ఉంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా గోల్డ్ రేట్లు పడిపోతున్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్స్ పుత్తడి ధర రూ. 100 తగ్గడంతో తులం రూ. 92,800 కు చేరింది. దీనికి ముందు వరుసగా రూ. 50, రూ. 800, రూ. 700, రూ. 250 ఇలా తగ్గింది. ఈ క్రమంలో వారం వ్యవధిలో రూ. 1900 దిగొచ్చింది. మరోవైపు 24 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు ప్రస్తుతం రూ. 110 తగ్గి రూ. 1,01,240 కి చేరింది. బంగారం రేట్లు తగ్గినప్పటికీ.. వెండి ధర మాత్రం స్వల్పంగా పెరిగింది. హైదరాబాద్ నగరంలో తాజాగా రూ. 100 పెరిగి కేజీకి రూ. 1,26,100 వద్ద కొనసాగుతోంది. గోల్డ్, సిల్వర్ రేట్లు అన్ని చోట్లా ఒకేలా ఉండవు. స్థానిక పన్ను రేట్లను బట్టి ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి.

## మార్కెట్లకు వచ్చే 2-3 నెలలు కీలకం



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో దేశీయ స్టాక్ మార్కెట్ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. ఇదే అదునుగా విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) పొలోమంటూ అమ్మకాలతో హోరెత్తిస్తున్నారు. దీంతో మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు బేర్‌మంటున్నాయి. రిటైల్ మదుపరులూ బేజారవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లో వచ్చే రెండు, మూడు నెలలు చాలా కీలకంగా ఉంటాయని అంటున్నారు యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) సీఈఓ మధు నాయర్. స్టాక్ మార్కెట్ల గమనం, పెట్టుబడులు, సుంకాల ప్రభావం వంటి తదితర అంశాలపై ఆయన ఇష్ఠాగోష్ఠిగా ముచ్చటించారు. ఆ వివరాలు..ప్రస్తుతం మన మార్కెట్ చాలా ఆసక్తికరంగా కనిపిస్తోంది. ఒకవైపు అమెరికా సుంకాల పోటు, కొనసాగుతున్న అంతర్జాతీయ ఉద్రికత్తల ఒత్తిళ్లతో ఎఫ్‌పీఐలు అమ్మకాలు పెంచాయి. మరోవైపు చక్కటి ద్రవ్య విధానాలు, మెరుగైన జీడీపీ వృద్ధి రేటుతో మిగతా దేశాలతో పోలిస్తే మన ఆర్థిక పటిష్ఠంగా ఉంది. వచ్చే రెండు మూడు నెలలు మన మార్కెట్‌కు అత్యంత కీలకంగా భావించాలి. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరితే ప్రస్తుత అనిశ్చితి చాలా వరకు తగ్గి మార్కెట్ స్థిరపడే అవకాశం ఉంది. రిటైల్ మదుపరుల పెట్టుబడి వ్యూహం ఎలా ఉండాలి?స్వల్పకాలంలో మార్కెట్ ఆటుపోట్లు ఎలా ఉంటాయో ఊహించలేం. దీన్ని దృష్టిలో ఉంచుకుని రిటైల్ మదుపరులు తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా దీర్ఘకాలిక దృష్టితో మంచి కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టాలి. ఇలాంటి పెట్టుబడులు దీర్ఘకాలంలో మంచి లాభాలు పంచుతాయని అనుభవాలు చెబుతున్నాయి. అయితే ఇందుకు క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి వ్యూహం కీలకం. ప్రస్తుత ఆటుపోట్ల నేపథ్యంలో క్రమానుగత పెట్టుబడులు (సిప్), క్రమానుగత బదిలీ పథకాలు (ఎస్‌టీపీ) ఇందుకు బాగా ఉపయోగపడతాయి. ఈ వ్యూహాల ద్వారా షేర్ల సగటు కొనుగోలు ధర తగ్గడంతో పాటు పెట్టుబడులపై మార్కెట్ ఆటుపోట్ల ప్రభావం పెద్దగా ఉండదు. సరైన సమయంలో పెట్టుబడి పెట్టలేక పోయామే అనే బెంగ కూడా ఉండదు. వడ్డీ రేట్లు మరింత తగ్గుతాయా?జీడీపీ వృద్ధి రేటుకు కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ సమీప భవిష్యత్‌లో మన దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం 2 నుంచి 4 శాతం మించకపోవచ్చు. సుంకాల ముప్పు ఉన్నా ప్రస్తుతం మన ఆర్థిక పరిస్థితి చాలా వరకు స్థిరంగానే ఉన్నాయి. కాబట్టి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కీలక రెపో వడ్డీ రేటు ఇంకా తగ్గించే అవకాశం తప్ప పెంచే అవకాశం కనిపించడం లేదు. అమెరికాతో వ్యాణిజ్య ఒప్పందం కుదరకపోతే ఏయే రంగాలపై ప్రభావం పడొచ్చు?అమెరికాకు ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడిన రత్నాభరణాలు, టెక్స్‌టైల్, రొయ్యల కంపెనీలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు బాగా దెబ్బతినే అవకాశం ఉంది. అమెరికా మార్కెట్‌పై ఆధారపడిన కొన్ని భవన నిర్మాణ పరికరాల కంపెనీలపైనా ఒత్తిడి తప్పదు. పటిష్ఠంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ పెట్టుబడులు, పెరుగుతున్న కంపెనీల రాబడులు, కోలుకుంటున్న పట్టణ, గ్రామీణ వినియోగం మన మార్కెట్‌కు ఉన్న ప్రత్యేక సానుకూల అంశాలు. పొంచి ఉన్న అమెరికా సుంకాల పోటు, అంతర్జాతీయ ఉద్రిక్తతలు, చమురు ధరల్లో ఆటుపోట్లు, ఎఫ్‌పీఐల అమ్మకాలు పెద్ద ప్రతికూల అంశాలు. ప్రధాన దేశాల ద్రవ్య విధానాలను కూడా మనం జాగ్రత్తగా గమనిస్తుండాలి. ప్రస్తుత అంతర్జాతీయ అనిశ్చితిలో పసిడి ఆకర్షణీయంగానే కనిపిస్తోంది. కరెన్సీ, రిజర్వ్‌ల నష్టభయాన్ని తట్టుకునేందుకు దాదాపు అన్ని దేశాలు కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొని పెట్టుకుంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు, అంతర్జాతీయ ఉద్రికత్తలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడికి ఉన్న ప్రాముఖ్యత మరింత పెరిగింది. కాబట్టి మధ్యకాలికంగా చూస్తే బంగారం ధర మరింత పెరిగే అవకాశమే కనిపిస్తోంది. మ్యూచువల్ ఫండ్స్‌తో పాటు ఇతర వ్యాపారాల్లోకి విస్తరించబోతున్నాం. మా దీర్ఘకాలిక వృద్ధి వ్యూహంలో భాగంగా మారుతున్న మదుపరుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక ఇన్వెస్టమెంట్ ఫండ్ (ఎస్‌ఐఎఫ్), ప్రత్యామ్నాయ పెట్టుబడి పథకాల (ఏఐఎఫ్)ను ప్రారంభించబోతున్నాం. వీటికి తోడుగా గిఫ్ట్ సిటీ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫఎసీ) ఏర్పాటు చేసి విదేశీ మదుపరులకూ మా సేవలు అందించబోతున్నాం. ఈ చర్యలతో యూనియన్ ఏఎంసీ సమగ్ర ఆర్థిక సేవల సంస్థగా ఎదగనుంది.

## పబ్లిక్ ఇష్యూకి ఆర్‌ఎస్ బ్రదర్స్

**హైదరాబాద్-నవభూమి:**ఆర్ఎస్ బ్రదర్స్ సహా పలు బ్రాండ్‌నేమ్స్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రిటైల్ స్టోర్లను నిర్వహిస్తున్న హైదరాబాద్ సంస్థ ఆర్ఎసబీ రిటైల్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి వస్తోంది. ఇందుకు అనుమతి కోరుతూ క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగం గా రూ.500 కోట్ల తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు ప్రమోటర్ల వాటాకు చెందిన 2.98 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు కంపెనీ డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తం రూ.1,500 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. తాజా ఈక్విటీ జారీ ద్వారా సమీకరించనున్న నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం వినియోగించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ బ్రాండ్‌నేమ్‌తో మరిన్ని స్టోర్ల ఏర్పాటుకు రూ.118 కోట్లు వెచ్చించనున్నట్లు, మిగతా సొమ్మును సాధారణ వ్యాపార అవసరాల కోసం ఉపయోగించుకోవాలనుకుంటున్నట్లు వెల్లడించింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# అల్లు అర్జున్‌ను మరచిపోవడమే కారణమా...!?



ప్రస్తుతం తెలుగు చిత్రసీమలోని కీలక వ్యక్తుల్లో అల్లు అరవింద్ ఒకరు... ఇక ఆయన తనయుడు అల్లు అర్జున్ ప్రస్తుతం ఇండియాలోని టాప్ స్టార్స్ లో ఒకరిగా సాగుతున్నారు... గురువారం జరిగిన సైమా అవార్డ్స్ కర్టన్ రైజర్ ఈవెంట్ లో అల్లు అరవింద్ 9 ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు... అదే వేదికపై 2023 సంవత్సరానికి గాను 71వ నేషనల్ ఫిలిమ్ అవార్డ్స్ లో ఏడు అవార్డులు గెలుచుకున్న విజేతలను సైమా సంస్థ సన్మానించింది... ఇలా గౌరవించడం అభినందనీయమని అల్లు అరవింద్ అన్నారు... మన తెలుగు సినిమా వారికి జాతీయ స్థాయిలో గౌరవం లభించినప్పుడు వారిని సన్మానించడం అన్నది గతంలో ఓ సంప్రదాయంగా జరుగుతూ ఉండేది... అది ఈ మధ్య కొరవడిందనే చెప్పాలి... ఆ విషయాన్నే అల్లు అరవింద్ తన ప్రసంగంలో గుర్తు చేశారు... ఆ సమయంలోనే 'ఇక్కడ ఎవరి కుంపటి వారిదే' అని అరవింద్ అనడంతో ఆయన ఎవరిని ఉద్దేశించి ఆ మాటలు అన్నారోనని చర్చ మొదలయింది..అల్లు అరవింద్ తనయుడు అల్లు అర్జున్ నటించిన 'పుష్ప' సిరీస్ దేశవ్యాప్తంగా ఘనవిజయం సాధించాయి... దాంతో అల్లు అర్జున్ రేంజ్ మారిపోయింది... 'పుష్ప-1' సినిమాతో రెండేళ్ళ క్రితం అల్లు అర్జున్ కు జాతీయ స్థాయిలో ఉత్తమ నటునిగా అవార్డు లభించింది... తెలుగులో ఓ నటునికి బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు దక్కడం అదే మొదటిసారి... అంటే అల్లు అర్జున్ అరుదైన ఘనతను సాధించారన్న మాట... అలాంటి అల్లు అర్జున్ ను చిత్రసీమ సన్మానించక పోవడం వల్లే అల్లు అరవింద్ సైమా వేదికపై 'ఇక్కడ ఎవరి కుంపటి వారిదే' అని మాట్లాడారని కొందరు విశ్లేషిస్తున్నారు...



## అనన్య నాగళ్ళ.. చీరలో కిల్లింగ్ హొయలు



యువ నటీమణి అనన్య నాగళ్ళ తన కొత్త ఫోటోషూట్‌తో సోషల్ మీడియాలో మరోసారి అభిమా నులను ఆకట్టుకున్నారు. వైట్ కలర్ సారీతో, ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌లో కనిపించిన ఆమె లుక్ క్లాసీగా, స్టైలిష్‌గా ఉంది. క్యూట్ మేకప్, సాఫ్ట్ కర్ల్స్‌తో సింపుల్ కానీ అందమైన ప్రెజెన్స్ ఇవ్వడం గమనార్హం. ఈ లుక్‌లో ఆమె కొంటేతనం, గ్లామర్ రెండూ కలగలిసి ఉన్నాయని చెప్పవచ్చు.

ఈ ఫోటోలు చూసిన ఫ్యాన్స్ వైట్ లుక్‌లో మేజిక్ క్రియేట్ చేశావు, హార్ట్‌లో హుక్ అయిపోయింది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఆమె సింపుల్ సారీ లుక్‌ని చాలా ఫ్రెష్‌గా, కొత్తగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇలాంటి ట్రెడిషనల్ విత్ మోడరన్ టచ్ లుక్స్‌లో అనన్య ఎక్కువగా సూట్ అవుతుందని కూడా ఫ్యాన్స్ అభిప్రాయపడుతు న్నారు.

అనన్య కెరీర్ విషయానికి వస్తే, ఆమె తొలిసారి మల్లేశం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రియలిస్టిక్ డ్రామాలో ఆమె నటన మంచి ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వకీల్ సాబ్లో కీలక పాత్రలో నటించడం ద్వారా మరింత గుర్తింపు తెచ్చుకున్నారు. తన సొగసైన నటన, సింపుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. అంతేకాకుండా, అనన్య మరికొన్ని తెలుగు సినిమాలు, వెబ్ ప్రాజెక్టుల్లో కూడా కనిపించారు. గ్లామర్‌తో పాటు కంటెంట్ డ్రివన్ పాత్రల్లోనూ తాను సక్సెస్ అవుతానని నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం కొత్త సినిమాల కోసం ఎంపిక అవుతూ, వైవిధ్యమైన రోల్స్‌తో ముందుకు వెళ్ళాలని చూస్తున్నారు. మొత్తం గా చూస్తే, ఈ తాజా ఫోటోషూట్‌లో అనన్య నాగళ్ళ మరోసారి తన స్టైల్ సెన్స్‌ని రుజువు చేశారు. ఆమె ఎంచుకునే రోల్స్, ఫ్యాషన్ లుక్స్, అభిమానులతో కనెక్ట్ అయ్యే విధానం ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. రాబోయే కాలంలో మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులతో ఆమె ముందుకు రావాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## మెగాస్టార్ బర్త్ డే ట్రిపుల్ ట్రీట్ షురూ!



మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ట్రిపుల్ ట్రీట్ ఉంటుందని అభిమానులెంతో ఆశగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. మూడు సినిమాలకు సంబంధించిన అప్ డేట్స్ వస్తాయని అంతా ఎదురు చూస్తున్నారు. అవి ఏ రూపంలో ఎలా? ఉంటాయన్నది గెస్ చేయలేదు గానీ..అభిమానులకు మాత్రం బిగ్ ట్రీట్ లాగే ఉంటుందని భావిస్తున్నారు. తాజాగా అభిమా నుల అంచనాలు నిజమ య్యేలా ఉన్నాయి. అభిమా నులు కోరుకుంటున్నట్లు మూడు అప్ డేట్స్ తో మెగాస్టార్ ముందుకు రావడానికి రెడీ అవుతు న్నట్లు తెలిసింది. 'విశ్వంభర' చిత్రానికి సంబంధించి టీజర్ రిలీజ్ చేయాలని దర్శకుడు వశిష్ట ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలిసింది. అదో రోజు రిలీజ్ తేదీ కూడా ప్రకటించబోతున్నారుట. మేకర్స్ డేట్ పై ఈనెల 20 వ తేదీలోగా నిర్ణయం తీసుకుంటారని అత్యంత సన్నిహిత వర్గాల నుంచి వినిపిస్తుంది. విశ్వంభరకు సంబంధించి ఈ రెండు తప్పని సరిగా ప్రకటించాలని మేకర్స్ స్ట్రాంగ్ గా ఫిక్సైనట్లు తెలుస్తోంది. అలాగే అనీల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి 157వ సినిమా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే.ఈ సినిమా లో చిరంజీవి లుక్ పై ఆద్యంతం ఆసక్తి నెలకొంది. ఇప్పటికే చిరంజీవి స్లిమ్ లో ఆకట్టుకుం టున్నారు. దీంతో 157 లుక్ పై సస్పెన్స్ కొనసాగుతోంది. అదే రోజు టైటిల్ కూడా ప్రకటిస్తారని సమాచా రం. సినిమా మొదలవ్వడానికి ముందే బోలెడంత హడావుడి చేసిన అనీల్ రావిపూడి అన్నయ్య బర్త్ డేకి హడావుడి చేయకుండా ఉంటాడా? అని అభిమానులు ఎంతో నమ్మకంతో ఎదురు చూస్తు న్నారు.ప్రస్తుతం చిరంజీవి ఈ రెండు సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. విశ్వంభర చిత్రానికి సంబంధించి డబ్బింగ్ చెబుతున్నారు. ఈ సినిమా సీజీ వర్క్ వేగంగా జరుగుతోంది. ఆ పనులతో పాటు వశిష్ట డబ్బింగ్ పనులు చూస్తున్నాడు. 157వ సినిమా షూటింగ్‌లో కూడా చిరంజీవి పాల్గొంటున్నా రు. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తైన సంగతి తెలిసిందే. జనవరిలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలన్నది టార్గెట్.

## ఆ స్టేట్‌లో... ప్రభాస్, రజినీనే టాప్!



పాన్ ఇండియా స్టార్ హీరోలు ప్రభాస్, రజినీకాంత్ గురించి అందరికీ తెలిసిందే. రజినీ సీనియర్ అయినప్పటికీ... ప్రభాస్ జూనియర్. పాన్ ఇండియా వైడ్‌గా ఇద్దరికీ వేరే లెవెల్ ఫ్యాన్ బేస్ ఉందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వారి సినిమాల కోసం ఎప్పుడూ అంతా వెయిట్ చేస్తూ ఉంటారు. ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.అయితే కొంతకాలంగా ప్రభాస్, రజినీ కాంత్ నటించిన సినిమాలు.. అన్ని లాంగ్వేజెస్ లో విడుదల అవుతున్నాయి. కర్ణాటకలో కూడా సాలిడ్ హైప్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అక్కడి సినీ ప్రియులు.. వారి సినిమాలు మంచిగా ఆదరిస్తూనే ఉన్నారు. థియేటర్స్ లో చూసి ఫుల్‌గా ఎంజాయ్ చేస్తుంటారు. ఇప్పుడు కర్ణాటకలో వారిద్దరూ ఓ లిస్ట్ లో టాప్‌లో ఉన్నారని తెలుస్తోంది.ఇప్పటివరకు ప్రభాస్ లీడ్ రోల్ లో నటించిన ఆరు సినిమాలు.. కన్నడ సినీ మార్కెట్ లో రూ.20 కోట్లకు పైగా వసూలు చేశాయని తెలుస్తోంది.. పాన్ ఇండియా హీరోల్లో ఆ మార్క్ ను సొంతం చేసుకున్న నటుడు ఇప్పటివరకు ప్రభాస్ మాత్రమేనట. ఇప్పుడు రజినీకాంత్ కూడా ఆ మార్క్ అందుకున్నారని వినికిడి. మన డార్లింగ్ సరసన చేరి.. ఆయనతో సమం అయ్యారని టాక్. తన రీసెంట్ మూవీ కూలీతో ఆ మార్క్ ను రజినీకాంత్ సొంతం చేసుకున్నారని ఇప్పుడు తెలుస్తోంది. గ్యాంగ్ స్టర్ డ్రామాగా వచ్చిన ఆ సినిమా.. ఇప్పుడు కర్ణాటకలో రూ.20 కోట్లు సాధించినట్లు సమాచారం. దీంతో కన్నడ మార్కెట్ లో 20 కోట్లు వసూలు చేసిన ఆరు సినిమాలు ఉన్న పాన్ ఇండియా హీరోలుగా ప్రభాస్, రజినీకాంత్ లు మాత్రమే నిలిచారని తెలుస్తోంది.వారి దగ్గరలో మరే ఇతర హీరోలు కూడా లేరని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే రజినీ, ప్రభాస్ భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీయనున్నారన్న విషయం తెలిసిందే. ప్రభాస్ లైనప్ లో బోలెడు సినిమాలు ఉన్నాయి. తలైవా కూడా పలు ప్రాజెక్టులు లైన్ లో పెడుతున్నారు.

## సన్నీ లియోన్.. ఫొటోలో అసభ్యకరంగా..

బాలీవుడ్ నటి సన్నీలియోన్ గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ సొంతమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో మోడలింగ్ చేసిన ఆమె.. ఆ తర్వాత సినిమాలకు పరిమితమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస ఆఫర్స్ దక్కించుకుంటున్న బ్యూటీ.. పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. తన అందచందాలతో మెప్పిస్తుంది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ లో నటించి పాపులర్ అయిన ముద్దుగుమ్మ.. తెలుగులో కూడా సందడి చేసింది. ఇప్పటికే పలు సాంగ్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కరెంట్ తీగ, గరుడ వేగ వంటి పలు సినిమాలతో మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు త్రిముఖలో మరో ఐటెం సాంగ్ లో కనపడనుంది సన్నీలియోన్. సాహితీ దాసరి, ఆకృతి అగర్వాల్ తో కలిసి గిప్పా గిప్పా పాటలో కనువిందు చేయనుండడం పక్కా. మొత్తానికి ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వాలిపోతూ సక్సెస్ అందుకుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా సన్నీ లియోన్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ.. తన అంద చందాలు ఆరబోస్తూ.. సందడి చేస్తుంటుంది. క్రేజీ ఔట్ ఫిట్స్ వేసుకుంటూ గ్లామర్ తో మైమరిపించడం సన్నీకి వెన్నతో పెట్టిన విద్య అనుకోవాలి. సన్నీ లియోన్ కు తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టి ఎలా ఆకర్షించాలో బాగా తెలుసని చెప్పాలి. ఆమె కేవలం గ్లిట్జ్, గ్లామర్ తోనే కాకుండా.. తన బబ్లీ నెస్, వినయపూర్వకమైన వ్యక్తిత్వంతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే తాజాగా వీడియో పోస్ట్ చేసింది. ఈరోజు ఆఫీసులోకి అడుగుపెట్టినప్పుడు చూసిన దాన్ని మీరు నమ్మలేరంటూ రాసుకొచ్చింది. ఆ వీడియోలో ఆమె ఆఫీస్ కు వెళ్తుండగా.. ఎడిటర్ ఓ ఫోటోను ఎడిట్ చేస్తుంటారు. పిక్ ను జూమ్ చేసి చూస్తుంటారు. ఆ సమయంలో వెనక నుంచి వీడియో తీసి పోస్ట్ చేసింది సన్నీ లియోన్. ఎవరూ దాన్ని నమ్మలేరని తెలిపింది. షాక్ అయినట్లు ఎక్స్ప్రెషన్ ఇచ్చింది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెటిజన్లు, అభిమా నులు తెగ రెస్పాండ్ అవుతున్నారు. రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు.



## మలైకా అల్లా గ్లామరస్ మాయ.. స్టన్నింగ్!



బాలీవుడ్ స్టార్ మలైకా ఆరోరా ఫ్యాషన్ వరల్డ్ ఎల్లప్పుడూ కూడా ట్రెండింగ్ లోనే ఉంటుంది. ఇక లేటెస్ట్ గా ఆమె ఓ ఈవెంట్‌లో డిజైనర్ గౌరవ్ గుప్తా డిజైన్ చేసిన గ్లిటరింగ్ వైట్ గౌన్‌లో మెరిసిపోయారు. సింపుల్ హెయిర్, సిల్వర్ హీల్స్, మినిమల్ జ్యువెలరీతో ఆమె రెడ్ కార్పెట్‌పై ఓ రాయల్ ప్రెజెన్స్ ఇచ్చారు. ఈ ఫోటోలు బయటకువచ్చిన వెంటనే అభిమానుల నుంచి మంచి స్పందన వచ్చింది."ఫ్యాషన్ అంటే ఇదే," "మలైకా వయసు కేవలం నెంబర్ మాత్రమే," అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో మలైకా గ్లామరస్ ప్రెజెన్స్ మరోసారి చర్చనీయాంశమైంది. రెడ్ కార్పెట్ ఈవెంట్‌లో ఎవరినీ మించి ఆకట్టుకునేలా కనిపించడం మలైకా ప్రత్యేకత అని అభిమానులు చెబుతున్నారు.

మలైకా మొదట మోడలింగ్‌తో ప్రారంభించి తర్వాత బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. 1998లో "దిల్ సే" సినిమాలోని "ఛయ్యా ఛయ్యా" పాటతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత "మున్నీ బద్నామ్" వంటి ఐటమ్ సాంగ్స్‌తో సూపర్ పాపులర్ అయ్యారు. సినిమాల్లో ఎక్కువగా సపోర్టింగ్ రోల్స్ చేసినప్పటికీ, డాన్స్ నంబర్స్, రియాలిటీ షోలు, ఫ్యాషన్ ఈవెంట్స్ ద్వారా తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్‌ను సృష్టించుకున్నారు.ఇటీవల ఆమె సినిమా కంటే ఎక్కువగా ఫిట్‌నెస్, ఫ్యాషన్, టెలివిజన్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. యోగా క్లాసులు, హెల్త్ రూటీన్స్ ద్వారా కూడా మలైకా యువతలో హెల్త్ ఇన్స్పిరేషన్‌గా నిలుస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండి, తన లైఫ్‌స్టైల్ అప్‌డేట్స్‌ను అభిమానులతో పంచుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం మలైకా కొత్త సినిమాలకన్నా ఫ్యాషన్ షోలు, రియాలిటీ ప్రోగ్రామ్స్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టారు.

## చరిత్ర సృష్టించిన 10 ఏళ్ల చిన్నారి .. గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించి సరికొత్త రికార్డ్



**న్యూఢిల్లీ-నవభూమి:**సాధారణంగా ఒక 10 ఏళ్ల చిన్నారి ఏం చేస్తుంది? స్కూల్‌కు వెళ్తుంది, ఆటలు ఆడుతుంది, టీవీ చూస్తుంది. కానీ, ఇక్కడ మనం చెప్పబోయే చిన్నారి బోధనా శివానందన్ మాత్రం తన అద్భుతమైన చెస్ ఆటతో అదరగొడుతోంది. ఇటీవల జరిగిన 2025 బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో, ఈ 10 ఏళ్ల చిన్నారి గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్ (వయసు 60) ను ఓడించి చెస్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. దీంతో చరిత్రలో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన అత్యంత చిన్న వయస్కురాలిగా తన పేరు లిఖించుకుంది.భారత సంతతికి చెందిన బోధనాకు చెస్ పట్ల ఆసక్తి ఎలా వచ్చిందంటే, ఆమెకు 5 ఏళ్ల వయసులో ఒక చెస్ సెట్ బహుమతిగా లభించింది. అందులో తనకు క్వీన్స్ బాగా నచ్చాయంటా. అప్పటి నుంచే తన నాన్న సహకారంతో ఆట నేర్చుకున్నట్లు బోధనా తెలిపింది. దీంతోపాటు యూట్యూబ్ వీడియోలు చూసుకుంటూ నేర్చుకుంది. ఆ తర్వాత ఆమె స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించింది. అలా ఆమె టాలెంట్ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు భారతదేశంలోని తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన వారు కాగా, ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నారు.

ఆగస్ట్ 10, 2025న లివర్‌పూల్‌లో జరిగిన బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో చివరి రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్‌ను బోధనా ఓడించింది. ఆ రోజున ఆమె వయసు 10 సంవత్సరాలు, 5 నెలలు, 3 రోజులు. అంతకుముందు అమెరికన్ చెస్ ప్లేయర్ కారిస్సా యిప్ 2019లో 10 సంవత్సరాలు, 11 నెలలు, 20 రోజుల్లో ఒక గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించింది. ఇప్పుడు బోధనా ఆ రికార్డును బ్రేక్ చేసింది.

## ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజం బాబ్ సింప్సన్ 89 ఏళ్ల వయస్సులో మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజాల్లో ఒకరైన బాబ్ సింప్సన్ శనివారం సిడ్నీలో 89 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు మాజీ టెస్ట్ కెప్టెన్, ఆస్ట్రేలియా తొలి పూర్తి కోచ్‌గా విశేష సేవలందించిన సింప్సన్ మరణవార్తను క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. దీనిపై స్పందించిన క్రికెట్ ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి వన్డేలో ఆట ప్రారంభానికి ముందు నిశ్శబ్దంతో, నలుపు బ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపింది.రోజర్ బాడ్లీ సింప్సన్ పేరుతో జన్మించిన బాబ్, కేవలం 16 ఏళ్ల వయస్సులోనే న్యూసౌత్ వేల్స్ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టారు. తర్వాత ఆయన 62 టెస్టులు ఆడి 4,869 పరుగులు చేసి, సగటు 46.81తో 10 శతకాలు, 27 అర్ధశతకాలు నమోదు చేశారు. ఓ మ్యాచులో అత్యధిక వ్యక్తిగత స్కోరు 311 పరుగులు. 1964లో ఇంగ్లాండ్‌పై ఓ అద్భుతమైన ఇన్నింగ్స్ రూపంలో గుర్తుండిపోయింది.బ్యాటింగ్ మాత్రమే కాదు, సింప్సన్ అద్భుతమైన స్లిప్స్ (110 క్యాచ్‌లు), అలాగే లెగ్ స్పిన్నింగ్ వేసి 71 వికెట్లు పడగొట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆయన 257 మ్యాచ్‌లు ఆడి 21,029 పరుగులు చేశారు. వీటిలో 60 శతకాలు, 349 వికెట్లు ఉన్నాయి. 62 టెస్టులలో 39 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన సింప్సన్, అతని భాగస్వామి బిల్ లారీతో కలిసి 382 పరుగుల ఓపెనింగ్ ఇప్పటికీ రికార్డుగా ఉంది.

## గర్ల్‌ఫ్రెండ్స్ పిల్లలను చదివిస్తున్నాడు.. కూతుర్ని చూడడం లేదు.. షమీపై భార్య తీవ్ర ఆరోపణలు..



**న్యూఢిల్లీ-నవభూమి:**టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ మరోసారి వార్తల్లో నిలిచాడు. అతడి నుంచి విడిగా ఉంటున్న భార్య హసీన్ జాహన్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. షమీని స్త్రీలోలుడిగా అభివర్ణించారు. ప్రియురాళ్ల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తూ, కన్నకూతురి చదువును మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. షమీకి, హసీన్ జాహన్‌కు ఐరా అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే.ఐరాకు ఓ ఇంటర్నేషన్ స్కూల్‌లో సీటు వచ్చిందని చెబుతూనే, షమీపై జాహన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఐరా తండ్రి ఓ బిలియనీర్. అయినా కూతురి స్కూల్ ఫీజుకు మాత్రం డబ్బులు ఇవ్వడు. ఉంపుడుగత్తెల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తున్నాడు. కూతురి చదువుకు మాత్రం డబ్బులు లేవని చెబుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్స్‌ను విమానాల్లో బిజినెస్ క్లాస్‌ల్లో తీసుకెళ్లడానికి లక్షలు ఖర్చు చేస్తాడు. కూతురుని మాత్రం పట్టించుకోడు. అతడు ఒక స్త్రీలోలుడు' అని హసీన్ జాహన్ విమర్శించారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083